ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698



తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 19.10.2025 | సంపుటి :12 | సంచిక : 89 | పేజీలు :12 | వెల : రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370








హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్


# మేమెంతో మాకంతే కావాలి

## బీసీ బంద్ విజయవంతం



హైదరాబాద్‌లోని మహాత్మాగాంధీ బస్టాండ్ ఎదుట బీసీ ఐకాస నేతల నిరసనలు



బంద్ నేపథ్యంలో నిర్మానుష్యంగా మారిన కరీంనగర్ బస్టాండ్.. డిపోలకే పరిమితమైన బస్సులు

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిన బంద్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ సహా అన్ని పార్టీల నాయకులు బంద్‌లో పాల్గొన్నారు. వ్యాపార సముదాయాలు, విద్యాసంస్థలు మూసివేసి స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు పలుకగా వేకువజాము నుంచే ఆర్టీసీ బస్సులు బస్ స్టేషన్లకే పరిమితమయ్యాయి. ప్రజా రవాణా స్తంభించింది. పలు చోట్ల బంద్ ఉద్రిక్తతలకు దారితీసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని రాజకీయ పార్టీలు స్పష్టం చేశాయి**

- కదలని బస్సులు.. తెరవని దుకాణాలు
- ర్యాలీలు..రాస్తారోకోలతో ఆందోళన
- బస్ డిపోల ముందు నేతల బైఠాయింపు
- బస్సుల బందుతో ప్రయాణికుల ఇబ్బందులు
- నిరసనల్లో పాల్గొన్న అన్ని రాజకీయ పార్టీలు
- స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లే లక్ష్యంగా రోడెక్కిన బీసీ ఐకాస నేతలు

**హైదరాబాద్(జనంసాక్షి):** బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం బీసీ ఐకాస చేపట్టిన బంద్ తెలంగాణవ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. ఈ బంద్‌కు రాష్ట్రంలోని కాంగ్రెస్, భాజపా, భారత రాష్ట్ర సమితి, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయి. అయితే బస్సుల బందుతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. గ్రామాలకు వెళ్లాలనుకున్న వారు ఇబ్బందులు పడ్డారు. దీంతో బంద్ పట్ల వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బంద్‌కు మద్దతుగా బీసీ సంఘాలు నిరసన చేపట్టాయి. జిల్లా కేంద్రాల్లోని ఆర్టీసీ డిపోల ముందు బీసీ సంఘాలు ఆందోళనకు దిగాయి. డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా ఎక్కడికక్కడ నేతలు అడ్డుకుంటున్నారు. బంద్‌లో పాల్గొని దుకాణాలు, వ్యాపార సంస్థలు మద్దతు తెలుపుతున్నాయి. బంద్ కారణంగా హైదరాబాద్‌లో పలు చోట్ల ఆర్టీసీ మిగతా 2లో..

### బీసీ బిల్లు కోసం త్వరలో మోడీని కలుస్తాం

- రిజర్వేషన్లపై కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉంది
- టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్

2లో..

### బీసీ రిజర్వేషన్లు సాధించి తీరుతాం

- అందరి ఆమోదంతోనే ముందుకు సాగుతాం: తుమ్మల
- రాష్ట్రంలో మద్దతిచ్చి.. కేంద్రంలో భాజపా వెనకడుగు: పొన్నం

2లో..


### రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్‌కు మద్దతివ్వడమేంటీ?

తెలంగాణ ఉద్యమతరహాలో బీసీ ఉద్యమం:కవిత

## తల్లిదండ్రులను సాదకపోతే జీతం కట్

### త్వరలోనే దీనిపై చట్టం తీసుకొస్తాం

- ఉద్యోగుల జీతాల్లో కోత విధించి తల్లిదండ్రులకు అందజేస్తాం
- గ్రూప్-2 అభ్యర్థులకు ఉద్యోగ పత్రాలు అందజేసిన సీఎం రేవంత్
- తల్లుల కన్నీళ్లు తుడిచే పత్రాలు ఇవి: డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్(జనంసాక్షి):**నిస్సహాయకులకు సహాయం అందించడమే మన బాధ్యత అని గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత.. మీరందరూ అందుకు అంకితమవుతారని పూర్తి విశ్వాసం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యోగార్థులు ఎవరైనా తల్లిదండ్రులను పట్టించుకోకపోతే .. మీ జీతంలో 10 నుంచి 15శాతం కోత విధించి తల్లిదండ్రుల ఖాతాలో వేస్తానని అన్నారు. ఒకటో తేదీ మీ జీతం ఎలా వస్తుందో.. మిగతా 2లో..

### సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు

- విధి నిర్వహణలో అలసత్వం సరికాదు
- పథకాల పనుల అమల్లో నిర్లక్ష్యాన్ని సహించం
- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరిక

2లో..

## పాక్ దుశ్చర్య



### అఫ్గానిస్థాన్‌లోని ఈస్టన్ పాక్టికా ప్రావిన్స్‌పై వైమానిక దాడి

- ఘటనలో 8 మంది మృతి.. మరో ఏడుగురికి గాయాలు
- మృతుల్లో ముగ్గురు అఫ్గాన్ దేశవాళీ క్రికెటర్లు..



పాక్ దాడిలో ప్రాణాలు కోల్పోయిన ఆఫ్గానిస్తాన్ దేశాళీ క్రికెటర్లు కబీర్ అఘా, సిబ్గుతుల్లా, హరూన్

**కాబూల్(జనంసాక్షి):**పొరుగు దేశాలతో ప్రశాంతంగా ఉండాలని పాకిస్థాన్‌కు అస్సలు అనిపించదేమో. మొన్నటివరకూ భారత్ మీదకు వచ్చి చావు దెబ్బతిన్న పాక్.. ఈసారి మరో సరిహద్దు దేశం అఫ్గానిస్థాన్‌పై దాడులకు పాల్పడింది. ఈస్ట్రన్ పాక్టికా ప్రావిన్స్‌పై పాకిస్థాన్ వైమానిక దాడి చేసింది. ఈ ఘటనలో 8 మంది ప్రాణాలు కోల్పోగా, మరో ఏడుగురు గాయప డ్డారు. మృతుల్లో ముగ్గురు దేశవాళీ క్రికెటర్లు ఉన్నట్లు అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు తెలిపింది. దీంతో వచ్చే నెలలో పాకిస్థాన్, శ్రీలంక జట్లతో తలపడబోయే ముక్కోణపు సిరీస్ నుంచి వైదొలుగుతున్నట్లు ఏసీబీ ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలియజేస్తూ పోస్టు పెట్టింది. "పాక్టికా ప్రావిన్స్‌లోని ఉర్గున్ జిల్లాకు చెందిన ముగ్గురు క్రికెటర్లు పాక్ వైమానిక దాడిలో ప్రాణాలు విడిచారు. పాక్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన దాడిలో అఫ్గాన్ పౌరులు మృతి చెందారు. దీనిపై అఫ్గాన్ క్రికెట్ బోర్డు తీవ్ర విచారం వ్యక్తం చేస్తోంది. ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోగా.. అందులో ముగ్గురు క్రికెటర్లు ఉన్నారు. పాక్టికా ప్రావిన్స్ రాజధాని శరణకు స్నేహపూర్వక మ్యాచ్ ఆడేందుకు వెళ్లిన ముగ్గురు క్రికెటర్లు కబీర్ అఘా, సిబ్గుతుల్లా, హరూన్ తిరిగి ఉర్గున్ వస్తుండగా ఈ దాడి జరిగింది. వారి మృతి అఫ్గాన్ అథ్లెట్, క్రికెటింగ్ ఫ్యామిలీకి తీరని లోటుగా భావిస్తున్నాం. మృతుల కుటుంబసభ్యులకు మిగతా 2లో..

## తేడా వస్తే బ్రహ్మోస్ తడాఖా చూపిస్తాం

- పాక్‌లోని ప్రతి అంగుళం ఈ క్షిపణి రేంజ్‌లోనే..
- రక్షణమంత్రి రాజ్‌నాథ్ హెచ్చరిక



**లక్నో(జనంసాక్షి):**పాక్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనని దాయాదిని హెచ్చరించారు. బ్రహ్మోస్ క్షిపణులను సైన్యానికి అప్పగించిన నేపథ్యంలో శనివారం మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను రక్షణ మంత్రి మిగతా 9లో..

### అమెరికాలో రోడ్డుప్రమాదం

మంచిర్యాలకు చెందిన తల్లి కుమార్తె మృతి

2లో..

## రష్యా నుంచి ఆయిల్ కొనుగోళ్లను భారత్ ఆపేయబోతోంది



- మళ్లీ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ట్రంప్

**వాషింగ్టన్(జనంసాక్షి):**రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేసేందుకు భారత్ అంగీకరించిందని, ఈ మేరకు తన స్నేహితుడు, ఆ దేశ ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పడం తెలిసిందే.అయితే భారత్ ఈ ప్రకటనను తోసిపుచ్చింది. ఈ దరిమిలా ట్రంప్ మరోసారి అదే వ్యాఖ్య చేశారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్ రష్యా చమురు కొనుగోళ్లపై కీలక వ్యాఖ్యల చేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీతో వైట్‌హౌజ్‌లో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రష్యా నుంచి చమురు కొనుగోలును అతిత్వరలోనే భారత్ నిలిపివేయబోతోందని అన్నారాయన. తద్వారా మాస్కోపై ఉక్రెయిన్ యుద్ధం ఆపేయాలనే ఒత్తిడి పెరగబోతోందని ట్రంప్ తాజాగా చెప్పారు.ఇండియా రష్యా నుంచి 38 శాతం చమురు కొనుగోలు చేసేది. అయితే ఇక నుంచి ఆ పని చేయబోదు. ఆ దేశం ఇప్పటికే కొనుగోళ్లను మిగతా 2లో..

### అమెరికాతో చర్చలు కొనసాగుతున్నాయి

- ఒక నిర్ణయానికి వచ్చిన తర్వాత ఆ విషయాన్ని కచ్చితంగా తెలియజేస్తాం
- కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్

2లో..

### రష్యా చమురు.. ట్రంప్ వ్యాఖ్యలపై మోదీ మౌనమేలా?

విమర్శలు గుప్పించిన కాంగ్రెస్

## వాహనం లోయలోకి దూసుకెళ్లి..

### ఎనిమిదిమంది దుర్మరణం

- 28 మందికి గాయాలు.. 15 మంది పరిస్థితి విషమం

**ముంబై(జనంసాక్షి):**మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో తీసుకెళ్తున్న వాహనం అదుపుతప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో ఎనిమంది దుర్మరణం చెందారు. తొలుత ఆరుగురు చనిపోగా..ఆస్పత్రికి తరలిస్తుండగా మరో ఇద్దరు చనిపోయారు. ఈ ప్రమాదంలో 28 మంది గాయపడ్డారు. వీరి కూడా 15 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మహారాష్ట్రలోని నందుర్బార్ జిల్లాలోని చాంద్సైలి ప్రాంతం సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. శనివారం ప్రయాణికులను తీసుకువెళ్తున్న వాహనం చాంద్సైలి ఘాట్ లో ప్రాంతంలో అదుపుతప్పి లోయలో పడింది. మూలమలుపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. బాధితులంతా మిగతా 2లో..

## అవినీతి, అక్రమాలు కప్పిపుచ్చుకుంటే తొలిగిపోవు

- దండుపాళ్యం బ్యాచ్ ఎవరిదో ప్రజలకు బాగా తెలుసు
- హరీశ్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన శ్రీధర్ బాబు


**హైదరాబాద్(జనంసాక్షి):**దండుపాళ్యం పాలన ఎవరిదో అందరికీ తెలుసని, అధికారంలేదన్న అసహనంతో కేబినెట్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్గత కుమ్ములాటలు కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై కట్టుకథలు అల్లి ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గత పాలనా వైఫల్యాలను దాచేందుకు మైండ్ గేమ్ ఆడుతున్నారని తెలిపారు. అవినీతి, అక్రమాలతో రాజ్యమేలిన వారు ఇప్పుడు మాపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇలా విమర్శలు చేసి, అవినీతి, అక్రమాలను దాచుకోలేరని గట్టిగా హెచ్చరించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులం



దరిదీ ఒకటే జెండా, ఒకటే అజెండా అని, గత 20 నెలల్లో రాష్ట్రానికి రూ. 3.2 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని శ్రీధర్ బాబు గుర్తు చేశారు. తమ మిగతా 2లో..

## సరైన సమయంలో కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా

- పునరుద్ధరణపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం : అమిత్ షా



**పాట్నా(జనంసాక్షి):**జమ్మూ కశ్మీర్ కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ పై సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా తెలిపారు. కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాఖ్ విషయంలోనూ ప్రజలు లేవనెత్తిన డిమాండ్లపై కూడా 'మంచి తీర్మానం' చేస్తామని హామీ ఇచ్చారు. పాట్నాలో శనివారం నాడు జరిగిన మీడియా కాంక్లేవ్‌లో హోం మంత్రి మాట్లాడుతూ, ఉగ్రవాదం గుప్పిట్లో చిక్కిన జమ్మూకశ్మీర్ 370వ అధికరణ తర్వాత యూటర్న్ తీసుకుందని, గత తొమ్మిది నెలల్లో లోకల్ టెర్రరిస్ట్ రిక్రూట్‌మెంట్ ఒక్కటి కూడా చోటుచేసుకోలేదని అన్నారు. మిగతా 2లో..

## దీపావళికి ముందే కాలుష్య కోరల్లోకి..

- చిమ్మ చీకటిలో ఢిల్లీ
- దేశ రాజధాని అంతటా ప్రమాదకరస్థాయికి కాలుష్యం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** చీకటి.. ఢిల్లీ నగరానికి బాగా అలవాటైపోయింది. ఎన్ని చర్యలు చేపట్టినా ఢిల్లీలో 'చీకటి'ని తగ్గించలేకపోతున్నాయి ప్రభుత్వాలు. దీనికి కారణం గాలి కాలుష్య తీవ్రత అదుపులో లేకపోవడమే.దాంతో మరో కసారి ఢిల్లీని చిమ్మ చీకటి అల్లేసింది. మిగతా 2లో..



## జీఎస్టీ తగ్గింపుతో రికార్డు స్థాయిలో కొనుగోళ్లు

### జీఎస్టీ 2.0పై నిర్వహించిన మీడియా సమావేశంలో నిర్మల వెల్లడి




**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే మిగతా 2లో..

# బీసీ రిజర్వేషన్లు సాధించి తీరుతాం

**ఖమ్మం(జనంసాక్షి):**కులగణన ఆధారంగా బీసీల రిజర్వేషన్ల కోసం శాసనసభలో అన్ని పార్టీల ఆమోదం తీసుకొని హైకోర్టు, సుప్రీంకోర్టు ద్వారా న్యాయం కోసం ముందుకెళ్లామని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. సత్తుపల్లిలో చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ ప్రజల మనోభావాలకు తగ్గట్టుగా రాజ్యాంగబద్ధంగా అందరికీ సమన్యాయం జరిగి, రాజ్యాధికారం కల్పించాలనేదే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉద్దేశమని పేర్కొన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టారని మంత్రి తుమ్మల గుర్తు చేశారు.అందరికీ విద్యా, ఉద్యోగం కల్పించాలనే గొప్ప సామాజిక విప్లవం కోసం రాహుల్ గాంధీ మేనిఫెస్టో రూపొందించారని మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు.

**రాష్ట్రంలో మద్దతిచ్చి.. కేంద్రంలో భాజపా వెనకడుగు: మంత్రి పొన్నం**

తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, సీతక్క, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఇతర ముఖ్య నేతలు నిరసన చేపట్టారు. రాజ్యాంగంలో జనాభా ప్రాతిపదికన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు చట్టబద్ధత కల్పించాలని కేంద్రంలో ఉన్న భాజపాను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. బీసీ బంద్‌లో తెలంగాణ వ్యాప్తంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. ఇందు కోసం కుల సర్వే నిర్వహించినట్లు తెలిపారు. భాజపా రాష్ట్రంలో బీసీ బిల్లుకు మద్దతిచ్చి.. కేంద్రంలో మాత్రం వెనకడుగు వేస్తోందని విమర్శించారు.

## బీసీ బిల్లు కోసం త్వరలో మోడీని కలుస్తాం

**హైదరాబాద్(జనంసాక్షి):**బీసీ బంద్‌లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అంబర్‌పేట్ చౌరస్తా దగ్గర నిర్వహించిన ర్యాలీలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంద్ విజయవంతమైందని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారని తెలిపారు."బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు ఉన్న చిత్తశుద్ధి ఏ పార్టీకి లేదు. కుల సర్వే చేశాం. జీవో ఇచ్చాం. బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలని త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ప్రధాని మోదీని కలుస్తాం. ప్రభుత్వ పరంగా 42 శాతంతో ఎన్నికలకు వెళ్లాలని చూస్తున్నాం. సాధ్యాసాధ్యాలు పరిశీలించిన తర్వాత స్థానిక ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటాం" అని పేర్కొన్నారు..

### రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్‌కు మద్దతివ్వడమేంటి?

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణ ఉద్యమం మాదిరిగా మరో బీసీ ఉద్యమాన్ని చేపడతామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. బీసీల బంద్‌కు మద్దతుగా ఆటోలతో ర్యాలీగా బయల్దేరి హైదరాబాద్ లోని ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి మాట్లాడారు. గంటపాటు ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ బిడ్డలు తమకు రిజర్వేషన్లు కావాలని కోరుతున్నారని.. రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్ కు మద్దతు ప్రకటించటం నవ్వులాటగా ఉందని ఎద్దేవా చేశారు. దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీలు బంద్ కు మద్దతు పేరుతో డ్రామాలు చేస్తున్నాయని మండిపడ్డారు.

# మేమెంతో మాకంతే కావాలి





బస్సులు డిపోలకే పరిమిత మయ్యాయి. ఉప్పల్, చెంగిచర్ల డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా నేతలు అడ్డుకున్నారు. కూకట్‌పల్లి బస్ డిపోలో దాదాపు 125 ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో ప్రజా రవాణా పూర్తిగా స్తంభించిపోయింది. బంద్ కారణంగా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. బీసీ బంద్ నేపథ్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆర్టీసీ బస్ డిపోల ఎదుట, రోడ్లపై నేతలు బైఠాయించి బస్సులు నడవకుండా అడ్డుకున్నారు. కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నేతలు, కులసంఘాల నేతలు, కార్యకర్తలు బంద్‌లో పాల్గొన్నారు. బీసీ సంఘాల నేతలు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సికింద్రాబాద్‌లో బీసీ బంద్ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేశ్‌తో కలిసి మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్టాండ్ వద్ద జరిగిన ధర్నాలో భాజపా ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఎంజీబీఎస్ వద్ద తెలంగాణ బీసీ ఐకాస నేతలు బైఠాయించి బస్సులను అడ్డుకున్నారు. మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో ముందు ధర్నాలో భారత రాష్ట్ర సమితి నేత శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. నిజామాబాద్, వికారాబాద్ ఆర్టీసీ డిపోల ముందు నేతలు ఆందోళనకు దిగారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ సంఘాల బంద్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. వరంగల్‌లో పలు బస్టాండ్లు వెలవెలబోయాయి. బంద్‌లో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. బీసీ ఐకాస చేపట్టిన బంద్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా సాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. పలు చోట్ల నాయకులు నిరసనలు, ర్యాలీలు చేపట్టారు. మరోవైపు బంద్‌ను శాంతియుతంగా నిర్వహించుకోవాలని డీజీపీ సూచించడంతో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగలేదు. హైదరాబాద్ అంబర్‌పేట్ ప్రాంతంలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ.. బీసీ సంఘాల నాయకులు బంద్ చేపట్టారు. ఈ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. అయితే బంద్ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు పాల్గొన్నారు. వి.హనుమంతరావుతో సహా కాంగ్రెస్ నేతలు బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ.. ర్యాలీగా ముందుకు సాగారు. ఈ నేపథ్యంలో ర్యాలీలో వి.హనుమంతరావు ఫ్లెక్సీ పట్టుకుని నడుస్తుండగా.. అది అడ్డువచ్చి కిందపడిపోయారు. వెంటనే స్పందించిన కాంగ్రెస్ నేతలు వి.హనుమంతరావును పైకి లేపారు. అనంతరం ర్యాలీ యథావిధిగా కొనసాగింది. వి.హనుమంతరావు కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. కాగా, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పాస్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఎలా సాధ్యమైందో బీసీ రాజ్యాధికారం కూడా అలాగే సాధ్యం అవుతుందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆశయాన్ని ముద్దాడే వరకు ఐక్యంగా ఉద్యమాలు చేద్దామని బీసీ వర్గానికి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని జూబ్లీ బస్ స్టేషన్, సికింద్రాబాద్ లో బీసీల బంద్ లో ఈటెల పాల్గొన్నారు. స్థానిక ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణంగా మద్దతు తెలిపిందని చెప్పారు. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ వద్ద 'తెలంగాణ బంద్ లో పాల్గొని మద్దతు తెలిపినట్లు వివరించారు. బీసీ రిజర్వేషన్ అమలు కాదని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో చెప్పారని.. అన్నీ తెలిసినా బీసీలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తమిళనాడు ఒక్కటి మాత్రమే నిజాయితీగా రిజర్వేషన్లు అమలు చేసిందని చెప్పారు. పెరియార్ మొదలు అనేక గొప్ప ఉద్యమాలు జరిగాయని అన్నారు. 21 మంది రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో రెండేళ్లపాటు బీసీల ఆర్థిక, సామాజిక, విద్య అన్ని రంగాలపై సమగ్ర సర్వే చేసి.. ఆ రిపోర్ట్ తో రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చారని గుర్తు చేశారు. తెలంగాణలోనూ కేసీఆర్ ఒకసారి సర్వే చేసి బీసీ కమిషన్ వేశారని.. ఎన్ని వేసిన నిజాయితీ లేదు కాబట్టి అమలు కాలేదని విమర్శించారు. ప్రభుత్వం కూడా పేరుకు కమిషన్లు వేశారు తప్ప నిజాయితీ లేదని దుయ్యబట్టారు ఈటల. లెక్కలు తీశారు.. కానీ అవన్నీ తప్పుల తడక అని విమర్శించారు. 52 శాతం ఉంటే 42 శాతం అని కాకి లెక్కలు చెప్తున్నారని మండిపడ్డారు. తాను చెప్పేది అబద్ధమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. తాను మాట్లాడిన మాటలపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని అన్నారు. తామెంత మంది ఉన్నామో.. తమకు అంత కావాలని అన్నారు. యాచించే స్థాయిలో కాదు శాసించే స్థాయిలో బీసీలు ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినా.. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఒక్క బీసీ, ఒక ట్రైబల్ ముఖ్యమంత్రి కాలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో బీసీలు 8మంది మంత్రులుండాలని కానీ, ముగ్గురే ఉన్నారని ధ్వజమెత్తారు. ఉన్నా వారికి ఇచ్చిన మంత్రి శాఖలు చిన్నవే అని పేర్కొన్నారు. బీసీల పట్ల మొసలికన్నీరు కాకపోతే నామినేటెడ్ పోస్టుల్లో ఎందుకు బీసీలకు స్థానం కల్పించలేదు? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణలో బీసీని సీఎం చేస్తానని ప్రకటించిన ప్రధాని మోదీ క్యాబినెట్ లో 27మంది క్షఅ మంత్రులు ఉన్నారని గుర్తు చేశారు. బీజేపీ నిజాయితీని ఎవరు శంకించలేరని అన్నారు. మాదిగ రిజర్వేషన్ చేస్తామని మాట ఇచ్చి ప్రధాని అమలు చేశారని గుర్తు చేశారు. తమిళనాడులో ఏ పద్ధతి ప్రకారం చేశారో అదే పద్ధతిలో ఇక్కడ కూడా చెయ్యాలని రేవంత్ సర్కార్ ను డిమాండ్ చేశారు. ఈ బంద్ కి పిలుపు ఇచ్చింది బీసీ జేఏసీ అని.. అనివార్యంగా అన్ని పార్టీలు పాల్గొనాల్సిన పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదని చెప్పారు. బీసీ బంద్ విజయవంతం కావడం తొలిసారని చెప్పుకొచ్చారు. 42 శాతం రిజర్వేషన్ల స్థానిక సంస్థలలో మాత్రమే కాదు.. చట్టసభల్లోనూ వచ్చే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# సరైన సమయంలో కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా

'1990 నుంచి వేర్పాటువాద చీడపీడల్లో చిక్కుకున్న జమ్ముకశ్మీర్‌లో గుణాత్మకమైన మార్పు వచ్చింది. గతంలో సరిహద్దులకు ఆవల నుంచి టెర్రరిస్టులను పంపాల్సిన అవసరం లేదని పాక్ భావించేది. మన పిల్లల చేతుల్లో ఆయుధాలు ఉంచేది. ఇప్పుడు పరిస్థితి మారింది. జమ్మూకశ్మీర్ ప్రజలంతా తాము దేశంతో ఉన్నామని, యావత్ దేశం తమ వెంట ఉందని బలంగా విశ్వసిస్తున్నారు' అని అమిత్‌షా చెప్పారు. మ్మూకశ్మీర్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగిందని, పంచాయతీలు, మున్సిపాలిటీలతో పాటు అసెంబ్లీకి ఎన్నికలు కూడా జరిగాయని, రాజ్యసభ ఎన్నికలు కూడా త్వరలో జరగనున్నాయని అమిత్‌షా చెప్పారు. తాను సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత కూడా ఇంతవరకూ రాష్ట్ర హోదా పునరుద్ధరణ జరగలేదంటూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాజకీయ అనివార్యతల వల్ల ఆయన అలా చెప్పి ఉండొచ్చని అన్నారు. కానీ రాష్ట్ర హోదా పునరుద్ధరణ సరైన సమయంలో జరుగుతుందని, సీఎంతో కూడా చర్చిస్తామని చెప్పారు. లద్దాఖ్‌లో ఇటీవల జరిగిన ఆందోళనను ప్రస్తావిస్తూ, లెహ్, కార్గిల్ కమిటీలతో కేంద్రం సంభాషణలు జరుపుతోందని చెప్పారు. ప్రజలు ఓర్పుతో ఉండాలని కోరారు. వారి న్యాయపరమైన డిమాండ్లపై మంచి తీర్మానం జరుగుతుందని వివరించారు. సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ విడుదల అవకాశాలపై అడిగినప్పుడు, ప్రజల డిమాండ్లపైనే తాను మాట్లాడుతున్నానని, వ్యక్తుల డిమాండ్ల గురించి కాదని అన్నారు. ఆయనకు (వాంగ్‌చుక్) సంబంధించిన కేసు కోర్టు ముందు ఉందని, సాక్ష్యాల ఆధారంగా కోర్టు నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

## జీఎస్టీ తగ్గింపుతో రికార్డు స్థాయిలో కొనుగోళ్లు

ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, అశ్విని వైష్ణవ్ పాల్గొన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణల తో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు.

# రష్యా ఆయిల్ కొనుగోళ్లను భారత్ ఆపేయబోతోంది

తగ్గించేసింది. దాదాపుగా ఆపేసేదాకా వచ్చింది అని ట్రంప్ అన్నారు.ఇదిలా ఉంటే.. భారత్ ప్రధాని నరేంద్ర మోదీ తనకు రష్యా చమురు కొనుగోలు నిలిపివేతపై స్పష్టమైన హామీ ఇచ్చారని, తమ మధ్య ఫోన్ సంభాషణ జరిగిందని ట్రంప్ ప్రకటించడం తెలిసిందే. దీంతో.. ఇక్కడి ప్రతిపక్షాలు కేంద్రంపై విరుచుకుపడ్డాయి. ట్రంప్‌కు మోదీ భయపడుతున్నారంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు కూడా. అయితే..భారత్ తమ పౌరుల ప్రయోజనాలకు అనుగుణంగానే నడుచుకుంటుందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. అంతేకాదు.. ట్రంప్-మోదీల మధ్య అటువంటి సంభాషణ ఏదీ జరగలేదని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ స్వయంగా వెల్లడించారు కూడా.ట్రంప్ మొదటి నుంచి ఆరోపిస్తోంది ఏంటంటే.. భారత్ రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేస్తోందని, ఆ చమురును బహిరంగ మార్కెట్‌లో తిరిగి విక్రయించి లాభాలు పొందుతోంది అని. ఇది రష్యాకు ఆర్థికంగా మద్దతు ఇస్తోందని. అలా ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యాకు పరోక్షంగా భారత్ సహకరిస్తోందని ట్రంప్ అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలోనే.. ట్రంప్ భారత్‌పై 25% ప్రతీకార సుంకం(అంతకు ముందు విధించిన దాంతో కలిపి మొత్తంగా 50 శాతం) విధించినట్లు ప్రకటించారు కూడా.అమెరికాతో వాణిజ్య చర్చలు నడుస్తున్న వేళ ట్రంప్ మరోసారి భారత్ రష్యా చమురును ఆపేయబోతోందన్న వ్యాఖ్య చేయడం చర్చనీయాంశంగా మారింది ఇప్పుడు.

# రష్యా చమురుపై ట్రంప్ వ్యాఖ్యలపై మోదీ మౌనమేలా..?

**- కాంగ్రెస్ విమర్శలు**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశం నుంచి భారత్ ఇక చమురు కొనుగోలు చేయదని మళ్లీ ప్రకటించారు. ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో ప్రధాని మోదీ పై కాంగ్రెస్ విమర్శలు గుప్పిస్తుంది. అధ్యక్షుడి మాటలపై మౌనం వహించడాన్ని తీవ్రంగా తప్పుబడుతుంది. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఈమేరకు ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. రష్యా నుంచి చమురు దిగుమతులను భారత్ తగ్గిస్తుందని తన మంచి స్నేహితుడు (మోదీని ఉద్దేశిస్తూ) తనకు హామీ ఇచ్చాడంటూ ట్రంప్ పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. 'ఆపరేషన్ సిందూర్‌ను ఆపేశానంటూ, రష్యా ఇంధన కొనుగోళ్లను భారత్ తగ్గిస్తుందంటూ ట్రంప్ చెప్పినప్పుడల్లా.. ఆయన మంచి స్నేహితుడు అకస్మాత్తుగా మౌనీ బాబా అయిపోతారు' అంటూ రమేశ్ విమర్శలు చేశారు. ఉక్రెయిన్‌లో యుద్ధం ముగించే అంశంపై చర్చలు జరిపేందుకు ఆ దేశాధ్యక్షుడు జెలెన్స్కీతో ట్రంప్ వైట్‌హౌస్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన రష్యా నుంచి భారత్ ఇక చమురు కొనుగోలు చేయదని పేర్కొన్నారు. ఇప్పటికే వాటిని తగ్గించుకుందని వ్యాఖ్యానించారు. ఇంతకుముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రకటనలే చేశారు. ఈ చమురు కొనుగోళ్లు ఆపేయడంపై తనకు మోదీ నుంచి హామీ వచ్చిందంటూ ట్రంప్ పేర్కొన్నారు. అయితే, భారత్ వాటిని ఖండించింది. ఇరువురి నేతల మధ్య అలాంటి సంభాషణ జరగలేదని స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే భారత వినియోగదారుల ప్రయోజనాల మేరకే ఇంధన కొనుగోలు ఎంపికల్లో ప్రాధాన్యం ఉంటుందని తేల్చిచెప్పింది.

## అమెరికాతో చర్చలు కొనసాగుతున్నాయి

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**అమెరికా-భారత్ కు మేలు చేసేలా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం రెండు దేశాల ప్రతినిధుల మధ్య చర్చలు జరుగుతున్నాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డిమాండ్లకు భారత్ తలాడించకపోవడంతో ఆ ఒప్పందం కుదరడానికి సమయం పడుతోంది. ఈలోపే ట్రంప్ భారత ఎగుమతులపై 50 శాతం టారిఫ్‌లు విధించారు. ఈ సుంకాల విషయంలో గుడ్‌న్యూస్ ఎప్పుడు వింటామని మీడియా అడిగిన ప్రశ్నకు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పందించారు."చర్చలు స్నేహపూర్వక వాతావరణంలో సాగుతున్నాయని నేను విశ్వసిస్తున్నాను. వాణిజ్య చర్చలు, ఒప్పందాలు డెడ్‌లైన్స్‌పై ఆధారపడి ఉండవు. భారత రైతులు, మత్స్యకారులు, ఎంఎస్‌ఎంఈ రంగం వంటి వాటికి ఎదురయ్యే ఇబ్బందులు పరిష్కరించకుండా ఒప్పందం జరగదు. దేశ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం. చర్చలు కొనసాగుతున్నాయి. ఒక నిర్ణయానికి వచ్చిన తర్వాత ఆ విషయాన్ని కచ్చితంగా తెలియజేస్తాం" అని పీయూష్ గోయల్ వెల్లడించారు. ఎలాంటి కచ్చితమైన తేదీని మాత్రం తెలియజేయలేదు అని అన్నారు.

## పాక్ దుశ్చర్య..

మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. వచ్చే నెలలో జరగబోయే ముక్కోణపు టీ20 సిరీస్ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నాం. ఇందులో పాకిస్థాన్ కూడా ఆడుతుండటంతోనే వైదొలుగుతున్నాం. ఘటనలో గాయపడిన పౌరులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాం" అని ఏసీబీ వెల్లడించింది.

## వాహనం లోయలోకి దూసుకెళ్లి..

స్థానికంగా ఉండే ఓ పుణ్యక్షేత్రానికి వెళ్లి తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ క్రమంలోనే మరికాసేపట్లో ఇళ్లకు చేరుకుంటాము అనుకునే సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ అక్కడి చేరుకున్నారు. గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఒకే ప్రాంతానికి చెందిన 8 మంది మృతి చెందడటంతో వారి కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇలా నిత్యం కొందరు డ్రైవర్ల నిర్లక్ష్యానికి, ఇతర కారణాలతో ఎంతో మంది అమాయకులు బలవుతున్నారు. వాహనాలు, వాటిని నడిపే డ్రైవర్ల విషయంలో ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు భావిస్తున్నారు.

## అవినీతి, అక్రమాలు కప్పిపుంచుకుంటే తొలిగిపోవు

పాలన అభివృద్ధే లక్ష్యంగా నడుస్తుందని, ఎలీ లిల్లీ లాంటి అంతర్జాతీయ కంపెనీలు తెలంగాణకు రావడం తమ కృషికి నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలోని అంతర్గత కుమ్ములాటల్ని కప్పిపుచ్చుకోవడానికి తమపై బురద చల్లడం మానాలని హితవు పలికారు. విజ్ఞులైన ప్రజలు మీ మైండ్ గేమ్‌లను నమ్మరని గుర్తుంచుకోవాలని, రాజకీయాలను పక్కన పెట్టి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని బీఆర్ఎస్ నేతలకు విజ్ఞప్తి చేశారు. గత ఆర్థిక సంవత్సరం తొలి 6 నెలల్లో రూ.12, 864 కోట్ల ఎఫ్‌డీఐలు తెలంగాణకు వచ్చాయన్నారు.

### 'ఆధార్' నమూనాతో 'బ్రిట్‌కార్డ్'..

**యూకే ప్రధాని స్టార్మర్ వెల్లడి**

లండన్: ఇటీవలే భారత్‌లోని ముంబైలో పర్యటించిన బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఇక్కడి ఆధార్ డిజిటల్ బయోమెట్రిక్ ఐడీ వ్యవస్థను భారీ విజయంగా అభివర్ణించారు.యూకే రూపొందిస్తున్న ప్రణాళికాబద్ధ డిజిటల్ గుర్తింపు కార్యక్రమం 'బ్రిట్ కార్డ్'కు దీనిని ఒక నమూనాగా పరిగణిస్తున్నామన్నారు.ఆధార్ కార్డు ప్రజా సంక్షేమం, సేవలకు బయోమెట్రిక్ డేటాను ఉపయోగిస్తుండగా, యూకే పథకం మరోలా ఉపయుక్తం కానుంది. అక్రమ వలసలను అరికట్టే దిశగా యూకే 'బ్రిట్ కార్డ్'ను తీసుకురానుంది. అయితే దీనిపై యూకేలో ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తన రెండు రోజుల ముంబై పర్యటనలో ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు, ఆధార్ రూపకల్పనలో సహకారం అందించిన నందన్ నీలేకనితో పాటు పలువురితో సమావేశమయ్యారు.

# తల్లిదండ్రులను సాదకపోతే జీతం కట్

అలాగే మీ తల్లిదండ్రుల అకౌంట్‌లో ఒకటో తేదీన పడుతుంది. దీని కోసం త్వరలో చట్టం తీసుకొస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. హైదరాబాద్ శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన 783 మంది అభ్యర్థులకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎస్ రామకృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్.. చేతుల మీదుగా నియామక పత్రాలు అం దజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. .శ్రీకాంతాచారి, వేణుగోపాల్‌రెడ్డి, ఈషాన్‌రెడ్డి, యాదయ్య లాంటి యువ విద్యార్థులు తమ జీవితాలను ధారపోసి.. ఆత్మబలిదానాలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. యూనివర్సిటీల్లో ఉంటూ వేలాది మంది విద్యార్థులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. కానీ, ఆనాటి రాజకీయ పార్టీల నాయకులు.. నీళ్లు, నిధులు, నియామకాలనే నినాదాన్ని, తెలంగాణ ప్రజల బలమైన ఆకాంక్షను ఆయుధంగా మార్చుకొని పదేళ్లు రాష్ట్రంలో అధికారాన్ని చెలాయించారు. కానీ, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదు. వాళ్ల కుటుంబ సభ్యులు, బంధువర్గాన్ని ఆగర్భ శ్రీమంతులు చేయటం కోసమే పదేళ్లు పరిపాలన సాగింది. ప్రజల గురించి ఆలోచించి ఉంటే కాళేశ్వరం..కూలేశ్వరం అయి ఉండేది కాదు. రూ.లక్ష కోట్లతో కట్టిన ఒక ప్రాజెక్టు మూడేళ్లకే కూలిన ఘటన ప్రపంచంలో ఎక్కడా జరగలేదన్నారు. తన ఫామ్‌హౌజ్‌లో ఎకరా పంటపై రూ.కోటి ఆదాయం వస్తుందని ఒక పెద్దాయన చెప్పారు. ఎకరాపై రూ.కోటి ఆదాయం వచ్చే విద్యను యువత, ప్రజలకు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు. అలాంటి ప్రయోగం రైతులకు చెబితే రైతులంతా బాగుపడేవారు కాదా అని అన్నారు.

**తల్లుల కన్నీళ్లు తుడిచే పత్రాలు ఇవి**
**: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

అయితే బడికి వెళ్లాలి లేదంటే ఉద్యోగం చేయాలి రాష్ట్రంలో ఏ ఒక్కరు ఖాళీగా ఉండొద్దని ఆలోచనతో ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని డిప్యూటీ



సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం శిల్పకళా వేదికలో గ్రూప్ 2 నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలోని ప్రతి బిడ్డ బడికి రావాలి వచ్చిన ప్రతిబిడ్డ ఇంగ్లీష్ మీడియం లో చదువుకోవాలి నైపుణ్యాలు పొందాలి ప్రతి బిడ్డ ఉద్యోగం పొందాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కార్పొరేట్ వ్యవస్థలో ఉద్యోగాలు పొందేందుకు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రతి పాఠశాలను 25 ఎకరాల్లో 200 కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మిస్తున్నామని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో స్కిల్ యూనివర్సిటీ పనులు శర వేగంగా జరుగుతున్నాయి, రాష్ట్రంలోని ఐటిఐ లను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చి యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వివరించారు. ఒకే రోజు 783 మందికి గ్రూప్ 2 నియామక పత్రాలు అందించడం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు ఇది అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆ తర్వాత ప్రత్యేక రాష్ట్రంలో వివిధ హోదాల్లో పనిచేసిన తన రాజకీయ అనుభవంలో ఏనాడు ఇంతమందికి ఒకేసారి నియామక పత్రాలు అందించిన దాఖలాలు లేవు అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ఆత్మగౌరవంతో మన ఉద్యోగాలు మనమే సాధించవచ్చు అన్న ఆశతో దశాబ్ద కాలం పాటు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం చేశాం అన్నారు.

### సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు

**హైదరాబాద్(జనంసాక్షి):**సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి..విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి అంటూ అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన చేశారు. పథకాలు, అభివృద్ధి పనుల అమల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై రెండేళుగడుస్తున్నా.. కొందరు అధికారుల పనితీరులో ఇంకా మార్పు రాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో సీఎం రేవంత్ శనివారం సమావేశమయ్యారు. కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా పాతపద్ధతిలోనే పోతామంటే కుదరదని అన్నారు. అధికారులు అలసత్వం వీడి అభివృద్ధి పనులపై దృష్టిసారించాలని హితవు పలికారు. సొంత నిర్ణయాలతో అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావొద్దని సూచించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగవంతమవుతాయని, ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని దిశానిర్దేశర చేశారు. ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలన్నారు. కీలక దస్త్రాలు, పనులు ఎక్కడా ఆగిపోవడానికి వీల్లేదు. కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలి. ఇకపై సీఎస్, సీఎంవో అధికారులు ప్రతివారం నివేదికలు అందించాలని సీఎం ఆదేశించారు.


## దీపావళికి ముందే కాలుష్య కోరల్లోకి..

దీపాల పండుగ దీపావళి రాకముందే దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం చుట్టుముట్టింది. గాలి నాణ్యత అత్యంత ప్రమాదకర స్థాయికి దిజారిపోవడంలో ప్రజలు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఢిల్లీ-జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) వ్యాప్తంగా వాయు కాలుష్యం 'చాలా ప్రమాదకరం' కేటగిరీకి చేరింది. ఈ పరిస్థితి తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.వాయు కాలుష్య నియంత్రణ మండలి తెలిపిన వివరాల ప్రకారం గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 301 నుంచి 400 మధ్య ఉన్నప్పుడు దానిని 'చాలా ప్రమాదకరం'గా పరిగణిస్తారు. ప్రస్తుతం ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఏక్యూఐ 300 మార్కును దాటేసింది. ఘజియాబాద్‌లోని లోనిలో అత్యధికంగా 339గా నమోదయ్యింది. నోయిడా సెక్టార్ 125లో 358కి చేరింది. అలాగే ఆనంద్ విహార్ (335), వజీర్‌పూర్ (337) ప్రాంతాల్లో కూడా వాయు కాలుష్యం తీవ్ర స్థాయికి చేరింది.ప్రమాదకర స్థాయికి చేరిన వాయు కాలుష్యాన్ని అదుపులోకి తెచ్చేందుకు అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) తొలి దశను అమలులోకి తెచ్చారు. ఈ దశలో నిర్మాణ, కూల్చివేతల పనులను నిలిపివేయాల్సి ఉంటుంది. అలాగే డీజిల్ జనరేటర్ల వాడకంపై నిషేధం లాంటి ఆంక్షలు విధించారు. కాలుష్యం మరింత పెరిగిన పక్షంలో రెండో దశ కింద అధికారులు మరిన్ని కఠినమైన చర్యలను చేపట్టనున్నారు.ఓజోన్, పీఎం10 రేణువుల సాంద్రత వాతావరణంలో పెరగడమే ఈ కాలుష్యానికి ప్రధాన కారణమని నిపుణులు తెలిపారు. గాలి వేగం తక్కువగా ఉండటానికి తోడు ఉష్ణోగ్రతల్లో మార్పుల కారణంగా కాలుష్య కారకాలు గాలిలోనే నిలిచిపోతున్నాయని వారు చెబుతున్నారు. కాలుష్యంతో నిండిన గాలిని పీల్చడం వల్ల చిన్నారులు, వృద్ధులతో పాటు శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు తీవ్రమైన అనారోగ్య సమస్యల బారిన పడతారని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలు వీలైనంత వరకు బయటకు వెళ్లకూడదని, ఒకవేళ తప్పని సరిగా వెళ్లాల్సి వస్తే మాస్కులు ధరించాలని అధికారులు సూచిస్తున్నారు.

## అమెరికాలో రోడ్డుప్రమాదం

**మంచిర్యాలకు చెందిన తల్లి కుమార్తె మృతి**

**మంచిర్యాల(జనంసాక్షి):**అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలంగాణలోని మంచిర్యాలకు చెందిన తల్లి, కుమార్తె మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల పట్టణంలోని రెడ్డి కాలనీకి చెందిన విశ్రాంత సింగరేణి కార్మికుడు పి. విఘ్నేష్‌కు.. స్రవంతి, తేజస్వి ఇద్దరు కుమార్తెలు. ఇద్దరికీ



వివాహాలు జరగ్గా.. వీరు అమెరికాలో స్థిరపడ్డారు. తేజస్వి గృహప్రవేశం కోసం గత నెల 18న విఘ్నేష్‌తో పాటు ఆయన భార్య రమాదేవి అమెరికా వెళ్లారు. శుక్రవారం పెద్ద కుమార్తె కుమారుడు నిశాంత్ జన్మదినం సందర్భంగా విఘ్నేష్‌తో పాటు రమాదేవి, తేజస్వి కారులో వెళ్లారు. శనివారం ఉదయం తిరుగు ప్రయాణంలో వారు ప్రయాణిస్తున్న కారును టిప్పర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో రమాదేవి(55), తేజస్వి(30)మృతి చెందగా, మిగతా కుటుంబ సభ్యులు గాయపడినట్టు సమాచారం.

# ఆందోల్ టపాకాయల దుకాణంలో మంటలు

- అగ్నికి ఆహుతి అయిన కోటి రూపాయల సరుకు



**సంగారెడ్డి, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం సంగుపేట గ్రామ శివారులో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. కటకం వేణుగోపాల్ అండ్ సన్స్ హోల్ సేల్ అండ్ రిటైల్ టపాసుల దుకాణంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. టపాసుల ప్యాకింగ్ పేపర్ల వ్యర్థాల్లో ప్రమాదవశాత్తు నిప్పురవ్వ పడి మంటలు చెలరేగాయి. గోదాం ఆవరణలో ఏర్పాటు చేసిన హోల్‌సేల్ అండ్ రిటైల్ దుకాణాలకు మంటలు వ్యాపించాయి. పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో పాటు దట్టమైన పొగలు అలుముకోవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే స్థానికులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. ఎవరికీ ఎలాంటి ప్రాణహాని లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.కోటి విలువైన టపాసులు కాలిపోయాయని ఫైర్ సిబ్బంది ప్రాథమికంగా అంచనా వేశారు. శనివారం జరిగిన ఈ ప్రమాదంలో ఫైర్ వర్క్స్ గోడౌన్ పూర్తిగా కాలి ధ్వంసం అయ్యింది. ఈ ఘటనలో లక్షల్లో ఆస్థి నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. అయితే.. ప్రాణనష్టమేమీ జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ప్రమాదం జరిగిన సమయంలో పెద్ద శబ్దం రావడంతో ఉలిక్కిపడ్డారు స్థానికులు. గోడౌన్ పరిసరాలలో దట్టమైన పొగ కమ్మేసింది. దీపావళి వేళ ప్రమాదం జరగడంతో యజమాని కుటుంబంలో విషాదం నెలకొంది. ఇదిలా ఉండగా.. హైదరాబాద్ లోని పాతబస్తీలోని ఓ స్వీట్ షాపులో అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం జరిగిన ఈ ప్రమాదంలో లక్షల్లో నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. పాతబస్తీ చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చోక్ క్లాక్ టవర్ సమీపంలో ఉన్న ఓ ఆప్టికల్ అండ్ స్వీట్ షాపులో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో షాపులోని లక్షలు విలువజేసే వస్తువులు అగ్నికి ఆహుతైనట్లు సమాచారం. ఈ ఘటనపై ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు స్థానికులు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు.

# భారత్-పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో బండి సంజయ్ పర్యటన



**అమృత్‌సర్ (జనంసాక్షి) :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం పంజాబ్ రాష్ట్రంలోని భారత్-పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో పర్యటించారు. ప్రధానంగా ఈ జిల్లా భారత-పాకిస్తాన్ సరిహద్దులో ఉన్న 11 గ్రామాలను సందర్శించారు. దేరాబాబాద్ నానక్ ప్రాంతంలోని నంగ్లీ, ఘనియక్ బేట్, గురుచుక్, సమురాయ్, తపాలా, రన్ సేక్ తల్లాన్, డాబుర్జీ, ధర్, రహమద్ బాద్, మస్తాలా, నబీ నగర్, బర్తె గ్రామాలు ఇందులో ఉన్నాయి. తొలుత నంగ్లీ గ్రామంలో పర్యటించారు. ఈ గ్రామం పూర్తిగాట బీఎస్ఎఫ్ అధికారుల పహారాలో ఉంది. వరదలవల్ల ఈ గ్రామ ప్రజల ఇండ్లల్లోకి దాదాపు 20 అడుగుల మేరకు నీళ్లు వచ్చాయని, బాధితులందరికీ సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించి భోజన, వసతిసహా కనీస సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఈ సదర్భంగా బీఎస్ఎఫ్ అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కు వివరించారు. వారితో కలిసి దేశ సరిహద్దు ఫెన్సింగ్ వరకు వెళ్లారు. ఆ ప్రాంతంలో జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. బైనాక్యులర్స్ ద్వారా వరద ముంపు దృశ్యాలను వీక్షించారు. ఫెన్సింగ్ అవతలి వైపు పాకిస్తాన్ సైనికులు ఎవరూ కన్పించకపోవడంతో ఇదే విషయాన్ని బీఎస్ఎఫ్ సిబ్బందిని అడిగారు. వరదలు రావడంతో సరిహద్దుకు ఆవతల గస్తీ కాస్తున్న పాకిస్తాన్ సైనికులు పత్తా లేకుండా పోయారని తెలిపారు. వెంటనే కేంద్ర మంత్రి స్పందిస్తూ వానలు, వరదలను లెక్క చేయకుండా నిరంతరం గస్తీ కాయడమే కాకుండా బాధితులను రక్షిస్తూ వారికి అన్ని విధాలా అండగా ఉన్న బీఎస్ఎఫ్ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సిబ్బందితో ముచ్చటించారు. వారి ధైర్యసాహసాలు, త్యాగాలను కొనియాడారు. వారితో కలిసి సెల్ఫీ దిగారు. అనంతరం నంగ్లీ గ్రామ రైతులను కలిశారు. వారి బాధలను విన్నారు. అక్కడి నుండి నేరుగా గురుచుక్ వెళ్లారు. రావి నది వరదలతో ఆ గ్రామంలోని పంటలన్నీ పూర్తిగా ధ్వంసమవడమే కాకుండా కిలోమీటర్ల మేరకు ఆ భూముల్లో మేటలు వేసి సాగుకు పనికి రాకుండా పోయిన దృశ్యాలను చూశారు. గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వారు పడుతున్న బాధలను, జరిగిన నష్టాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గురుచుర్, సమురయ్, ఘనియక్ బేట్, రన్ సేక్ తల్లాన్ గ్రామాల ప్రజలతో కేంద్ర మంత్రి మాట్లాడారు. నిరాశ్రయులకు తక్షణ సాయంగా బియ్యం, పప్పు, ఉప్పు, మసాల దినుసులతో కూడిన 'మోదీ కిట్స్' ను అందిస్తున్నట్లు తెలిపారు. వరదలవల్ల పంజాబ్ కు ముఖ్యంగా గురుదాస్ పూర్ జిల్లాకు జరిగిన నష్టాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి నివేదించబోతున్నట్లు పేర్కొన్నారు.

# కుమ్రంభీమ్ జిల్లాలో పరువు హత్య

- నిండుగర్భిణిని గొడ్డలితో నరికి చంపిన మామ

**కుమురం భీం ఆసిఫాబాద్, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** కుమ్రంభీమ్ జిల్లాలో పరువు హత్య కలకలం రేపింది. దహేగాం మండలంలో ఈ దారుణం చోటు చేసుకుంది. గెర్రే గ్రామంలో రాణి అనే 9 నెలల గర్భిణిని ఆమె మామ సత్యనారాయణ హత్య చేశాడు. గొడ్డలి, కత్తితో నరికి ప్రాణాలు తీశాడు. సత్యనారాయణ కుమారుడు శేఖర్ అదే గ్రామంలో ఎదురింట్లో ఉండే రాణిని ఇటీవల ప్రేమ వివాహం చేసుకున్నాడు. వేర్వేరు కులాలు కావడంతో శేఖర్ తల్లిదండ్రులు పెళ్లికి అంగీకరించలేదు. ఈ క్రమంలో కుటుంబంలో కలహాలు చెలరేగాయి. దీంతో శేఖర్, తన భార్యతో కలిసి అత్తవారింట్లోనే ఉంటున్నాడు. శనివారం అత్తమామలతోపాటు శేఖర్ అడవికి వెళ్లినట్లు తెలుసుకున్న సత్యనారాయణ.. ఎవరూ లేని సమయం చూసి.. రాణిని దారుణంగా హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎస్టీ యువతిని పెళ్లి చేసుకున్నాడన్న కక్షతో ఈ హత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనతో గ్రామం ఉలిక్కిపడింది. పోలీసులు ఘటనా సథలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

# బిజెపి ద్వంద్వ నీతిని వీడాలి

- బిసి బిల్లు ఆమోదంపై స్పష్టత ఇవ్వాలి: పొన్నం



**హైదరాబాద్, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** రాజ్యాంగంలో జనాభా ప్రాతిపదికన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు చట్టబద్ధత కల్పించాలని కేంద్రంలో ఉన్న భాజపాను మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఆమోదించినా ఎందుకు చట్టబద్ధత కల్పించరని అన్నారు. బిజెపి ఇక్కడ మద్దతు ఇస్తూ..కేంద్రంలో వ్యతిరేకిస్తోందని మండిపడ్డారు. ఈ ద్వంద్వనీతిని ప్రజలు నిలదీస్తారని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, సీతక్క, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఇతర ముఖ్య నేతలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. బీసీ బంద్‌లో తెలంగాణ వ్యాప్తంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. ఇందు కోసం కుల సర్వే నిర్వహించినట్లు తెలిపారు. భాజపా రాష్ట్రంలో బీసీ బిల్లుకు మద్దతిచ్చి.. కేంద్రంలో మాత్రం వెనకడుగు వేస్తోందని విమర్శించారు. దీనిపై ఆ పార్టీ నేతలు సమాధానం ఇవ్వాలన్నారు.

# కాంగ్రెస్ మోసపూరిత విధానాలు

- బీసీ రిజర్వేషన్ల పేరుతో డ్రామాలు
- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**హైదరాబాద్, అక్టోబర్18 (జనంసాక్షి) :** కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలను మభ్యపెట్టాలని చూశారని.. కానీ బీసీలు వాస్తవాలను తెలుసుకున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చెప్పారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో వారిని మోసం చేయడం దారుణమని పేర్కొన్నారు. చెల్లని జీవోలను, ఆర్డినెన్సను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ కొనసాగుతోందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ బంద్‌కు మద్దతు తెలుపుతూ బస్ భవన్‌కు బయలుదేరే ముందు తెలంగాణ భవన్ వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పెద్ద డ్రామా ఆడుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. హైకోర్టు ఇచ్చిన స్టేతో బీసీలపై కాంగ్రెస్ పార్టీ వైఖరి బట్టబయలైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందని ఆరోపించారు. కేవలం కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన మోసపూరిత విధానాలతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో సమస్యలు పరిష్కరించే నాథుడే కరువయ్యాడని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నాయని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ బూటకం అని ఫైర్ అయ్యారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. 'బీసీ బంద్‌లో కాంగ్రెస్, బీజేపీ పాల్గొంటున్నాయి. మొక్కుబడిగా బీసీ బంద్‌లో కాంగ్రెస్, బీజేపీ భాగస్వామ్యం కావొద్దు. బీసీలకు రాజ్యాంగ సవరణ ద్వారానే 42 శాతం రిజర్వేషన్లు వస్తాయి. బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి. బీసీలకు ఒక్క శాతం రిజర్వేషన్ తగ్గవద్దు' అని హెచ్చరించారు.

# మద్యం టెండర్లకు పెరిగిన దరఖాస్తులు

- టాప్ లో మల్లంపల్లి, మొగుళ్లపల్లి షాపులు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చివరిరోజైన శనివారం మద్యం టెండర్లకు ధరఖాస్తులు భారీగా పెరిగాయి. గత ఏడాది వచ్చిన ధరఖాస్తులతో పోలిస్తే ఈ ఏడాది ధరఖాస్తులు చాలా తగ్గిపోయాయి. ములుగు జిల్లా మల్లంపల్లి వైన్ షాపుకు 54, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి షాపుకు 53 ధరఖాస్తులు వచ్చి టాప్ వన్ లో నిలిచాయి. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు పరిధిలో మొత్తం 59 మద్యం షాపులు ఉండగా రాత్రి 9గంటల వరకు మొత్తం 1420 దరఖాస్తులు వచ్చాయి. ఇంకా రాత్రి వరకు దరఖాస్తులు కొనసాగాయి. ఒక్కో దరఖాస్తు రూ.3 లక్షల చొప్పున డీడీలు తీసి భూపాలపల్లి ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో వ్యాపారులు ధరఖాస్తులు చేసుకున్నారు. గతేడాది 59 మద్యం షాపులకు 2161 దరఖాస్తులు రాగా, ఈ ఏడాది దరఖాస్తులు సగానికి పడిపోయాయి. ములుగు జిల్లాలోని మేడారం, కమలాపూర్, మల్లూర్, రాజుపేట షాపులకు ఒక్కొక్క దరఖాస్తు మాత్రమే వచ్చాయి. చల్వాయి, పస్రానాగారం షాపులకు ఒక్క దరఖాస్తు కూడా రాలేదు.

మద్యం షాపులకు ఆబ్కారీ శాఖ సెప్టెంబర్ 25న నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. నిన్నటి వరకు మందకొడిగా దరఖాస్తుల పర్వం కొనసాగింది. 59 షాపులకు గాను శుక్రవారం వరకు 525 దరఖాస్తులు మాత్రమే రాగా, శనివారం దరాఖాస్తులు ఒక్కసారిగా పెరిగి వెయ్యి దాటాయి. ఒక్కో దరఖాస్తుకు రూ.3 లక్షల చొప్పున నాన్ రిఫండెబుల్ ఫీజును వసూలు చేసింది. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన మద్యం టెండర్లకు 59 మద్యం షాపులకు మొత్తం 2161 దరఖాస్తులు వచ్చాయి. 2023లో అసెంబ్లీ, 2024లో పార్లమెంటు ఎన్నికలు ఉండటంతో భారీగా దరఖాస్తులు వచ్చాయనే వాదన ఉంది. దీనికి తోడు అప్లికేషన్ ఫీజు కూడా రూ.2 లక్షలుగా ఉండటం కూడా కారణమంటున్నారు. ఈ సారి దానిని రూ.3 లక్షలకు పెంచారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. అయినప్పటికీ దరఖాస్తుల సంఖ్య బాగా పడిపోవడం గమనార్హం. వ్యాపారులు సిండికేట్లుగా మారి కొన్నే దరఖాస్తులు వేస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా వినవస్తున్నాయి.





# అమెరికాలో రోడ్డు ప్రమాదం

మంచిర్యాలకు చెందిన తల్లీకూతుళ్ల మృతి

**మంచిర్యాల, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మంచిర్యాలకు చెందిన తల్లి, కుమార్తె మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల పట్టణంలోని రెడ్డి కాలనీకి చెందిన విశ్రాంత సింగరేణి కార్మికుడు పి.విఘ్నేష్‌కు.. స్రవంతి, తేజస్వి ఇద్దరు కుమార్తెలు. ఇద్దరికీ వివాహాలు జరగ్గా.. వీరు అమెరికాలో స్థిరపడ్డారు. తేజస్వి గృహప్రవేశం కోసం గత నెల 18న విఘ్నేష్‌తో పాటు ఆయన భార్య రమాదేవి అమెరికా వెళ్లారు. శుక్రవారం పెద్ద కుమార్తె కుమారుడు నిశాంత్ జన్మదినం సందర్భంగా విఘ్నేష్‌తో పాటు రమాదేవి, తేజస్వి కారులో వెళ్లారు. శనివారం ఉదయం తిరుగు ప్రయాణంలో వారు ప్రయాణిస్తున్న కారును టిప్పర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో రమాదేవి(55), తేజస్వి(30)మృతి చెందగా, మిగతా కుటుంబ సభ్యులు గాయపడినట్టు సమాచారం.ఈ వార్త తెలియడంతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది.

# ఉద్యోగులు కొత్త పరిజ్ఞానంతో ముందుకు సాగాలి

- తెలంగాణ సహకార సంఘాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ అన్నోదబీ
- అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 వేడుకల నేపథ్యంలో ఎన్ఎండీసీ సమావేశం



**హైదరాబాద్, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** ఉద్యోగులు కొత్త పరిజ్ఞానంతో ముందుకు సాగాలని తెలంగాణ సహకార సంఘాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ అన్నోదబీ అన్నారు. భారతదేశంలో అతిపెద్ద ఇనుప ఖనిజ ఉత్పత్తిదారు అయిన ఎన్ఎండీసీ లిమిటెడ్, సహకార ఉద్యమం 100 సంవత్సరాలను గుర్తుచేసే అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025ని పురస్కరించుకుని, తెలంగాణ కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్, గన్‌ఫౌండ్రీ సహకారంతో హైదరాబాద్‌లోని తన లెర్నింగ్ సెంటర్‌లో సభ్యుల విద్యా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం తెలంగాణ సహకార శాఖ అధికారులు, ఎన్ఎండీసీ ఉద్యోగుల సహకార సంఘం లిమిటెడ్ సభ్యులతో సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సహకార సంఘాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ అన్నోధబీ తెలంగాణ సహకార యూనియన్ లిమిటెడ్ జాయింట్ రిజిస్ట్రార్ సంగీత, గన్‌ఫౌండ్రీలోని తెలంగాణ సహకార యూనియన్ లిమిటెడ్ ప్రిన్సిపాల్ వెంకన్న పాల్గొన్నారు. కమిటీ అధ్యక్షుడు, కార్యదర్శి, ఉపాధ్యక్షుడు, ఇతర సభ్యులు ఎన్ఎండీసీ ఉద్యోగుల సహకార సంఘం నాయకులు కూడా పాల్గొన్నారు. తన ప్రసంగంలో వెంకన్న సభ్యులలో ఉద్యోగులు నిరంతరం కొత్త పరిజ్ఞానంతో ముందుకుసాగాలని అన్నారు. సహకార సూత్రాలను అనుసరించాలని, నియమాలు, విధానాలపై తాజాగా ఉండాలని, సహకార సంస్థలు ఎలా పనిచేస్తాయో సభ్యులు బాగా అర్థం చేసుకోవడానికి సహాయపడే సమాచార సామగ్రిని పంచుకోవాలని ఆయన ప్రతి ఒక్కరినీ కోరారు. ఈ సందర్భంగా సంగీత మాట్లాడుతూ, సొసైటీ పనితీరును మెరుగుపరచడానికి క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించడం, సరైన రికార్డులను ఉంచడం, ఇతర సహకార సంఘాల నుండి నేర్చుకోవడం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. కొత్త సభ్యులను చేర్చుకోవడం, ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేయడం సొసైటీ వృద్ధికి, బలానికి కీలకమని ఆమె అన్నారు. వ్యవస్థను మెరుగుపరచడానికి సవరించిన నియమాలు, నిబంధనలను అమలు చేయడంలో అనుధ నుండి మార్గదర్శకత్వం తీసుకోవాలని ఆమె సూచించారు. తెలంగాణ సహకార సంఘం అధికారులు కూడా దీని గురించి వివరించారు. సహకార సంఘాల ఏడు ప్రాథమిక సూత్రాలు, ప్రభావవంతమైన నిర్వహణపై మార్గదర్శకత్వాన్ని అందించాయి. సహకార సంఘాలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, విధానాలపై అంతర్దృష్టులను పంచుకున్నాయి. జవాబుదారీతనం, చురుకైన భాగస్వామ్యాన్ని నిర్ధారించడానికి ప్రతి మూడు నెలలకు ఒకసారి జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించాలని వారు పునరుద్ఘాటించారు. చైర్మన్ ధన్యవాదాలతో సమావేశం ముగిసింది. నిరంతర వృద్ధిని సాధించడంలో విద్య, సహకారం, సహకార స్ఫూర్తి ప్రాముఖ్యతను బలోపేతం చేసే చర్చల్లో ఎన్ఎండీసీ నిరంతరం పాల్గొంటుంది

# ఆదినా మసీదుపై మరోమారు వివాదం

యూసుఫ్ పఠాన్ పోస్ట్‌తో తిరిగి గందరగోళం

**కోల్‌కతా, అక్టోబర్18 (జనంసాక్షి) :** భారత మాజీ క్రికెటర్, తృణమూల్ కాంగ్రెస్ టీఎంసీ ఎంపీ యూసుఫ్ పఠాన్ చేసిన ఒక సోషల్ మీడియా పోస్ట్ పశ్చిమ బెంగాల్‌లో తీవ్ర రాజకీయ దుమారం రేపింది. మాల్దా జిల్లాలోని చారిత్రక అదినా మసీదుపై ఆయన చేసిన పోస్ట్‌తో పాత వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ కట్టడం మసీదు కాదని, అది ఆదినాథ్ ఆలయం అని బిజెపి వాదిస్తోంది. గురువారం యూసుఫ్ పఠాన్, మాల్దాలోని అదినా మసీదును సందర్శించిన ఫొటోలను 'ఎక్స్' లో పంచుకున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో ఉన్న అదినా మసీదు ఒక చారిత్రక కట్టడం. దీనిని 14వ శతాబ్దంలో ఇలియాస్ షాహీ వంశానికి చెందిన రెండో పాలకుడు సుల్తాన్ సికందర్ షా నిర్మించారని అంటారు. 1373-1375 మధ్య కాలంలో నిర్మించిన ఈ మసీదు, అప్పట్లో భారత ఉపఖండంలోనే అతిపెద్దదిగా ఉండేది' అని పఠాన్ తన పోస్టులో పేర్కొన్నారు. పఠాన్ పోస్ట్ చేసిన కొద్దిసేపటికే బిజెపి బెంగాల్ శాఖ దీనిపై తీవ్రంగా స్పందించింది. అది అదినా మసీదు కాదని, ఆదినాథ్ ఆలయమని కౌంటర్ ఇచ్చింది. ఇదే సమయంలో పలువురు సోషల్ మీడియా యూజర్లు కూడా ఈ చర్చలో పాల్గొన్నారు. అనేక చారిత్రక ఆధారాలను ఉటంకిస్తూ, ఒక హిందూ దేవాలయాన్ని ధ్వంసం చేసి దానిపై ఈ కట్టడాన్ని నిర్మించారని యూసుఫ్ పఠాన్‌కు సూచించారు. ఆదినా మసీదు వివాదాలకు కేంద్రంగా నిలవడం ఇదే మొదటిసారి కాదు. గత ఏడాది, వృందావన్‌కు చెందిన విశ్వవిద్యా ట్రస్ట్ అధ్యక్షుడు హిరణ్మోరు గోస్వామి నేతృత్వంలోని పూజారుల బృందం ఈ కట్టడంలోకి ప్రవేశించి హిందూ సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించింది. కట్టడం లోపల హిందూ దేవతల విగ్రహాలు ఉన్నాయని, ఇది ఒకప్పుడు ఆలయమేనని వారు వాదించారు. స్థానికుల సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని వారిని అడ్డుకున్నారు. ఈ ఘటన తర్వాత, భారత పురావస్తు శాఖ గోస్వామిపై కేసు నమోదు చేసింది. వివాదం నేపథ్యంలో జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఈ కట్టడాన్ని అధికారులు మూసివేశారు. భద్రతను కట్టుదిట్టం చేసి సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు, ఒక పోలీస్ చెక్‌పోస్ట్‌ను కూడా నెలకొల్పారు. అదినా మసీదును 1369లో బెంగాల్ సుల్తానేట్‌కు చెందిన సికందర్ షా నిర్మించారు. ఇది ఆ కాలపు ముస్లిం వాస్తుశిల్పానికి ఒక అద్భుతమైన ఉదాహరణ అని ఏఎస్ఐ పేర్కొంది. సికందర్ షా సమాధి కూడా ఇందులోనే ఉంది. తాజా పరిణామాలతో ఈ చారిత్రక కట్టడం మరోసారి వార్తల్లోకెక్కింది.

# స్వచ్ఛతలో ఏపీకి గుర్తింపు

గూగుల్‌తో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2లక్షల ఉద్యోగాలు

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



**శ్రీకాకుళం, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** స్వచ్ఛతలో ఏపీకి దేశ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. స్వచ్ఛాంధ్ర సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. సూర్యభగవానుడి పరిసరాల్లో స్వచ్ఛతా కార్యక్రమం చేశామని.. 25 లక్షల మొక్కలు నాటామని తెలిపారు. సైకిల్ ట్రాక్‌లు నగరంలో ఏర్పాటు చేస్తామని.. సైకిల్ ఫర్ సండే సైకిల్ రూట్‌లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. గూగుల్ ఓ చరిత్రాత్మకమైన పెట్టుబడి అని.. న భూతో న భవిష్యత్ అంటూ పేర్కొన్నారు. గూగుల్‌ను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు మంత్రి లోకేష్ విశేషమైన కృషి చేశారని కొనియాడారు. దీని ద్వారా 1,88,000 వేల ఉద్యోగాలు డైరెక్ట్‌గా, ఇండైరెక్ట్‌గా రానున్నాయన్నారు కేంద్రమంత్రి . డేటా సెంటర్‌కు అనుబంధంగా పవర్, వాటర్, ఫుడ్ ఇండస్ట్రీలు వస్తాయని తెలిపారు. గూగుల్ రావడం చూసి వైసీపీ వారు జీర్ణించుకోలేక పోతున్నారని.. విమర్శిస్తున్నారని మండిపడ్డారు. 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఒక్క పెట్టుబడి తేలేదని విమర్శించారు. ప్రతిపక్షంలో కూర్చుని బ్రాండ్ ఏపీ పేరును సర్వనాశనం చేస్తున్నారని ఫైర్ అయ్యారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
19 అక్టోబర్ 2025

# గాజాలో దుర్గతి

## మానవత్వంతో వెల్లువెత్తిన ప్రపంచ నిరసనల గళాల సంఘీభావం




అక్టోబర్ 7, 2023న హమాస్ దాడి తర్వాత ప్రారంభమైన ఇజ్రాయిల్–గాజా యుద్ధం రెండు సంవత్సరాలు దాటినా, గాజాలోని 2.3 మిలియన్ల పాలస్తీనా ప్రజల జీవితాలు భయంకరమైన మానవతా సంక్షోభంలో మునిగిపోయాయి. ఇజ్రాయిల్ సైనిక చర్యలు, నిరంతర బాంబు దాడులు, సరిహద్దు మూసివేతలు వల్ల ఆహారం, నీరు, ఔషధాలు, విద్యుత్ లాంటి ప్రాథమిక అవసరాలు లభించక, వేలాది మంది పిల్లలు, మహిళలు, వృద్ధులు మరణిస్తున్నారు. ఐక్యరాష్ట్ర సమితి (యూఎన్) నివేదికల ప్రకారం, 2025 అక్టోబర్ నాటికి 67,000కి పైగా పాలస్తీనావాసులు మరణించారు, ఇందులో 30% పిల్లలు. ఆకలి, నీటి కొరత, వ్యాధుల వల్ల మరణాలు మరింత పెరిగాయి. ఇజ్రాయిల్ అధికారికంగా ఆహారం, నీరు, ఔషధాలను అడ్డుకోవడం, అమెరికా ఆయుధ సరఫరా చేయడం వంటి దుశ్చర్యలు ప్రపంచవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేకెత్తించాయి. ఈ దుర్గతికి సానుభూతి చూపుతూ, ఇజ్రాయిల్, అమెరికాలను ఖండిస్తూ ప్రపంచంలోని వివిధ దేశాల్లో జరిగిన నిరసనలు, ఊరేగింపులు, సభలు మానవత్వాన్ని చిప్పాయి. ఈ వ్యాసం ఆ ఉద్యమాలను తేదీలతో సహా వివరిస్తుంది.

యుద్ధం ప్రారంభమైన వెంటనే, 2023 అక్టోబర్ 8న అమెరికాలోని న్యూయార్క్, చికాగో, లాస్ ఏంజిల్స్ నగరాల్లో వేలాది మంది పాలస్తీనా అనుకూలవాదులు ఊరేగింపులు నిర్వహించారు. "ఫ్రీ పాలస్తీనా" అంటూ నినాదాలు చేస్తూ, ఇజ్రాయిల్ దాడులను ఖండించారు. అక్టోబర్ 9న యూరప్‌లో లండన్‌లో 10,000 మంది పైగా ప్రదర్శనకారులు ఇజ్రాయిల్ ఎంబసీ వద్ద ఆందోళన చేపట్టారు. ఫ్రాన్స్‌లో పారిస్‌లో అక్టోబర్ 12న జరిగిన నిరసనలు పోలీసులతో ఘర్షణలకు దారితీశాయి. మధ్యప్రాచ్యంలో జోర్డాన్‌లో అమ్మాన్‌లో అక్టోబర్ 13న వేలాది మంది ఇజ్రాయిల్ ఎంబసీ వద్ద ఆందోళన చేపట్టారు, ఆకలి, నీటి కొరతతో మరణిస్తున్న పాలస్తీనా పిల్లలకు సానుభూతి చూపారు. టర్కీలో ఇస్తాంబుల్‌లో అక్టోబర్ 14న 50,000 మంది పైగా ఊరేగింపు నిర్వహించారు, అమెరికా మద్దతును ఖండించారు.

అక్టోబర్ 15న ఆస్ట్రేలియాలో సిడ్నీ, మెల్‌బోర్న్‌లో ప్రదర్శనలు జరిగాయి. ఆసియాలో ఇండోనేషియాలో జకార్తాలో అక్టోబర్ 20న 100,000 మంది పైగా అమెరికా ఎంబసీ వద్ద నిరసన చేపట్టారు, గాజాలో ఆకలి మరణాలను హైలైట్ చేశారు. నవంబర్ 4న లండన్‌లో 300,000 మంది పైగా భారీ ఊరేగింపు నిర్వహించారు, ఇది బ్రిటన్ చరిత్రలో అతిపెద్ద పాలస్తీనా అనుకూల ఉద్యమాల్లో ఒకటి. వాషింగ్టన్ డీసీలో నవంబర్ 4న 100,000 మంది మార్చ్ చేసి, అమెరికా ఆయుధ సరఫరాలను ఆపాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 2023లో జర్మనీలో బెర్లిన్‌లో వేలాది మంది చలికాలంలోనూ నిరసనలు చేపట్టారు.

2024లో ఉద్యమాలు మరింత తీవ్రమయ్యాయి. జనవరి 13న లండన్‌లో 500,000 మంది ఊరేగింపు జరిగింది, గాజాలో ఔషధాల కొరత వల్ల మరణిస్తున్న మహిళలు, వృద్ధులపై దృష్టి సారించారు. అమెరికాలో ఫిబ్రవరి 2024లో క్యాంపస్ ఆందోళనలు ప్రారంభమయ్యాయి, కొలంబియా యూనివర్సిటీలో విద్యార్థులు టెంట్ క్యాంపులు వేసి, ఇజ్రాయిల్‌తో సంబంధాలు తెంచుకోవాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 2024లో యూఎస్ విశ్వవిద్యాలయాల్లో 2,000 మంది పైగా విద్యార్థులు అరెస్టయ్యారు. మే 2024లో డబ్లిన్‌లో ఐర్లాండ్ ప్రజలు భారీ నిరసనలు చేపట్టారు. జూన్ 2024లో ఫ్రాన్స్‌లో పారిస్‌లో 100,000 మంది మార్చ్ చేశారు.

మధ్యప్రాచ్యంలో 2024 జులైలో యెమెన్‌లో సనాలో వేలాది మంది ఊరేగింపులు జరిగాయి. ఆగస్టు 2024లో మొరాకోలో రబాట్‌లో 50,000 మంది పైగా అమెరికా మద్దతును ఖండించారు. సెప్టెంబర్ 2024లో టర్కీలో అంకారాలో ప్రదర్శనలు తీవ్రమయ్యాయి. అక్టోబర్ 7, 2024న యుద్ధం ఒక సంవత్సరం పూర్తి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయిబీ రోమ్‌లో 20,000 మంది, బెర్లిన్‌లో 15,000 మంది పాల్గొన్నారు.

2025లో ఉద్యమాలు మరింత విస్తరించాయి. జనవరి 2025లో వాషింగ్టన్ డీసీలో 200,000 మంది మార్చ్ చేసి, గాజాలో ఆకలి మరణాలను హైలైట్ చేశారు. ఫిబ్రవరి 2025లో లండన్‌లో పాలస్తీనా సాలిడారిటీ క్యాంపెయిన్ (పీఎస్‌సీ) నిర్వహించిన ఊరేగింపులో 400,000 మంది పాల్గొన్నారు. మార్చి 2025లో ఇండోనేషియాలో జకార్తాలో 150,000 మంది అమెరికా ఎంబసీ వద్ద నిరసన చేపట్టారు. ఏప్రిల్ 6, 2025న మొరాకోలో రబాట్, కాసాబ్లాంకాలో లక్షలాది మంది ఊరేగింపులు నిర్వహించి, అమెరికా మద్దతును ఖండించారు. మే 23, 2025న ఇజ్రాయిల్‌లోనే యుద్ధ వ్యతిరేక ఆందోళనలు పెరిగాయి, వేలాది మంది "నో సోల్జర్స్, నో ఆక్యుపేషన్" అంటూ నినాదాలు చేశారు.

జూన్ 13, 2025న లండన్‌లో ఎమర్జెన్సీ ప్రొటెస్ట్ జరిగింది, ఇజ్రాయిల్ ఇరాన్‌పై దాడులను ఖండిస్తూ. జులై 30, 2025న ఫ్రీడమ్ ఫ్లోటిల్లా కోయలిషన్ సభ్యులు గాజా సీజ్‌ను బ్రేక్ చేయడానికి ప్రయత్నించి, ఇజ్రాయిల్ జైలులో హంగర్ స్ట్రైక్ చేపట్టారు. ఆగస్టు 23, 2025న ఆస్ట్రేలియాలో సిడ్నీలో వేలాది మంది ఇజ్రాయిల్ స్పెషల్ ఎన్వాయ్‌పై నిరసన చేపట్టారు. సెప్టెంబర్ 5, 2025న లండన్‌లో ఎమర్జెన్సీ ప్రొటెస్ట్ జరిగింది, ఇజ్రాయిల్ ప్రెసిడెంట్ యూకే పర్యటనను వ్యతిరేకిస్తూ.


సెప్టెంబర్ 11, 2025న లండన్‌లో మరో ఎమర్జెన్సీ ప్రొటెస్ట్ జరిగింది. అక్టోబర్ 7, 2025న యుద్ధం రెండు సంవత్సరాల సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయిబీ ఇండోనేషియాలో జకార్తాలో 1,000 మంది పైగా అమెరికా ఎంబసీ వద్ద మార్చ్ చేశారు. అక్టోబర్ 9, 2025న పాకిస్తాన్‌లో లాహోర్‌లో తెహ్రీక్–ఇ–లబ్బైక్ (టీఎల్‌పీ) నిరసనలు ఘర్షణలకు దారితీశాయి, అమెరికా–ఇజ్రాయిల్ ఒప్పందాన్ని ఖండిస్తూ. అక్టోబర్ 10న లండన్‌లో పీఎస్‌సీ టుమారో మార్చ్ జరిగింది. అక్టోబర్ 11, 2025న లండన్‌లో సెంట్రల్ లండన్‌లో 12 గంటల నుండి భారీ మార్చ్ జరిగింది, రెండు సంవత్సరాల జెనోసైడ్‌ను ఖండిస్తూ. అక్టోబర్ 11న పాకిస్తాన్‌లో లాహోర్‌లో టీఎల్‌పీ ప్రదర్శనకారులు అమెరికన్ కాన్సులేట్‌ను చుట్టుముట్టారు. అక్టోబర్ 13, 2025న పాకిస్తాన్‌లో మురిడ్కే, లాహోర్‌లో 180 మంది గాయపడ్డారు, ఇస్లామాబాద్‌కు మార్చ్ చేస్తూ. ఈ ఉద్యమాలు గాజా ప్రజల బాధలపై ప్రపంచ దృష్టిని సారించాయి.

ఈ నిరసనలు కేవలం ఆందోళనలు మాత్రమే కాక, మానవ హక్కులు, అంతర్జాతీయ చట్టాలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నాయి. గాజాలో పిల్లలు ఆకలితో, మహిళలు ఔషధాల లేమితో, వృద్ధులు నీటి కొరతతో మరణిస్తుంటే, ఇజ్రాయిల్ సీజ్, అమెరికా మద్దతు దుశ్చర్యలుగా ముద్రవేయబడ్డాయి. యూఎన్, అమ్నెస్టీ ఇంటర్నేషనల్ వంటి సంస్థలు ఈ మరణాలను జెనోసైడ్‌గా వర్ణించాయి. ప్రపంచవ్యాప్త ఉద్యమాలు సీజ్‌ఫైర్, సహాయం పెంచడం కోసం పోరాడుతున్నాయి. ఈ గళాలు గాజా, పాలస్తీనాలో శాంతి, భూ భాగాలు సంరక్షణ, పూర్వం స్థితికి మార్పును తీసుకురావాలని ఆశిస్తున్నాయి. ప్రపంచ దేశాలు విదివిగా విరాళాలు ఇచ్చి అంతర్జాతీయ శాంతి సంఘాన్ని ఏర్పాటు చేసి ఐక్యరాజ్యసమితి పర్యవేక్షణలో పూర్వస్థితి తీసుకురావాలి. అక్కడ ప్రజలకు విద్య, వైద్యం, ఔషధాలు, రక్షణ, గృహ నిర్మాణం, మొదలైన చర్యలు అంతర్జాతీయ సంస్థలు పూనుకొని తమ మానవత్వాన్ని చాటుకోవాలి. ఇజ్రాయిల్ అమెరికా దేశాల నేతలను (నెతన్యాహు, డొనాల్డ్ ట్రంప్ లపై యుద్ధ నేరాన్ని మోపాలి. ఈ మారణహోమానికి బాధ్యులను చేయాలి. అంతర్జాతీయ కోర్టులో విచారణ జరిపించి తగిన శిక్షలు, పెనాల్టీ వేయాలి. గాజా, పాలస్తీనా విముక్తి, స్వతంత్ర దేశంగా ఐక్యరాజ్యసమితి గుర్తించి, దాన్ని పర్యవేక్షణలో ఏర్పాటు చేయాలి. పాలస్తీనా ఒక సార్వభౌమాధికారం కలిగిన స్వతంత్ర దేశంగా ప్రపంచ ప్రజలు చూడాలి.



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.

# విప్లవానికి ప్రతీక...'చే' గువేరా



చరిత్రలో కొందరు వ్యక్తులు కాలానికి అతీతంగా నిలుస్తారు. వారి ఆలోచనలు, త్యాగాలు, ఉద్యమాలు తరతరాలను ప్రేరేపిస్తాయి. అటు వంటి అజరామరమైన విప్లవ నాయకుల్లో ఒకరు ఎర్నెస్టో "చే" గువేరా లాటిన్ అమెరికా ఖండానికే కాకుండా, ప్రపంచంలోని అణగారిన ప్రజల ఆశయాలకు ప్రతీకగా నిలిచిన మహా యోధుడు. 1928 జూన్ 14న అర్జెంటీనాలోని రోసారియో పట్టణంలో ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ఎర్నెస్టో గువేరా డే లా సెర్నా చిన్నప్పటి నుంచే మేధావి, సంకల్పశక్తి కలవాడు. బాల్యంలో ఆస్తమా అనే దీర్ఘవ్యాధితో బాధపడినా, తన ధైర్యం, పట్టుదలతో దానిని అధిగమించాడు. వైద్యవిద్యను అభ్యసించిన ఆయన బ్యూనస్ ఎయిర్స్ విశ్వవిద్యాలయం నుండి 1953లో వైద్య పట్టా పొందాడు. మొదట మానవ సేవ ధ్యేయంగా వైద్యవృత్తి ద్వారా సమాజానికి సేవ చేయాలనుకున్న ఆయన, లాటిన్ అమెరికా పర్యటనల్లో పేదరికం, అన్యాయం, సామాజిక అసమానత, అమెరికా సామ్రాజ్యవాదం ఆధిపత్యం వంటి వాస్తవాలను ప్రత్యక్షంగా చూశాడు. ఈ అనుభవాలే ఆయన హృదయంలో విప్లవ జ్వాలలు రగిలించాయి.

1951–52లో తన స్నేహితుడు ఆల్బర్టో గ్రానాడోతో కలిసి మోటార్ సైకిల్‌పై దక్షిణ అమెరికా అంతటా చేసిన విస్తృత పర్యటన ఆయన జీవితానికి మలుపు తెచ్చింది. పెరూ, చిలీ, బొలీవియా, కొలంబియా వంటి దేశాల్లోని పేద ప్రజల దుస్థితిని గమనించి ఆయన మనసు మెలికలు తిరిగింది. ఈ అనుభవాలను ఆయన "ది మోటార్ సైకిల్ డైరీస్" అనే పుస్తకంలో అద్భుతంగా రాశాడు. ఆ యాత్ర ఆయనను ఒక వైద్యుడి నుండి ఒక విప్లవ యోధుడిగా మలచింది.

1954లో గ్వాటెమాలాలో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని అమెరికా మద్దతుతో కూలదోయడాన్ని చూసినప్పుడు ఆయనలో పెట్టుబడిదారీ వ్యవస్థపై వ్యతిరేకత మరింత పెరిగింది. మెక్సికోలో 1955లో ఫిడెల్ కాస్ట్రో మరియు రౌల్ కాస్ట్రోలను కలవడం ఆయన జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. కాస్ట్రో నేతృత్వంలోని "జులై 26 ఉద్యమం"లో చేరి క్యూబాలోని నియంత ఫుల్జెన్సియో బాటిస్టా ప్రభుత్వాన్ని కూలదోయడానికి గెరిల్లా యుద్ధంలో పాల్గొన్నాడు. మొదట వైద్యుడిగా, తర్వాత ధైర్యవంతమైన కమాండర్‌గా ఎదిగి "చే" అనే ముద్రను సంపాదించాడు ‒ ఇది అర్జెంటీనా భాషలో "స్నేహితుడు" అనే అర్థమున్న పదం.

1956 నుండి 1959 వరకు సాగిన క్యూబా విప్లవ యుద్ధంలో చేగువేరా కీలక పాత్ర పోషించాడు. ఆయన వ్యూహాలు, క్రమశిక్షణ, త్యాగం విప్లవ విజయానికి దోహద పడ్డాయి. ముఖ్యంగా సాంటా క్లారా నగరాన్ని స్వాధీనం చేసుకోవడం బాటిస్టా పరాభవానికి ప్రధాన కారణమైంది. 1959 జనవరి 1న ఫిడెల్ కాస్ట్రో హవానాలో అధికారాన్ని చేపట్టగా, చేగువేరా క్యూబా ప్రభుత్వంలో ప్రధాన నాయకుడిగా ఎదిగాడు. ఆయన క్యూబా జాతీయ బ్యాంకు అధ్యక్షుడిగా, తరువాత పరిశ్రమల మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు. క్యూబాను సామాజిక సమానత్వం, ఆర్థిక స్వావలంబన దిశగా తీసుకెళ్లడానికి పలు సంస్కరణలు అమలు చేశాడు. అక్షరాస్యత ఉద్యమాన్ని నడిపించి, భూ సంస్కరణలను ప్రోత్సహించి, పేదలకు గౌరవప్రద జీవనం అందించేందుకు కృషి చేశాడు.

1959 జులైలో ఆయన భారతదేశం సహా అనేక దేశాలను సందర్శించి సోషలిజం పట్ల అవగాహనను పెంపొందించాడు. ఆయన "నూతన మానవుడు" అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు భౌతిక సంపదల కన్నా నైతిక విలువలకు ప్రాధాన్యం ఇచ్చే సమాజం ఏర్పడాలన్నది ఆయన కల. అధికారంలో ఉన్నా ఆయన మనసు విప్లవంలోనే మునిగిపోయి ఉండేది. క్యూబా స్వాతంత్ర్యం సాధించిన తరువాత కూడా లాటిన్ అమెరికా అంతటా ప్రజల విముక్తి కోసం పోరాటం కొనసాగించాలని ఆయన నిర్ణయించుకున్నాడు.

1965లో ఆయన క్యూబాను విడిచి ఆఫ్రికాలోని కాంగోలో విప్లవ ఉద్యమానికి పూనుకున్నాడు. అయితే అక్కడి పరిస్థితులు అనుకూలంగా లేక ఆ యత్నం విఫలమైంది. అయినప్పటికీ ఆయన వెనుదిరగ లేదు. 1966లో ఆయన రహస్యంగా బొలీవియాకు వెళ్లి అక్కడ గెరిల్లా యుద్ధం ప్రారంభించాడు. బొలీవియాలో పీడిత రైతులను చైతన్య పరిచి కొత్త విప్లవాన్ని సృష్టించాలని ప్రయత్నించాడు. కాని స్థానిక మద్దతు లభించక పోవడంతో యుద్ధం కష్టాల్లో పడింది. చివరికి అమెరికా సిఐఎ మద్దతు పొందిన బొలీవియన్ సైన్యం చేత ఆయన 1967 అక్టోబర్ 8న పట్టుబడ్డాడు. అక్టోబర్ 9న లా హిగురా అనే గ్రామంలో ఆయన్ని కాల్చిచంపారు.

మరణం ఆయన ఆలోచనలను చంపలేదుబీ విప్లవానికి కొత్త జీవం పోశింది. ఆయన చివరి మాటలు "నేను చనిపోతున్నాను, కానీ విప్లవం చనిపోదు" ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి. విప్లవం, మానవతా భావం, సమానత్వం ఆయన ఆత్మలో పులకరించిన మూడు మూలస్తంభాలు. "ప్రపంచంలో ఎక్కడైనా అన్యాయం జరుగుతుంటే, అది ఎక్కడైనా ఉన్న న్యాయానికి ముప్పు" అనే ఆయన మాట నేటికీ సామాజిక చైతన్యానికి మార్గదర్శకం. అలాగే "నిజమైన విప్లవకారుడు గొప్ప ప్రేమతో నిండిన మనసు కలవాడు" అనే ఆయన వాక్యం యువతకు ప్రేరణగా నిలిచింది.

చే గువేరా కేవలం ఒక విప్లవ నాయకుడు కాదుబీ ఆయన ఒక ఆలోచన, ఒక స్ఫూర్తి, ఒక ఉద్యమం. ఆయన ముఖచిత్రం బెరెట్ ధరించిన, ధైర్యవంతమైన చూపుతో ఉన్న ఆ చిత్రం ప్రపంచవ్యాప్తంగా తిరుగుబాటు, ధైర్యం, సమానత్వం, న్యాయానికి చిహ్నమైంది. ఆయన జీవితాన్ని ఆధారంగా తీసుకుని రూపొందించిన The Motorcycle Diaries, Che Part One, Che Part Two వంటి సినిమాలు ఆయన సిద్ధాంతాలను ప్రపంచానికి పరిచయం చేశాయి.

చే గువేరా జీవితమే విప్లవానికి పాఠశాల. ఆయన త్యాగం ప్రపంచంలోని అణగారిన, నిరుపేద, సామాజిక న్యాయం కోసం పోరాడే ప్రతి మనిషిలో శాశ్వతంగా ప్రేరణగా వెలుగుతోంది. ఆయనను బుల్లెట్లతో హతమార్చినా, ఆయన ఆలోచనలను చంపలేకపోయారు. విప్లవం ఆయన రక్తంలో రాసిన శాశ్వత గాథగా మిగిలిపోయింది.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్
9440595494

# స్త్రీల కవిత్వంలో ప్రపంచ దర్శనం




ప్రపంచం నాలుగు మూలల నుండి ఒకేసారి అరవై మంది కవయిత్రులతో సంభాషణ ఎలా ఉంటుంది? ఈ ఆలోచన ఎలా వచ్చిందో కాని దానికదే ఎంత అపురూపమైనది కదా అనిపించింది ఈ పుస్తకం గురించి విన్న వెంటనే. వైవిధ్యభరితమైన సాంస్కృతిక వ్యక్తీకరణలు, ప్రాకృతిక విశేషాలు, చారిత్రక నేపథ్యాలు ఒక్క చోటికి రావడం దానంతటదే ఒక ప్రత్యేకత. అయితే ఈ కవిత్వమంతా సౌందర్యారాధన కాదు. ఒట్టి నగిషీలు చెక్కిన కళ కాదు. అలా అయితే రంగుల పుష్పగుచ్ఛంలా మన కళాభిరుచిని అలంకరించుకోవచ్చు.


ఈ కవయిత్రులంతా వివిధ పీడిత సమూహాల తరపున అక్షరాలు పేర్చిన వాళ్లు. ఈ పేజీల పొడవునా ఒక పెనుగులాట ఉంది. మనిషి మనిషిగా బతికేందుకు, స్వేచ్ఛగా సంచరించేందుకు, కనీసమైన భౌతిక, మానసిక అవసరాలు తీర్చుకునేందుకు శతాబ్దాల నాటి పెనుగులాట. సకల జీవిరాశుల్లోకి ఉన్నత పరిణామం పొంది, ప్రకృతి సూత్రాలను ఔపోసన పట్టి నాగరీకుల్కైన మనుషులు జంతువుల కన్నా ఘోరమైన బాధలెందుకు పడుతున్నట్లు? కొంత మంది కోసం అంతమందీ చస్తూ బతుకుతున్నదెందుకు? ప్రపంచమంతా ఇంతేనా? వేరు వేరు సమూహాల అనుభవాలు అనేక వైపుల నుండి ఈ ప్రశ్నలు అడుగుతున్నాయి.

ఇందులో మహిళల అనుభవాలేమిటి? ఒక స్త్రీ వ్యక్తీకరణలో సమాజం ఎలా పలుకుతుంది? "ప్రేమపూర్వకమైన కౌగిలిలో ఓదార్పును వెతికే ప్రయత్నం చేసిన నా కన్నీళ్ళని నేనారోజు చంపుకుందాం అనుకున్నాను". "నువ్వు ఇంటిలోంచి బ్కెట పడ్డావు. తోటలో విచ్ఛిన్నమై పడున్న చిన్నచిన్న బొమ్మల శవాలను కనుగొంటావు." ఇలా ప్రేమ రాహిత్యంతో, హింసతో నిండిపోయిన ప్రపంచం దిగ్భ్రాంతిని గొలుపుతూ మరింత బీభత్సంగా పలుకుంది.

ప్రతి సమూహపు అనుభవం నుండి సమాజాన్ని సెన్సిటివిటీని, జ్ఞానాన్ని కలిగిస్తుంది.

ఈ కవిత్వమంతా సంకలనం చేయడం వెనక పనిచేసిందేమిటో సంపాదకురాలు చెప్పారు. స్త్రీల సాహిత్యం అనగానే పితృస్వామిక సమాజం వారికి ఆపాదించిన పాత్రల నుండే చూడడం ఇప్పటికీ ఉంది. ఒక మహిళ అనుభవంలో కుటుంబ హింస, ల్కెంగిక దాడి మాత్రమే ఉంటాయా? ఈ అనుభవాలు లేని మహిళలు ఉండరు కాని కుటుంబం, ల్కెంగికత దాటి ప్రపంచంలోని విషయాలన్నీ మగవాళ్లకు మాత్రమే సంబంధించినవి కావు కదా. అనేక రాజకీయ, సామాజిక, తాత్విక అంశాలపై స్త్రీలు రచనలు చేశారు. దాన్ని కొద్దిగా రుచి చూపడానికే ఈ ప్రయత్నం. అందుకు ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన కవిత్వాన్ని సృష్టించిన నాలుగైదు తరాల కవయిత్రులను ఒక్కచోటికి చేర్చడం చిన్న విషయం కాదు.

అసలు ఈ కవిత్వమంతా ఎలా రూపొంది ఉంటుంది? ఈ స్త్రీలంతా ఈ సమాజంలో తమను తాము వ్యక్తీకరించుకోవడానికి, ఒక సంభాషణ చేయడానికి వెనక ఎటువంటి ప్రయాణం చేసి ఉంటారు? నాలుగైదు తరాలు వెనక్కి పోతే, స్త్రీలకు లోకం తెలీనివ్వకుండా బంధించిన స్థితి నుండి ఈ ప్రయాణం మొదల్కె ఉంటుంది. సాహిత్యం సామాజిక పరిణామంలో భాగమే. పాత సమాజానికి, రూపొందుతున్న సమాజానికి మధ్య ఘర్షణ సాహిత్యంలో ప్రతిఫలిస్తుంది. మనుషుల భావోద్వేగాలు, ఊహాశక్తి, వివేకం కవిత్వమవుతుంది. అసలు ఏ వ్యక్తీకరణ అయినా తెలుసుకోవడం దగ్గర మొదలవుతుంది. తనను తాను తెలుసుకోవడం, లోకం గురించి తెలుసుకోవడం దగ్గర మొదలవుతుంది. స్త్రీలు తమ గురించి తాము ఆలోచించడమే అపచారం కదా. వ్యవస్థీకృత ఆంక్షలను దాటి బ్కెటికి రావడం ఒక గొప్ప సామాజిక పరిణామం. ఆ తొలి అడుగే ఒక మార్పును సూచిస్తుంది. ఏది వ్యక్తీకరించినా సరే, వ్యక్తీకరణే ఒక ప్రోగ్రెస్. పబ్లిక్ ల్కెఫ్‌కు దూరంగా చాలా దుర్మార్గంగా అంత మంది మనుషుల్ని అజ్ఞానంలో ఉంచింది కదా ఈ వ్యవస్థ. జ్కెలు కిటికీ నుండి బ్కెటికి తొంగి చూసిన ఖ్కెదీల్లా స్త్రీలు కూడా వంట గది నుండి, పడక గది నుండి బ్కెటికి చూసిన అనుభవం ఎటువంటి భావోద్వేగాలను పలికి ఉంటుంది? అది రాజకీయంగా రూపొందిన క్రమం ఏమిటి? మొదట వ్యక్తిగత అనుభవమే, ఒక అందమైన ఊహే ఒక ఆకాంక్షను పలుకుతుంది. ఈ వ్యక్తీకరణ స్పష్టమైన రూపం తీసుకున్నప్పుడు, సామూహిక స్వరం అయినప్పుడు అది రాజకీయ అంశంగా రూపొందుతుంది. సొంత జీవితం, వ్యక్తిత్వమే లేని స్త్రీలు, వ్యక్తిగతమంతా రాజకీయమే అని తేల్చి చెప్పగలిగారు. ఒక నాలుగు తరాల స్త్రీల వ్యక్తీకరణలో కవిత్వం రాజకీయంగా రూపొందిన తీరు గమనించగలిగితే ఆసక్తికరంగా ఉంటుంది.






ఎంతగా చూడగలిగితే మన మనసంత విశాలం అవుతుంది. ఇలా చూసినప్పుడు మహిళల కవిత్వమూ ఒక ప్రత్యేకమైన అనుభూతిని,

కిష్వర్ నహీద్ వంటివారు సూటిగా, వాడిగా దాన్నెట్లా కవిత్వంలో పలికించారో ఈ పుస్తకంలో చూడొచ్చు. నా ముక్కు మీద దర్జాగా వచ్చి కూచునే ఈగ నేను బంధించబడి ఉన్న చోట స్వతంత్రురాలు... నువ్వు నాకు ఈగకున్నంత స్వతంత్రాన్ని కూడా ఎక్కడ ఇవ్వగలవు అన్నారీమె.

"మీ బతుకుల్లోని చీకటిని తరిమి వెలుగును నింపడానికి... చదువుకోవడానికి లేవండి... ఐక్యం కండి" అన్న సావిత్రీబాయి ఫూలే నుండి రోహిత్ వేముల జ్ఞాపకంలో "వాన్ని వాడి పేరుతో పిలవడానికి ధ్కెర్యం చూపే మేము మా గుండె ధ్కెర్యం పొడి, తేమ రెండింటినీ తినే అగ్ని అవుతుంది... శిథిలమైన గోడ గడ్డి నది రాయి వారి స్వంత వంకరతనం నుండి చలికాలపు చెట్లు విముక్తి చేస్తాయి... ఎర్రటి మూలాలు మమ్మల్ని వెలిగిస్తున్నాయి, అల్లరి నాలుకలు ముందుతున్నాయి" అని రాసిన మీనా అలెగ్జాండర్ కాలం నాటికి సాంద్రమైన భావాలు ఎటువంటి రాజకీయ రూపం తీసుకున్నాయో చూడొచ్చు. కవిత్వం అంటే భావోద్వేగాల వెల్లువ కదా. ఈ వెల్లువ ఎంత ఉధృతమవుతున్నదో గమనించవచ్చు.

కాలాన్ని దాటి నిలిచి ఉండే కవితలు కూడా ఇందులో ఉన్నాయి. నా ఆత్మవిశ్వాసం నిన్ను భయపెడుతుంది అని రాసిన మాయా ఏంజిలో కవిత అన్ని కాలాల ధిక్కారాలకు ప్రతీక. నా బరితెగింపు నిన్ను బాధిస్తుందా... నువ్వెందుకు అంధకారంలో ఉన్నట్టు అంటుందీమె. రాబోయే పరిణామాలను పట్టుకొని రాసిన కవిత్వం నిలిచి ఉంటుంది.

జాతి వివక్ష మీద నల్లజాతి స్త్రీ భావాల తీవ్రత, గాఢత బహుశా పురుషులు రాసిన కవితల్లో ఉండవేమో. అట్లాగే యుద్ధం గురించి యుద్ధరంగంలో ప్రత్యక్షంగా ఉన్న పురుషుల అనుభవం, ఆ యుద్ధం సమాజం లోపల చేసే అనేక విధాల విధ్వంసం నుండి స్త్రీలకు కలిగే అనుభవం భిన్నమైనవి.

అనార్ అనే కవయిత్రి యుద్ధ కవిత్వం ఇలా మొదలుపెడుతుంది:

"ప్రతి నెల క్రమం తప్పకుండా రక్తం చూడటం అలవాటు చేసుకున్నప్పటికీ..."

అక్కడి నుండి అనేక పొరల్లో హింస, భీభత్సం గురించి చెప్తుంది. "అత్యాచారానికి గుర్కెన మహిళ రక్తం.. తేమ రంగులో ఉన్న ఆమె జీవితంలో అది జిగటగాబీ హత్యగావించబడ్డ చిన్నారి మృతదేహం నుండి నిశ్శబ్దంగా, అమాయకంగా ఏమీ ఎరగనట్టు కారుతున్న రక్తంబీ ప్రతీకారపు రక్తం వాసన, వేటాడే రక్తం దుర్వాసన విచిత్రమైన వీధుల్లో గడ్డకడుతుంది, సమాధి గోడలపై పారుతుంది... చెరగని మరణజాడలుగా, అవి నన్ను అమాంతం వెంబడిస్తాయి." ఒళ్లు జలదరించక మానదు. యుద్ధం పాఠకుల అనుభవంలోకి తీసుకొచ్చిందామె.

వ్యక్తిగత అనుభవం సాహిత్యంగా మారడం, అది సామూహికమవ్వడం వెనక ఒక రాజకీయ పరిణామం ఉంటుంది. సమూహాల ఆకాంక్షలు ఎలుగెత్తే రాజకీయ ఉద్యమం, ఎప్పుడూ సాహిత్యాన్ని తీర్చిదిద్దే దినుసు. తక్షణ ప్రతిస్పందనగా కవిత్వం ఒక గాఢమైన అనుభూతిని మోసుకొస్తుంది. ఈ సంకలనంలో వివిధ అంశాల కింద క్రోడీకరించిన కవితలు ఆయా సమాజిక చలనాలను ప్రతిఫలిస్తాయి. అయితే వ్యక్తిగత అనుభూతి మాత్రమే సాహిత్యమవుతుందా? లేదా ఏద్కెనా వ్యక్తిగత అనుభవంలో ఉన్నదే గొప్ప సాహిత్యమవుతుందా? ఎవరి గురించి వాళ్లు రాసుకోవడం, ముఖ్యంగా నిరాదరణకు, వివక్షకు, అణచివేతకు గుర్కెన సమూహాలు తమను తాము వ్యక్తీకరించుకోవడం, ఒక ఉనికిని, ధిక్కారాన్ని ప్రకటించడం నిస్సందేహంగా చాలా గొప్ప విషయం. అయితే వ్యక్తిగత అనుభవాలన్నీ సమాజంలో భాగమే. మనిషి తనను తాను తెలుసుకుంటూ, సమాజంలో తాను ఏమిటో తెలుసుకోవడం ఒక ముందడుగు. తర్వాత ఎన్నో ప్రాపంచిక విషయాలు మనిషి ఎరుకలోకి వస్తాయి. ప్రత్యక్షంగానో పరోక్షంగానో కనిపిస్తున్న వాటి వెనక వాటిని నడిపించే శక్తులేమిటో అర్థం చేసుకునే క్రమంలో కవిత్వంలో అంతర్లీనంగా ఒక తాత్వికత పలుకుతూ ఉంటుంది. సామాజిక సంఘర్షణ జీవితానుభవంలో, జీవన సంఘర్షణలో ప్రతిఫలింపజేస్తే అది మంచి సాహిత్యమవుతుంది. సుదూర ప్రపంచంలో మనుషులు పడుతున్న యాతన మన హృదయ సంస్పందనగా ఎలా మారుతుంది? అట్టడుగున అందరం మానవులమే అన్నట్టు మానిషి బుద్ధికి ఉండే ప్రాథమిక లక్షణమది. ఆ వివేకాన్ని తట్టి లేపే పని కళాసాహిత్యాలు బాగా చేస్తాయి. ఈ పుస్తకంలో అటువంటి కవిత్వం ఉందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ముఖ్యంగా సామాజిక కార్యకర్తలుగా ఒక ప్రగతిశీల మార్పును కోరుకునే మహిళలు రాసిన కవిత్వం లోత్కెన తాత్వికతతో వ్యక్తమయింది.

ఇట్లా వివిధ అంశం మీద స్త్రీల కవిత్వ స్పందనను ఎంతో శ్రమకోర్చి ఇందులో రికార్డు చేశారు దియా విఘ్నేష్. ప్రతి సామాజిక సంచలనం స్త్రీల అనుభవం నుండి చూడగలిగే అవకాశం ఈ పుస్తకం కల్పిస్తుంది. దళిత, ముస్లిం, ఆదివాసీ, నల్లజాతి స్త్రీ, దేవదాసీ, ట్రాన్స్‌జెండర్ (మొత్తంగా ఎల్‌జిబిటిక్యు) సమూహాలకు ప్రాతినిధ్యం వహించిన స్త్రీల కవిత్వం వేరువేరు సమాజాల్లో, వేరువేరు భాషల్లో వెలువడినవి. వీటిని అనువదించడం మరో సాహసం.

అనువాదం అంటే కేవలం భాషను మార్చడం కానే కాదు. ఒక సమాజంలో, ఒక సాంస్కృతిలో వ్యక్తీకరించబడిన భావాలు వేరొక సమాజంలోకి అంతే ఉద్వేగభరితంగా తీసుకెళ్లగలగాలి. కవి కంఠస్వరం అదే రీతిన పలకాలి. ప్రతి సమాజానికి దానికే ప్రత్యేకమైన సాంస్కృతిక విశేషాలు ఉంటాయి. అనువాదకులు రెండు భాషా సమాజాల మధ్య సంధానకర్తగా వ్యవహరించాలి. మూల రచన వెనక గల చారిత్రక, సాంస్కృతిక మూలాలు తెలుసుకుంటేనే ఇది ఎంతో కొంత సాధ్యమవుతుంది. ఈ పుస్తకంలోకి ఎన్ని భాషల, ఎన్ని దేశాల కవిత్వం అనువాదమై వచ్చిందో చూస్తే, ఇదంతా ఒక్కరే చేశారా అని ఆశ్చర్యం వేస్తుంది. అందువల్ల ఈ సంకలనానికి అనివార్యమైన పరిమితులు కూడా ఏర్పడ్డాయి. చాలా చోట్ల ఒకే కంఠస్వరం పలికింది. వేరు వేరు కవయిత్రుల ఒరిజినల్ కంఠస్వరాలు పలకకపోతే ఇలా జరుగుతుంది. అలాగే వ్యంగ్యం వచ్చినంత నేర్పుగా ఆగ్రహం, భీభత్సం, దు:ఖం పలకలేదనిపిస్తుంది.

అంశాల వారిగా కవితల వర్గీకరణ ఉంది కాని, కాలక్రమం లేదు. మూల రచయిత్రుల పరిచయం కూడా ఉంటే పాఠకులకు మరింత ఆసక్తికరంగా, ఉపయుక్తంగా ఉండేది. అన్నిటి కన్నా పెద్ద లోటు ప్రేమ కవిత్వం, విప్లవ కవిత్వం లేకపోవడం. పాపులర్ వేదికల్లో ప్రేమ పురుష వ్యక్తీకరణగానే ఉంటున్నది. చాలా సార్లు అది స్త్రీల శరీర సౌందర్య వర్ణన చుట్టూతా ఉండిపోతుంది. అందువల్ల స్త్రీ ప్రేమ కవిత్వం ఉండాల్సింది. విప్లవ కవిత్వం బలమైన రాజకీయ వ్యక్తీకరణ. ఇది స్త్రీల వైపు నుండి అద్భుతంగా పలికింది. ఎందువల్లనో ఇది కూడా సంకలనంలోకి రాలేదు. ఈ పరిమితులెలా ఉన్నా ఇది ఒక అరుద్కెన అపురూపమైన సంకలనం. ఇటువంటి ప్రయత్నాలు మరెన్నో జరగాలి.

పి.వరలక్ష్మి

(వసంత మేఘం ఏప్రిల్ 15 సంచిక)

# మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను తరలించొద్దు

- వ్యవసాయ కళాశాలను స్వాగతిస్తున్నాం
- కోడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా ఏర్పాటు చేయాలి
- కెడిపి జేఏసీ కన్వీనర్ లక్ష్మి నారాయణ గుప్తా



**కొడంగల్, అక్టోబర్ 18 (జనం సాక్షి) :** కొడంగల్ మండలం అప్పాయిపల్లిలో ఏర్పాటు చేస్తామన్న మెడికల్ కళాశాల, పాత కోడంగల్ లో ఏర్పాటు చేస్తామన్న సమీకృత గురుకులాలను తరలించకుండా ఇక్కడే ఏర్పాటు చేయాలని వ్యవసాయ కళాశాలతో పాటు మరిన్ని విద్యాసంస్థలను తీసుకువచ్చి కోడంగల్ ను ఎడ్యుకేషన్ హబ్ గా ఏర్పాటు చేయాలని కెడిపి జేఏసీ కన్వీనర్ లక్ష్మి నారాయణ గుప్తా, గంటి సురేష్ కుమార్, ఎరన్‌పల్లి శ్రీనివాస్, రమేష్ బాబు లు అన్నారు, శనివారం కోడంగల్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కోడంగల్‌లో ఏర్పాటు చేస్తామన్న మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను లగచర్లకు తరలించకుండా కోడంగల్ లోనే కొనసాగించాలన్నారు, వ్యవసాయ కళాశాలను ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను కోడంగల్ లో ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారో అక్కడే ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలన్నారు, కొడంగల్ ప్రాంతం ఎనుక బాటకు గురైందని ఈ ప్రాంతంలో విద్య, వైద్యానికి నోచుకోకుండా అనేక సంవత్సరాలుగా వెనుకబాటుకు గురైందన్నారు, ఈ ప్రాంత ప్రజల ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రమేనని విద్య, వైద్యానికి సంపాదించిన డబ్బులు ఖర్చు చేసుకోవలసి వస్తుందని మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని చెప్పడంతో ఈ ప్రాంత ప్రజల ముఖాలలో చిరునవ్వులు వెదజల్లయని తరలిస్తున్నామని చెప్పడంతో ఈ ప్రాంత ప్రజలు మనోవేదనకు గురవుతున్నారన్నారు, ఈ ప్రాంతంలో మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలు ఏర్పాటు చేస్తామని చెప్పడంతో భవిష్యత్ తరాలు అభివృద్ధికి నోచుకుంటాయని ప్రజలు ఆశించరన్నారు, కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో రెండు జాతీయ రహదారులు ఉన్నాయని మెడికల్ కళాశాల ఏర్పాటు చేసేందుకు అప్పాయిపల్లి అనువైన ప్రాంతం అన్నారు, మెడికల్ కళాశాలకు అనుబంధంగా కోడంగల్ లో 220 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చివరి దశకు వచ్చిందన్నారు, రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల పై ఎందుకు స్పందించడం లేదన్నారు, వారం రోజులుగా కెడిపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్న ప్రజల మనోభావాలతో సంబంధం లేకుండా ఉండడం సరైనది కాదన్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రంగా స్పందించి మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాల పై స్పష్టత నివ్వాలన్నారు, మెడికల్ కళాశాల, సమీకృత గురుకులాలను తరలింపును విరమించుకోకపోతే కెడిపి జేఏసీ ఆధ్వర్యంలో నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నందారం రాజేందర్.కెడిపి జేఏసీ కో కన్వీనర్ వెంకట్ రామ్ రెడ్డి. నవాజ్. ఎస్ఎం గౌసన్. భీమ్ రాజు. రవి నాయక్. పవన్. మధు. చెవిటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్. కే.రామేశ్వర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 18 (జనం సాక్షి) :** స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న వైద్య సేవలు పేద ప్రజల పాలిట వరమని ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కే. రామేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ సర్కిల్ బాపునగర్ లోని ఆర్. ఎస్.కే ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి ఆసుపత్రి (సూరారం) నే తృత్వంలో పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు బిర్రు ఆంజనేయులు,ట్రపస గ్రేటర్ కుత్బుల్లాపూర్ అధ్యక్షులు వినోద్ జాదవ్,లయన్స్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లు గా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందిచారు.వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు విద్యార్థుల తో పాటు వారి తల్లి దండ్రులు 700 వైద్య పరీక్షలు చేయించు కున్నారు. అనంతరం వారికి మందులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ సలహాదారులు ఎస్.ఆర్. బాషా,వైష్ణవి గ్రూప్ ఆఫ్ చైర్మన్ చెప్యాల నర్సింహులు గౌడ్,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లీడ్ ఇండియా రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ అవార్డు పైలు ధనరాజ్ ఎంపిక




**మొయినాబాద్, అక్టోబర్ 18 (జనం సాక్షి) :** డాక్టర్ ఏ. పి . జె అబ్దుల్ కలాం పుట్టినరోజు సందర్భంగా లీడ్ ఇండియా ఫౌండంషన్ 8 వ రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పైలు ధనరాజ్ ఎంపిక కావడం ఎంతో గొప్ప విశేషం, మమతా స్కూల్ మొయినాబాద్ లో 20 సంవత్సరాల ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు, ఉపాధ్యాయులు మన జీవితాలను మనం ఊహించలేని విధంగా తీర్చిదిద్దుతారు ప్రతిరోజూ మన సామర్థ్యాన్ని ఎదగడానికి, నేర్చుకోవడానికి మరియు కనుగొనడంలో సహాయపడతారు, అందుకే వారికి కృతజ్ఞతలు చెప్పడం ముఖ్యం, “మంచి ఉపాధ్యాయులు కొవ్వొత్తి లాంటివారు ఇతరులకు దారి చూపుతారు, మీ అంకితభావం, కృషి మరియు దయకు ధన్యవాదాలు అన్నగారు మీరు ఇలాంటివి అవార్డులో ఎన్నో అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

# అప్పాయిపల్లిలోనే మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలి

- ర్యాలీ, రిలే నిరాహార దీక్ష చేపట్టిన గ్రామస్తులు



**కోడంగల్, అక్టోబర్ 18 (జనం సాక్షి) :** అప్పాయిపల్లిలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని చెప్పి ఏర్పాటు చేయకుండా ఇతర ప్రాంతాలకు తరలించడం సమంజసం కాదని కెడిపి జేఏసీ కో కన్వీనర్ లు ఎరన్ పల్లి శ్రీనివాస్, గంటి సురేష్ కుమార్, రమేష్ బాబు, బీఆర్ఎస్ నాయకులు కోట్ల మహిపాల్ లు డిమాండ్ చేశారు, కోడంగల్ మండలంలోని అప్పాయిపల్లి గ్రామంలో మెడికల్ కళాశాల తరలింపు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి, రిలే నిరాహార దీక్ష రెండవ రోజు కొనసాగించారు, ఈ రిలే నిరాహార దీక్షలకు బీఆర్ఎస్ నాయకులు కోట్ల మహిపాల్ మద్దతు తెలిపారు, ఈ కార్యక్రమానికి కెడిపి జెఎసి కోకన్వీనర్ ఎరన్ పల్లి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పాయి పల్లి లో ఏర్పాటు చేస్తామన్న కళాశాలను ఇతర ప్రాంతాలకు తరలించకుండా ఇక్కడ ఏర్పాటు చేయాలన్నారు, మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని రైతుల నుండి భూములు తీసుకొని ఇప్పుడు ఇతర ప్రాంతాలకు తరలించడం ఎంతవరకు సమంజసమన్నారు, తరతరాలుగా ఉన్న భూములను అభివృద్ధి జరుగుతుందని ఆశతో భూములను అప్పగిస్తే ఇప్పుడు ఎందుకు ఏర్పాటు చేయడం లేదో ప్రభుత్వం స్పష్టం చేయడం లేదన్నారు, మెడికల్ కళాశాల ఇతర ప్రాంతాలకు తరలించడం అన్యాయమన్నారు, కోడంగల్ ఎమ్మెల్యేగా గెలిచిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో ఈ ప్రాంతం పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని అనుకుంటే ఇస్తామన్న వాటిని ఇవ్వకుండా ఇతర ప్రాంతాలకు తరలించడం చూస్తుంటే ఈ ప్రాంతంపై చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు, మెడికల్ కళాశాలను ఇక్కడే ఏర్పాటు చేసే వరకు పోరాటం ఆగదని అన్నారు, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శివకుమార్ సింగ్. బొడ్రాయి వెంకటయ్య. ఉడిమేశ్వరం మధు. దత్తు సింగ్. సంగప్ప. మల్లప్ప. గోకుల్ సింగ్. వెంకటప్ప. రాములు గౌడ్. అమృతప్ప. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల అభిప్రాయం మేరకే కాంగ్రెస్ నాయకుల నియామకం

- ఏఐసీసీ అబ్జర్వర్ డా. అంజలి నింబాల్కర్



**ఉప్పల్, అక్టోబర్ 18 (జనం సాక్షి) :** కార్యకర్తల అభిప్రాయం మేరకే పార్టీ నాయకుల నియామకం జరుగుతుందని ఏఐసీసీ అబ్జర్వర్ డా.అంజలి నింబాల్కర్ పేర్కొన్నారు. పార్టీ అగ్రనేతలు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్‌గాంధీల ఆలోచన మేరకు ప్రజాస్వామ్య బద్ధంగా నాయకత్వ నియామకం జరుగుతుందన్నారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడి నియామకం కోసం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఉప్పల్‌లోని శ్రీరస్తు ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సమావేశానికి ఏఐసీసీ అబ్జర్వర్ డా. అంజలి నింబాల్కర్ విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని బూత్‌స్థాయి నుంచి పై వరకు అందరి అభిప్రాయాలకు తీసుకున్నారు.కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్, చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, ఎస్‌సి సెల్, ఓబిసి సెల్ నాయకులు ఉప్పల్ నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల మనసుల్లో విశ్వాసం వెలిగించడం లక్ష్యం

- కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**హయత్‌నగర్, అక్టోబర్ 18 (జనం సాక్షి) :** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని శివం హిల్స్, వీరన్న గుట్ట, కెవిఎన్ రెడ్డి నగర్ కాలనీలలో విద్యుత్ శాఖ అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి బస్తి బాట కార్యక్రమం లో భాగంగా స్వయంగా కాలనీ సంక్షేమ సంఘ సభ్యులతో కలిసి క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా వీధి వీధిన పర్యటించారు. ఈ సందర్భం గా కార్పొరేటర్ మాట్లాడుతూ మా డివిజన్ పరిధిలో గత నాలుగు, ఐదు నెలల క్రితం లో వోల్టేజ్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న వివిధ కాలనీ లలో మళ్లీ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు త్రీఫేస్ లైన్లు, అవసరమైన చోట నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయించడం జరిగింది అని అన్నారు. మా డివిజన్లో ప్రతి సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్న ఏ ఈ మిర్జావుద్దీన్ ఖాద్రీ వారి బృందాన్ని సన్మానించారు. బస్తీ బాట కార్యక్రమం ద్వారా డివిజన్ లో ఉన్న కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు ప్రమాదకరంగా ఉన్న జాయింట్ వైర్లు, రోడ్డుకు ఇబ్బందికరంగా ఉన్న స్తంభాలు షిఫ్టింగ్, పాత స్తంభాలు, కొత్త స్తంభాలు ఏర్పాటు, సింగిల్ ఫేస్‌తో లోవోల్టెజ్ సమస్య, విద్యుత్ కి సంబంధించిన ఇతర సమస్యలను ఏఈ, లైనమాన్, నా దృష్టికి తీసుకువస్తే తక్షణ సమస్య పరిష్కారం జరుగుతుందని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, జెఎన్‌ఎమ్, కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు, బీజేపీ నాయకులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరిలో అధిక పార్కింగ్ వసూళ్లు

- కారు పార్కింగ్‌కు లారీ పార్కింగ్ రసీదు
- నిర్లక్ష్య ధోరణిలో దేవదాయ శాఖ




**వికారాబాద్, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** వికారాబాద్ అనంతగిరి ఆలయం పార్కింగ్ లో శనివారం నాడు భక్తుల నుండి అధిక వసూల్లు చేశారని భక్తులు తెలిపారు, పార్కింగ్ నిర్వాహకులను పార్కింగ్ రుసుము ఎంత అని ప్రశ్నించగా సోమవారం నుండి శుక్రవారం వరకు ఒక రేటు వీకెండ్ శని ఆదివారాలలో అంతకు మించి అధిక రేట్లు తీసుకుంటామని జవాబు ఇచ్చారు, సాధారణంగా కారు పార్కింగ్ 20 రూపాయలు అయితే కారు పార్కింగ్ కు లారీ పార్కింగ్ రసీదు ఇచ్చి 30 రూపాయలు తీసుకున్నారని, ఇలా ద్విచక్ర వాహనాలకు కారు రసీదులు ఇవ్వడం జరిగింది ఇట్టి విషయాన్ని ఆలయ ఈఓ నరేందర్ కు ఫోన్ ద్వారా తెలుపగా తమకు తెలియదు అంటూ వివరాలు తెలుసుకుంటానని చెప్పి తప్పించుకున్నారు, అధిక పార్కింగ్ వసూళ్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన భక్తులు ఆలయ ఈఓ పార్కింగ్ నిర్వాహకులు కుమ్మక్కై అధిక వసూళ్లకు పాల్పడుతున్నారని, జిల్లాలో సంబంధిత అధికారులు ఎవరైనా ఉంటే ఇలాంటి వారి పైన చర్యలు తీసుకోవాలని ఆలయ ఉత్సవాలు జాతర సమయంలో కూడా ఆలయానికి వచ్చిన భక్తుల నుండి అందిన కాడికి వసూలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని హిందూ దేవాలయాల్లో దర్శనం చేసుకోవాలంటే హిందువులే భయపడేటటువంటి సంఘటనలు చూడడం బాధాకరమన్నారు, ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి పార్కింగ్ నిర్వాహకులపై చర్యలు తీసుకుంటారో లేక భక్తుల జేబుకు చిల్లు పెడుతూనే ఉంటారో చుద్దాం.

# సీపీఆర్ శిక్షణను సద్వినియోగం చేసుకుని ప్రాణాలను కాపాడాలి

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ బిప్రాణ రక్షణలో సిపిఆర్ ప్రాముఖ్యత పోలీస్ సిబ్బందికి అవగాహన




**నారాయణపేట జిల్లా బ్యూరో, అక్టోబర్ 18 (జనం సాక్షి) :** పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలతో ప్రత్యక్షంగా పనిచేస్తారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించడానికి ప్రాథమిక సిపిఆర్ పద్ధతులు తెలుసుకోవడం ఎంతో అవసరం అని శిక్షణను సద్వినియం చేసుకొని మరింత సమర్థవంతంగా గుండెపోటు బారిన పడిన వ్యక్తులను ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పోలీసులకు సూచించారు. శనివారం ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో లైఫ్ సేవర్ అసోసియేషన్ ఢిల్లీ వైద్య నిపుణులు డాక్టర్ రాకేష్ సిపిఆర్ చేయు విధానంపై ప్రాక్టికల్ గా జిల్లా పోలీసులకు అవగాహన కల్పించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిపిఆర్ అనేది అత్యవసర సమయంలో హాస్పిటల్ కి వెళ్ళే లోపు హార్ట్ ప్రాబ్లమ్ ఉన్న, ఊపిరి పీల్చుకోవడానికి ఇబ్బందిగా ఉన్న వారికి సిపిఆర్ ఎంతగానో ఉపయోగపడు తుందని తెలిపారు.సిపిఆర్ నేర్చుకోవడం పోలీసులకు చాలా ఉపయోగపడుతుందని, ఏప్పుడు ఎక్కడ ఏ విధంగా ఉపయోగపడుతుందో చెప్పలేమనీ అన్నారు. నిత్యం పోలీస్ అధికారులు సిబ్బంది విధులు నిర్వర్తిస్తుంటారని ఎక్కడైనా ఆపద వస్తే వెంటనే వెళ్ళేది పోలీసులు తర్వాత (108) డాక్టర్లని ప్రతి ఒక్కరు సిపిఆర్ నేర్చుకుంటే తప్పకుండా ఒక ప్రాణాన్ని కాపాడిన వాలం అవుతమని సూచించారు. నారాయణపేట జిల్లా లో హార్ట్ ఎటాక్ తో ప్రాణాలు పోకుండా చూడాలని, సిపిఆర్ ప్రతి ఒక్కరు నేర్చుకుని పక్కవారికి నేర్పించాలని సూచించారు. అనంతరం డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ సి పి ఆర్ అనేది ఛాతీ కుదింపు లతో కూడిన అత్యవసర ప్రక్రియ ,ఇది తరచుగా కృత్రిమ వెంటిలేషన్‌తో కలిపి లేదా నోటి నుండి నోటిని మాన్యు వల్‌గా చెక్కుచెదరకుండా మెదడు పనితీరును మాన్యు వల్‌గా కాపాడే ప్రయత్నంలో ఆకస్మిక రక్త ప్రసరణ, శ్వాసను పునరుద్ధరించడానికి తదుపరి చర్యలు తీసుకోబడుతుందనీ అందరికీ చూపించారు. శిక్షణ లో ఎవరైనా వ్యక్తి అపస్మారక స్థితిలో కింద పడిపోయి నప్పుడు అతనికి చాలామంది ఉద్యోగులకు సిపిఆర్ ఎలా చేయాలో అనే దానిపై బొమ్మల ద్వారా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో డి ఎం ఎచ్ ఓ జయ చంద్ర మోహన్, స్టాఫ్ విజయ్ కుమార్, ఆర్ ఐ నరసింహ, ఎస్సైలు నరేష్, పురుషోత్తం, శివ శంకర్ మద్దయ్య, శ్వేత, శిరీష జిల్లా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బంద్ ప్రశాంతం..

- డిపోలకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు
- స్తంభించిన జనజీవనం
- జాతీయ రహదారులపై బైఠాయించిన వివిధ పార్టీల నాయకులు
- ప్రైవేట్ వాహనాలు లేక ఇక్కట్లు పడ్డ ప్రజలు



**వికారాబాద్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 18 (జనం సాక్షి) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు తెలంగాణ బంద్ శనివారం నాడు ప్రశాంతంగా జరిగింది. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా బంద్ ప్రశాంతంగా జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లు సమాచారం లేదు. తెలంగాణ రాష్ట్ర బంద్ కు బిసి జేఏసీ పిలుపు మేరకు కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి వామపక్ష పార్టీలు మద్దతు పలికాయి. ఆయా పార్టీల నాయకులు తెలంగాణ బంద్ లో పాల్గొనడం వలన బంద్ విజయవంతం అయింది. బీసీ జేఎస్‌సి నాయకులు తెల్లవారుజాము నుంచి ఆర్టీసీ బస్సులు డిపోల ముందు బైఠాయించారు. దీంతో జిల్లావ్యాప్తంగా తిరగవలసిన ఆర్టీసీ బస్సులు డిపోలకు పరిమితమయ్యాయి. ఇదిలా ఉంటే కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీలతోపాటు వామపక్ష పార్టీలు బంద్‌లో పాల్గొని రోడ్లపై బైఠాయించడం నిరసన తెలియజేయడం వంటి కార్యక్రమాలు చేపట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తెలంగాణ బంద్ జరుగుతున్నట్లు ప్రజలకు పూర్తిస్థాయిలో తెలియని కారణంగా అనేకమంది ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి రోడ్లపైకి వచ్చారు. ఆర్టీసీ బస్సులు రాకపోవడంతో ప్రైవేట్ వాహనాలలో ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి ప్రయత్నం చేశారు. కానీ జాతీయ రహదారులతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోవడంతో ఊరి నుంచి గమ్యానికి చేరవలసిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా తెలంగాణ బంద్ కు మద్దతుగా వ్యాపార వాణిజ్య సంస్థలు మూతపడ్డాయి. ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలకు సెలవు ప్రకటించారు. మండల స్థాయి నుంచి జిల్లా వరకు వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసుకున్నారు. తెలంగాణ బంద్ లో అధికార పార్టీ ఎమ్మెల్యేలు కాల యాదయ్య మనోహర్ రెడ్డి రామ్మోహన్ రెడ్డి లు పాల్గొన్నారు. వీరితోపాటు మండల జిల్లా స్థాయి వరకు వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు సమన్యాయం కావాలంటే కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ బిల్లును ఆమోదించాలని కోరారు. రిజర్వేషన్లు 50 శాతానికి మించోద్దని హైకోర్టు సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిన నేపథ్యంలో రాష్ట్రపతి దగ్గర పెండింగ్లో ఉన్న బిల్లుపై న్యాయ నిపుణులు చర్చించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. 42 శాతం బీసీలకు బిల్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వివిధ పార్టీల నాయకులు నిరసనలు వ్యక్తం చేసి రాష్ట్ర బంద్ కు పిలుపునివ్వడం వల్ల బంద్ జరుగుతున్న సమయంలో బీసీలకు మద్దతుగా బిజెపి నాయకులు బందులో పాల్గొనడం విశేషం...

## దీపావళి పండుగ వేళ విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలి



**బొంరాస్‌పేట, అక్టోబర్ 18 (జనం సాక్షి) :** మండల పరిధిలోని ఏర్పుమల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో దీపావళి సందర్భంగా ముందస్తుగా శనివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కే.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ అనుకూలమైన పద్ధతిలో పండుగా జరుపుకోవాలని పేర్కొన్నారు.విద్యార్థులు బాణాసంచాకి దూరంగా ఉండాలని, తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు ప్రశాంత్ మాట్లాడుతూ దీపావళి సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.జ్యోతి టీచర్ మాట్లాడుతూ కాలిన గాయాలకు తీసుకోవాల్సిన ప్రథమ చికిత్స గురించి వివరించారు.విద్యార్థులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు.ఉపాధ్యాయుడు సర్దార్ మాట్లాడుతూ దీపావళి ఆవశ్యకతను, పండగ చరిత్రను విద్యార్థులకు వివరించారు.

### నీటితో వెలిగే దీపాలు పంపిణీ

ఎకో ఫ్రెండ్లీ నీటితో నడిచే దీపాలను హెచ్ఎం కే.వెంకటరెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులందరికీ సుమారు 100 దీపాలను అందించారు.ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తగా పండుగ జరుపుకోవాలని ఆయన అన్నారు.

# బీసీ రిజర్వేషన్‌పై బీజేపీ స్పందించకపోతే ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు

- బీజేపీ ద్వంద వైఖరి విడ్డూరం
- రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి బ్యూరో, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** 42 శాతం బీసీ రిజర్వేషన్ పై భారతీయ జనతా పార్టీ స్పందించకపోతే ప్రజా క్షేత్రంలో పరాభవం తప్పదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ, రాష్ట్రంలో ఓ లాగా కేంద్రంలో మరో లాగా వ్యవహరించడం తగదని, రాష్ట్రంలో ఉన్న బిజెపి నాయకులు 42 శాతం బీసీ రిజర్వేషన్ కు మద్దతు తెలుపుతూ కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ 42 శాతం రిజర్వేషన్లు అడ్డుకోవడం, డబల్ ఇంజన్ సర్కార్ దొంద వైఖరి ఇట్టే అర్థమవుతుందని, ఇప్పటికైనా ఈ ద్వంద వైఖరిని విడనాడి 42శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదింప చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి డిమాండ్ చేశారు.తెలంగాణలో బీసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ పార్టీ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించడంతో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ఆధ్వర్యంలో చేపట్టిన బంధు కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారూ.ఈ సందర్భంగా వారు వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి భారీ బైక్ ర్యాలీ చేపట్టారు.క్యాంపు కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా యూకో బ్యాంక్ చౌరస్తా, గాంధీ చౌక్, డాక్టర్ బాలకష్టయ్య చౌరస్తా, శంకర్ గంజ్, ఇందిరా వివేకానంద చౌరస్తా పాలిటెక్నిక్ కొత్త బస్టాండ్ పొట్టి శ్రీరాములు చౌరస్తా రామాలయం వరకు,బైకు ర్యాలీని కొనసాగించి, ఆర్టీసీ డిపో మీదుగా రాజీవ్ చౌరస్తా కు చేరుకున్నారు. ఈ సందర్భంగా రాజీవ్ చౌరస్తాలో మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగ సవరణతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న ఉద్దేశంతో, ఆనాడు రాహుల్ గాంధీ కన్యాకుమారి టూ కాశ్మీర్ వరకు చేపట్టిన పాదయాత్రలో, ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని గుర్తు చేశారు.అన్ని కులాలు అన్ని మతాలకు న్యాయం జరిగేలా న్యాయబద్ధంగా, రాజ్యాంగం, కల్పించిన హక్కులతో తెలంగాణలో ఇంటింటా సర్వే నిర్వహించిన, బీసీ సర్వే ఆధారంగా 56% జనాభా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న ఉద్దేశంతో అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో క్యాబినెట్ ఆమోదం పొంది గవర్నర్, రాష్ట్రపతి ఆమోదాలకు పంపించారని తెలిపారు. అయితే ఇక్కడ రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన గవర్నర్, రాష్ట్రపతి అధికార పార్టీకి మద్దతుగా నిలిచి 42 శాతం రిజర్వేషన్ బీసీ బిల్లును పెండింగ్లో పెట్టి కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగ సవరణ తోనే నేడు నరేంద్ర మోడీ బీసీ ప్రధానమంత్రిగా కొనసాగుతున్నారన్న విషయం మరవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.56% జనాభా ఉన్న బీసీ బిల్లుకు 42 శాతం రిజర్వేషన్తో అన్ని రాజకీయ పార్టీల మద్దతు తెలిపాయని, నరేంద్ర మోడీ బీసీ రిజర్వేషన్లపై స్పందించకపోతే ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్, పట్టణ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు, సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి



**మాగనూరు, అక్టోబర్ 18 (జనం సాక్షి) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల కేంద్రంలో బీసీ సంఘాల జేఏసీ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించి గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుంజనూర్ ఆంజనేయులు, సీనియర్ నాయకులు భరత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈ ఆనంద గౌడ్, రవీందర్ వాకిటి శ్రీనివాసులు, ఉజ్జల్లి కృష్ణయ్య, వర్కుర్ ఆంజనేయులు ,టిఆర్ఎస్ పార్టీ నాయకులు పోస్ట్ అశోక్ గౌడ్ వాకిటి రాజు బట్టి అశోక్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు ఈ ఆంజనేయులు గౌడ్, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి తిమ్మప్ప, నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు మంగలి అశోక్, రజక సంఘం నాయకులు బాలప్ప ,నవీన్, రైతు సంఘం మండల నాయకులు వాకిటి వెంకటయ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ సవరణ చేయాల్సిన వాళ్లే రోడ్లమీదికి రావడం విడ్డూరం

- జనాభాలో మేము ఎంతో,మాకు అంత రిజర్వేషన్ ఇవ్వాల్సిందే
- బస్ డిపో ముందు బైఠాయించిన బి.ఆర్.ఎస్ నాయకులు



**వనపర్తి బ్యూరో, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** రాజ్యాంగ సవరణ చేయాల్సిన బిజెపి, కాంగ్రెస్ వాళ్లే రోడ్లమీదికి రావడం విడ్డూరంగా ఉందని, జనాభాలో మేము ఎంతో,మాకు అంత రిజర్వేషన్ వాట ఇవ్వాల్సిందేనని బిఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేశారు. బి. సిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బి.సి సంఘాల ఆధ్వర్యములో చేపట్టిన బంద్ కు మద్దతు ఇస్తూ బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ లు బస్ డిపో ముందు బైఠాయించి, తమ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్ కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం బి. సిలకు 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.డిల్లీలో పోరాటం చేయాల్సిన కాంగ్రెస్ గల్లీలో డ్రామాలు ఆడుతుందని ఎద్దేవ చేశారు.దొంగే దొంగ అన్నట్లు చట్టసవరణ చేసి 9షెడ్యుల్ లో చేర్చాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బంద్ లో పాల్గొనడం విడ్డూరంగా ఉన్నదని అన్నారు. బీసిలకు రిజర్వేషన్లు కల్పించే విషయములో కాంగ్రెస్,బి.జె.పిల కపట నాటకం ప్రజలు చూస్తున్నారని తగిన సమయంలో వాళ్ళు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో గంధం పరంజ్యోతి, సూర్యవంశం గిరి, బండారు కృష్ణ, ప్రేమ్‌నాథ్ రెడ్డి, ఇమ్రాన్, బాగ్యరాజ్, జె.శ్రీనివాసులు, డాక్టర్ డ్యానియల్, ప్యాట తిరుపతయ్య, ముని కుమార్, నందిమల్ల సుబ్బు, మంద రాము తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ ప్రకటించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం

**చిలప్‌చేడ్, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు బీసీలను చిన్న చూపు చూస్తున్నాయి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బెస్త లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పాండరి హెచ్చరించారు.చిలప్ చేడ్ మండల కేంద్రంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర బంద్ సంపూర్ణంగా కొనసాగింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర బంద్ సంపూర్ణంగా కొనసాగింది.చిలప్ చేడ్ మండల నాయకులు పెద్ద సంఖ్యలో ఈ ధర్నాలో పాల్గొని ప్రధాన రోడ్లపై ఉన్న దుకాణాలను బంద్ బంద్ చేయించారు. బీసీలకు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బెస్త లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి బిజెపి పార్టీ మండల అధ్యక్షులు నగేష్ పార్టీలకు అతీతంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సహదేవ్ కు బీసీ రిజర్వేషన్ 42% కు పెంచాలని డిమాండ్ ను తెలియజేస్తూ తాసిల్దార్ కు మెమొరండం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బిసి బంద్ కార్యక్రమం విజయవంతమైందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఎప్పటి నుండో ప్రచారంలో ఉందని, కొందరు నాయకులు దీనిని కావాలనే నానబెట్టారని వెల్లడించారు. బీసీలను విస్మరిస్తే తగిన గుణపాఠం చెబుతామని ఘాటుగా విమర్శించారు. తక్షణమే బీసీ బిల్లు పార్లమెంట్లో ఆమోదం పొందేలా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్ర బీజేపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పై నర్సింలు బిసి సంఘాల నాయకులు ఆయా పార్టీలకు అతీతంగా పాల్గొన్నారు.



## దొంగతనం కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు రిమాండ్



**చేర్యాల, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** దొంగతనం కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు చేర్యాల సిఐ శ్రీను శనివారం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. చేర్యాల పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని ముస్త్యాల గ్రామానికి చెందిన తరిగొప్పుల నరసింహులు ఈ నెల 4న ఇంటికి తాళం వేసి వెళ్లగా రాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి బంగారం, వెండి వస్తువులు దొంగలించుకుని పోయినారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన చేర్యాల ఎస్ఐ నవీన్, కేసు పరిశోధనలో భాగంగా శుక్రవారం సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారులు, చేర్యాల ఎస్ఐ నవీన్ సిబ్బందితో కలిసి ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో ఇద్దరు యువకులు కెంచు శివశంకర్, సాల్లూరి సిద్ధి రాములు అనే ఇద్దరు యువకులు బైకుపై వస్తూ పోలీసులను చూసి పారిపోవాలని ప్రయత్నించగా వెంబడించి పట్టుకున్నారు. వారిని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి మూడున్నర తులాల బంగారు నెక్లెస్, 25 తులాల వెండి పట్టీలు, కేటీఎం బైక్, 2 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి నిందితులను జ్యుడీషియల్ రిమాండ్ కు తలరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్ఐ వేముల నవీన్, పోలీస్ సిబ్బంది, టాస్క్ ఫోర్స్ అధికారులు పాల్గొన్నారు.

# వామపక్షాల మద్దతుతో బీసీ ధర్నా విజయవంతం



**వనపర్తి బ్యూరో, అక్టోబర్ 18 (జనం సాక్షి) :** అక్టోబర్ 18న తెలంగాణ రాష్ట్ర బందులో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలో సిపిఎం, సిపిఐ,సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో దగ్గర బందు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బ్యాంకులు బందు చేయించడం, విద్యాసంస్థలు, షాపులు బందు చేయించడం జరిగింది. ఈ బంధు కార్యక్రమంలో బిసి సంఘాలు,కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ,బందులో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు గణేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు అరుణ్ కుమార్,సిపిఎం వనపర్తి పట్టణ కార్యదర్శి పరమేశ్వర చారి, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మి తదితరులు ప్రసంగిస్తూ బిసి రిజర్వేషన్లు 42% అమలు చేయాలని,ఈరోజు బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు వాహపక్షాలు మద్దతు గా కార్యక్రమం విజయవంతం కోసం కృషి చేయడం జరిగిందన్నారు. వనపర్తి పట్టణంలో ఆర్టీసీ డిపో పూర్తిగా బంధు జరిగింది. షాపుల యజమానులు స్వచ్ఛందంగా బంధు పాటించారు.కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కులగన న చేసి 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టి ఏకగ్రీవంగా ఆమోదం తీసుకొని కేంద్ర ప్రభుత్వానికి పంపి ఆరు నెలలైనా కేంద్ర ప్రభుత్వం ఆమోదించలేదని, రాష్ట్ర క్యాబినెట్ బీసీ రిజర్వేషన్ల కోసం ఆర్డినెన్స్ చేసి గవర్నర్ గారికి పంపగా ఢిల్లీకి పంపారని ఈ రెండు కూడా బిజెపి ప్రభుత్వం అట్టిపెట్టుకున్నదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అమలు కోసం జీవో నెంబర్ 9 తెచ్చి అమలుకు సిద్ధం కాగా కొంతమంది హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చారని,రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేయగా తిరస్కరించిందని కాబట్టి బీసీ రిజర్వేషన్లకు బిజెపి అడ్డుగా ఉందని అట్టి బిజెపి మళ్ళీ బందుకు మద్దతు ఇవ్వడం సిగ్గుచేటని విమర్శించారు. ద్వంద వైఖరితో బిజెపి వ్యవహరిస్తుందని ప్రజలు, బీసీలు అర్థం చేసుకొని సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా ఉన్న బిజెపిని బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రమేష్, చిన్న కురుమన్న,పృథ్వి నాదం,గోపాలకృష్ణ, ఎత్తం శివ, కుతుబ్,మహేష్,విష్ణు,చందు, రాజేష్, సిపిఎం నాయకులు డి కురుమయ్య, గంధం మదన్, బాలరాజు,వీరేందర్, పుల్లయ్య,మద్దిలేటి, ఉమా, సాయి లీల తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ ధర్నా

- విద్య, వ్యాపార వాణిజ్య సంస్థల బంద్



శివ్వంపేట, అక్టోబర్ 18 (జనంసాక్షి) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ పిలుపు మేరకు మండల పరిధిలోని అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రమైన శివ్వంపేటలో వ్యాపార వాణిజ్య, విద్యా సంస్థలను కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు మూసి వేయించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని మండల కేంద్రమైన శివ్వంపేటలో నర్సాపూర్ తూప్రాన్ ప్రధాన రహదారిపై కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు బీసీ సంఘం నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 % రిజర్వేషన్ ఇచ్చేవరకు పోరాటాలు, ఉద్యమాలు ఆపమని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు,మండల పార్టీ అధ్యక్షుడు రాజా రమణా గౌడ్, తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా కోఆప్షన్ మెంబర్ మన్సూర్, జంగం వెంకటేష్, వారాల గణేష్, లక్ష్మీ నరసయ్య, రాజీపేట వెంకటేష్, వంజరి కొండల్, పంబండ శేఖర్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, వీరస్వామి, కాంగ్రెస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు చెట్లపల్లి యాదగిరి, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ డ్రామాకు వ్యతిరేకంగా బీజేపీ నిరసన



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18 (జనం సాక్షి) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న డ్రామా ను నిరసిస్తూ బీజేపీ నాయకులు నారాయణపేట మండలం కోటకొండ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కేంచె శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ బీసీ కులగలన సరిగా చేయకుండా బీసీలలో ముస్లిమ లను కలిపి పూర్తి తప్పులతో ఎలాంటి చిత్త శుద్ధి లేకుండా అడ్డగోలుగా బిల్లును తయారు చేసి గవర్నర్‌కి పంపిందని విమర్శించారు.దాంతో న్యాయ స్థానాలతో చివాట్లు తింటూ.బీసీలను మోసం చేస్తుందని ధ్వజమెత్తారు.రాష్ట్ర ప్రభుత్వానికి బీసీల పై చిత్త శుద్ధి ఉంటే న్యాయప రమైన సమస్యలు లేని బిల్లును తయారు చేసి అందరి ఆమోదంతో ముందుకు వెళ్లాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొంగరి రాములు సాక ప్రవీణ్ వేపూరు రవి కావలి నర్సింలు సూర్తి సాయి ప్యాట నారాయణ సాకలి నవీన్ చెవుల సత్యయ్య బొక్కి సాయిలు వేపూరు నర్సిరెడ్డి ఈడ్గీ గోవర్ధన్ చుక్క జనార్ధన్ భోగం ఓంకార్ కావలి రాజు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వ్యాపార వాణిజ్య సంస్థలకు బీసీ జేఏసీ కృతజ్ఞతలు

- పోలీసులకు నాయకులకు మధ్య తోపులాట

**చేర్యాల, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపుతో చేర్యాల మండల బంద్ శనివారం విజయవంతం అయింది. బంద్ అనంతరం అంగడి బజార్ వద్ద రోడ్డుపై బైఠాయించారు. పోలీసులకు నాయకుల మధ్య తోపులాట జరిగింది. ఈ బందుకు కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్, సీపీఐ, ఫార్వర్డ్ బ్లాక్, బీసీ సంఘాలు, దళిత సంఘాలు సైతం మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమం తరహాలో ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బీసీ బిల్లులను ఆమోదించి రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు జీఓతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద హైకోర్టు స్టే విధించడంతో రిజర్వేషన్ అమలు స్థానిక సంస్థ ఎన్నికలు నిలిచిపోడానికి దీనికి ప్రధాన కారణం కేంద్రమేనని, ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రతినిత్యం వహిస్తున్న ఎనమిది మంది బిజెపి ఎంపీలు,ఇద్దరు కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లు కేంద్రానికి పంపించిన స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కి పంపించిన ఆమోదించకపోవడం వల్ల రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. బీసీలకు రావాల్సిన హక్కులన్నిటిని కేంద్రం ప్రభుత్వం కాలరాస్తుందని ధ్వజమెత్తారు. బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదో షెడ్యూల్లో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలం పరిమితిలోగా ఆమోదం లభించకపోతే నోటిఫై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు. రాష్ట్రం నుండి ప్రతినిత్యం వహిస్తున్న ఎంపీలు, కేంద్ర మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నము చేయకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, అఖిల పక్షాన్ని డిల్లీకి తీసుకువెళ్లి కేంద్రప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నించాలని తెలిపారు. బీసీ బిల్లు ఆమోదించేంతవరకు ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం, బీసీ సంఘాల నాయకులు బొమ్మగోని అంజయ్య గౌడ్, మంజె మల్లేశం, అందె అశోక్, ఆనంతుల మల్లేశం, బూరుగు సురేష్ గౌడ్, అడెపు చంద్రయ్య, దాసరి శ్రీకాంత్,అందె బీరయ్య, అందే నాని బాబు, చెట్కూరి కమలాకర్, చీపురు మల్లేష్ యాదవ్, మేక మల్లేశం,బోయిని శ్రీనివాస్, బండి శ్రీనివాస్ గౌడ్, శివగారి అంజయ్య, జక్కుల తిరుపతి, వడ్లకొండ సంజీవులు, శెవల్ల రాజయ్య,అంబటి అంజయ్య, అడెపు నరేందర్, కోల సాయిలు గౌడ్, నంగి కనకయ్య, ఎండి జహూరద్దీన్, చింతల మల్లేశం, సనవాల ప్రసాద్, కాశెట్టి పాండు, గద్దల మహేందర్, సుందరగిరి భాస్కర్, సుందరగిరి సత్యనారాయణ, జంగిలి యాదగిరి, పోలోజు రమేష్, అంబాల బుచ్చిరాములు, అవుషేర్ల కిషోర్,కుకట్ల బాలరాజు యాదవ్, నంగి మైసయ్య, అరిగే కనకయ్య, గర్నపల్లి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.





## రామప్ప దేవాలయాన్ని సందర్శించిన టాంజనియా దేశస్తులు

**ములుగు/వెంకటాపూర్, అక్టోబర్ 18 (జనం సాక్షి) :** వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయాన్ని శనివారం హైదరాబాదులోని ఎంసిహెచ్ఆర్డి లో ప్రొఫెసర్,కోర్స్ డైరెక్టర్ డాక్టర్ రావులపాటి మాధవి ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న టాంజనియా దేశానికి 30 మంది మిడ్ లెవెల్ సివిల్ సర్వెంట్ అధికారులు రామప్ప దేవాలయం ను సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టత, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు వారి వెంట ఎంసిహెచ్ఆర్డి, విసిట్ కోఆర్డినేటర్ నంద కిషోర్, రవి, సాయిక్రిష్ణ, దేవాదాయ, పురావస్తు, టూరిజం సిబ్బంది, టూరిజం పోలీస్ లు ఉన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

- **వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**




**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 18 (జనం సాక్షి):** ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ డిఎంహెచ్వోలతో జిల్లాలో వైద్య సేవల అందుబాటు, ప్రజారోగ్య పథకాల అమలు, మరియు ఆరోగ్య సదుపాయాల ప్రగతిపై కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔషధాల లభ్యత, వైద్యుల హాజరు, పరీక్షా పరికరాల వినియోగం, తల్లి-శిశు సంరక్షణ వంటి అంశాలపై నిరంతర మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఎన్‌సీడీ సర్వే నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. మాతా శిశు ఆరోగ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని, ఏఎన్సి రిజిస్ట్రేషన్ మూడు చెకప్ లు తేదీలుగా వారిగా చేయాలని అనవసరమైన సిజేరియన్ ఆపరేషన్ చేయకుండా గర్భిణీ స్త్రీలకు వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపినారు ప్రభుత్వ ప్రైవేటు డాక్టర్లు విధిగా సాధారణమైన ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలని కోరిరు. దీనికనుగుణంగా సంక్షేమ శాఖ సిబ్బందితో సమన్వయ పరుచుకోవాలని కోరారు. ఆసంక్రమిత వ్యాధుల వివరాలు ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో, ఆరోగ్య కేంద్రాలలో, ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రాలలోని సిబ్బంది తప్పనిసరిగా ఆన్లైన్ చేయాలని సూచించారు. ఆన్లైన్ చేయని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. టీబి భారత్ ముక్తి మూర్చ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అర్హత కలిగిన వారందరినీ స్క్రీనింగ్ చేసి వారికి పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు అందించాలని తెలిపారు. జిల్లాలో టీబి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి తగిన పోషక ఆహారము తీసుకోవడానికి అవగాహన కల్పించాలని అన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయసు కలిగిన బాలబాలికలందరికి వారి షెడ్యూల్ ప్రకారం ఇమ్మైజేషన్ 100శాతం ఇప్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు మలేరియా ఫైలేరియా డెంగ్యూ చికెన్ గునియా మెదడువాపు మొదలగు వ్యాధులను గుర్తించి తగిన చికిత్సలు అందించాలని, వ్యాధిగ్రస్తుల చుట్టుపక్కల వారిని స్క్రీనింగ్ చేసి వ్యాధి ప్రబలకుండా చూడాలని సూచించారు. జిల్లాలో నమోదైన కుష్టి వ్యాధి కేసులకు తగిన చికిత్సలు అందించి లెప్రసీ వ్యాధిగ్రస్తుల దగ్గరి ఇంటి వారిని స్క్రీనింగ్ ద్వారా పరీక్షలు చేసి వ్యాధులు విస్తరించకుండా చూడాలన్నారు. వైద్యాధికారులు విధిగా సమయపాలన పాటించి సిబ్బందిని ప్రోత్సహించి తగిన ఫలితాలు రాబట్టాలని కోరారు. ప్రోగ్రాం అధికారులు లక్ష్యాలను సాధించాలని అన్నారు. జిల్లాలో ఆరోగ్య కార్యక్రమాలు ప్రారంభించేముందు ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు కలెక్టర్ గారి ఆదేశాలను తప్పక పాటిస్తామని సిబ్బంది సమయపాలన పాటించి తగిన ఫలితాలు సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవీందర్, డాక్టర్ ఆచార్య, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ మోహన్ సింగ్, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి ఎడిటర్‌పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

- **నిర్మల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిరసన**



**నిర్మల్ బ్యూరో, అక్టోబర్18,(జనంసాక్షి)** కల్తీ మద్యానికి వ్యతిరేకంగా వార్తలు ప్రచురించిన సాక్షి ఎడిటర్ దనుంజయ్ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసులను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని కోరుతూ నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నిర్మల్ జిల్లా కేంద్రంలో మూతికి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శనలు చేశారు. ప్రెస్ క్లబ్ భవనం నుండి స్థానిక ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కార్యాలయ సూపరిండెంటుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పలువురు మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ నకిలీ మద్యంపై వార్తలు ప్రచురించిన సాక్షి ఏడిటర్ దనుంజయ్ రెడ్డి ని అకారణంగా అక్రమ కేసులు పెట్టి గత నాలుగు రోజులుగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సాక్షి మీడియా పై,ఎడిటర్ దనుంజయ్ రెడ్డి పై కుట్రలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తుంది .ఈచర్యలు మీడియా గొంతు నొక్కడమేనని అన్నారు. ఇప్పటికైనా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మీడియా పై పెట్టిన అక్రమ కేసులను బేషరతుగా ఎత్తివేయాలని, లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో మోకాళ్లపై నిలబడి బీసీ జర్నలిస్టుల నిరసన



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శనివారం బీసీ జర్నలిస్టులు మోకాళ్లపై నిలబడి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ బీసీ జేఏసీ రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన బందు పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో బీసీ జర్నలిస్టులు బీసీ జేఏసీ కి మద్దతు తెలుపుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుకు నిరసిస్తూ ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు సామల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దోబూచులాడుతున్నాయని, బీసీలను అయోమయానికి గురిచేస్తున్నాయని అన్నారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లలో తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేవరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు బీసీలందరూ ఏకం కావాలని చెప్పారు. వివిధ పార్టీలు, వివిధ సంఘాలలో ఉన్న బీసీ లందరూ బయటకు వచ్చి ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని, అందుకు బీసీ జర్నలిస్టుల మద్దతు కూడా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జర్నలిస్టులు ఎడ్ల సంతోష్, తడుక సుధాకర్, శేఖర్ నాని, పాలకుర్తి మధు, తోట శ్రీనివాస్, అడ్డగట్ల శ్రీనివాస్, జగన్, క్యాతం వెంకటేశ్వర్లు తో పాటు తోటి జర్నలిస్టులు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## స్వర్ణ వాగులో పడి వ్యక్తి మృతి

**సారంగాపూర్, అక్టోబర్ 18, (జనం సాక్షి) :** సారంగాపూర్ మండలం ప్యారామూర్ గ్రామానికి చెందిన పగుడపు భోజన్న (59) అనే వ్యక్తి స్వర్ణ వాగులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన విషాద ఘటన శనివారం చోటుచేసుకుంది. గత కొన్ని సంవత్సరాలుగా భోజన్న మతిస్థిమితం సరిగా లేక గ్రామంలో తిరుగుతూ ఉండేవాడు. ఇటీవల అతని అక్క అతన్ని బోరెగం గ్రామానికి తీసుకెళ్లి సంరక్షణలో ఉంచింది. అయితే నిన్న సాయంత్రం నుండి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. అనంతరం శనివారం ఉదయం స్వర్ణ వాగులో మృతదేహం కనిపించింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి, మృతదేహాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, పిల్లలు ఎవరూ లేరని పోలీసులు తెలిపారు.

## తెలంగాణ రైజింగ్ విజన్ - 2047 సర్వేలో భాగస్వాములు కావాలి

- **ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 18(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రాన్ని రానున్న రోజులలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ - 2047 అంశాలతో డాక్యుమెంటును రూపొందిస్తున్నదని, ఈ సర్వేలో ఉద్యోగులు, అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు పాల్గొనేలా సిటిజన్ సర్వే చేపట్టారని అన్నారు. అక్టోబర్ 10 వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో ఇప్పటికే ప్రజలు, ప్రవాస భారతీయులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సర్వేలో ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14వ తేదీన సర్క్యులర్ జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. ఈనెల 25 వ తేదీ వరకు కొనసాగే విజన్-2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడంతో పాటు ఈ సర్వే లింక్ ను, క్యూఆర్ కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించాలని, ఈ సర్వే గురించి విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ విజన్ - 2047 డాక్యుమెంటరీని రూపొందించడంలో ప్రతి రాష్ట్ర పౌరుడు భాగస్వామ్యమై సిటిజన్ సర్వేలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవాలని తెలిపారు. ఈ సర్వేలో పాల్గొనేందుకు **http//www.telangana.gov.in/telanganarising** అనే లింక్ ద్వారా పాల్గొనాలని సూచించారు.

## న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలికా సదనంలో దీపావళి




**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 19(జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయమూర్తి ఎస్. షాలిని శనివారం స్థానిక బాలికల వసతి గృహాన్ని (బాలసేవాసదన్) మరియు బాలుర వసతి గృహంను( చిల్డ్రన్ హోమ్) సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు సరైన సమయానికి ఆహారాన్ని అందించాలని, మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, తవి సూచనలు చేశారు. పిల్లలకు అందుతున్న సౌకర్యాలను గురించి వసతిగృహ సూపరింటెండెంట్ ధనలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. తనిఖీ అనంతరం న్యామూర్తి పిల్లలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా బాలికలు తాము దీపావళిపండుగ జరుపుకోవాలను కుంటున్నామనే కోరికను న్యాయమూర్తి ఎదుట వెలిబుచ్చగా స్పందించిన న్యాయమూర్తి వెంటనే తన సిబ్బంది ద్వారా బాలుర మరియు బాలికలకు వారివారి వసతి గృహాల్లో కాకర పువ్వత్తులు, భూ చక్రాలు, మతాబులను తెప్పించారు. అంతేకాకుండా న్యాయమూర్తి స్వయంగా బాలికలతో కలిసి వాటిని వెలిగించి వారితో సరదాగా కాసేపు గడిపారు. బాలికలకు స్వీట్లు చాక్లెట్లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా న్యాయ మూర్తి దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ కాకరవత్తులను భూ చక్రాలను కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ప్రజల పట్ల మర్యాదతో వ్యవహరించాలి

- **మహబూబాబాద్ జిల్లా ఎస్పీ రామ్ నాథ్ కేకన్**



**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 19(జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కెకన్ కేసముద్రం సర్కిల్, కేసముద్రం పోలీస్ స్టేషన్ మరియు ఇనుగుర్తి పోలీస్ స్టేషన్‌లను సందర్శిం చారు. ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన ఈ పోలీస్ స్టేషన్‌లలో ఎస్పీ పలు విభాగాలను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. సిబ్బంది విధుల నిర్వహణ, రికార్డుల నిర్వహణ, భౌతిక వసతులు మరియు ప్రజలతో సంబంధాలపై ఎస్పీ సమీక్ష చేశారు. విధుల్లో నిజాయితీ, క్రమశిక్షణ, ప్రజల పట్ల మర్యాదతో వ్యవహరించాలని, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రజలను కలసి పోలీస్ సేవల పట్ల వారి అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ, చట్టసువ్యవస్థ కాపాడడంలో ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భనలో డిఎస్పీ తిరుపతి రావు, కేసముద్రం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, కేసముద్రం ఎస్ఐ క్రాంతికిరణ్, ఇనుగుర్తు ఎస్.ఐ కరుణాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాణసంచా దుకాణదారులు ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పాటించాలి

- **వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**
- **బల్దియా ఉన్నతాధికారులతో ఫైర్ సేఫ్టీ నిబంధనలపై సమావేశం**



**వరంగల్ ఎంజీఎం, అక్టోబర్ 18(జనంసాక్షి):** నగరం లో బాణాసంచా విక్రయదారులు ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పాటించాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బాణాసంచా దుకాణ దారులు పాటించాల్సిన విధి విధానాలు, ఫైర్ సేఫ్టీ తదితర అంశాల పై శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ దీపావళి పండుగను నగర ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ప్రధానం గా బాణసంచా కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పండగ సందర్భంగా బాణసంచా దుకాణదారులకు అనుమతులు మంజూరు క్రమం లో సూచించిన జాగ్రత్తలు తూ చా తప్పకుండా పాటిస్తూ విక్రయాలు జరిపేలా చూడాలని మేయర్ అధికారులకు సూచించారు. బాణాసంచా విక్రయ దుకాణాల వద్ద అగ్ని మాపక భద్రతా చర్యలు తప్పనిసరి అని, నగర వ్యాప్తం గా వరంగల్ లో 3 ప్రాంతాల్లో హన్మకొండ పరిధి లో. 6 దుకాణాలకు మాత్రమే అనుమతులు ఉన్నాయని అక్కడ మాత్రమే టపాసులు కొనుగోలు చేయాలని పండుగ వేళ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, ప్రజల భద్రతే మా మొదటి కర్తవ్యం అని అందుకే టపాకాయల దుకాణాలను కేవలం అనుమతించిన ప్రాంతాల్లోనే ఏర్పాటు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని ప్రతి టపాసుల దుకాణం వద్ద అగ్నిమాపక పరికరాలు, సురక్షిత ప్రాంతాలు,ఎమర్జెన్సీ ఎగ్జిట్ మార్గాలు ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని ప్రజల భాగస్వామ్యంతో, నగర ప్రజలు సురక్షితంగా దీపావళి వేడుకలు జరుపుకునేలా జీ డబ్ల్యూ ఎంసీ అన్ని విభాగాల సమన్వయంతో చర్యలు తీసుకుంటుందని పరిశుభ్రత, భద్రత, ప్రజల అవగాహన దీపావళి విజయవంతం కావడానికి మూడు ప్రధాన అంశాలు అని మేయర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, ప్రసన్న రాణి, ఎం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాడిచర్ల హెచ్‌పీ పెట్రోలు బంకులో ఘరానా మోసం

- **వినియోగదారులకు కుచ్చు టోపి**
- **విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం : జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి**






**మల్హర్, అక్టోబర్ 18(జనం సాక్షి) :** తాడిచర్లలోని హెచ్‌పి పెట్రోలు బంకులో ఘరాన మోసం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే శనివారం ఉదయం మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన లింగంపల్లి నర్సింగరావు తన ద్విచక్ర వాహనంలో రూ 640 రూపాయల పెట్రోలు కొట్టించుకునేందుకు ముందుగానే బంక్ సిబ్బందికి డబ్బులు చెల్లించగా బంకు సిబ్బంది పెట్రోల్ గన్ ను ట్యాపరింగ్ చేస్తు డైరెక్ట్ రూ 170 నుండి రీడింగ్ మీటర్ డిసి ప్లే అవటం తో వినియోగదారుడు గమనించి నిలదీయగా పెట్రోల్ బాంక్ సిబ్బంది నిర్లక్ష్యం గా సమాధానం చెప్పాడు. దీనితో అగ్రహించిన వినియోదారుడు సిబ్బంది తో వాగ్వివాదానికి దిగారు. ఇదే వినియోగ దారుడు గత వారం రోజుల క్రితం తన ట్రాక్టర్లో రూ 2000 రూపాయల డీజిల్ కొట్టించుకోగా తక్కువ డీజీల్ తో మోసపో యినట్లు గమనించి అప్రమత్తంగా వ్యవహరించడంతో ఈ ఘరాన మోసం బట్టబయలు అయినట్లు వినియోగదారుడు పేర్కొంటున్నాడు. ఈ విషయం పై బంక్ సిబ్బందితో వాగ్వివాదానికి దిగడంతో వినియోగదారునికి బంక్ యజమాని ఫోన్ చేసి పొరపాటు జరిగింది నీ డబ్బులు నీకు తిరిగి చెల్లిస్తామని బుకాయించినట్లు తెలిసిం ది. అక్కడే ఉన్న మిగత వినియోగదారులు సైతం పెట్రోలు నాణ్యత లేదంటూ పెట్రోలు నాణ్యత పరిక్షించే ఫిల్టర్ పేపర్ ను అడుగగా ఫిల్టర్ పేపర్ లేదు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండంటూ దబాయించడం కొసమెరుపు. దీంతో వినియోగదారులు బంక్ లో కనీస సౌకర్యాలు లేకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నిబంధనలు పాటించడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఇదే హెచ్ పి పెట్రోలు బంకులో గతంలో ఓ వినియోగదారుడు బాటిల్ లో పెట్రోలు కొట్టించుకోగా పెట్రోలు కు బదులు నీళ్లు కలిసిన పెట్రోలు రావడం గతంలో పెద్ద ఎత్తున ఆరోపణలు వ్యక్తం అయ్యాయి. ఈ విషయం పై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిని ఫోన్లో సంప్రదించగా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తూతూ మంత్రంగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటారో లేక నిబంధనలు పాటించకుండా వినియోగదారులకు కుచ్చు టోపి పెడుతున్న నిర్వాకం పై కఠిన చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
19 అక్టోబర్ 2025

# రోగుల పట్ల సేవా భావాన్ని కలిగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, అక్టోబర్ 18 (జనం సాక్షి) : వైద్య వృత్తి పవిత్రమైనదని, రోగుల పట్ల సేవా భావాన్ని వైద్యులు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో శనివారం నిర్వహించిన 2025 సంవత్సరపు వైట్ కోట్ సెర్మనిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వైద్య కళాశాలలో సీటు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. 3 సంవత్సరాల క్రితం వైద్య కళాశాలను ఖమ్మం జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు వైద్యుల పట్ల అపార నమ్మకంతో తమ రోగాలకు చికిత్స చేయించుకునేందుకు వస్తారని, ప్రతి ఒక్కరూ వైద్యులను దైవ స్వరూపంగా చూస్తారని కలెక్టర్ తెలిపారు. ఇటీవల కాలంలో తమ కుటుంబంలోని ఒక సభ్యులకు కీలకమైన సర్జరీ నిమ్స్ ఆసుపత్రిలో విజయవంతంగా జరిగిందని, వైద్యులు లేకుండా మనకు ప్రియమైన వారి ప్రాణాలు కాపాడటం కష్టం అవుతుందని అన్నారు. వైద్య వృత్తి ఎన్నుకున్న విద్యార్థులు అకాడమిక్స్ లో పట్టు సాధించడంతో పాటు మానవ శ్రేయస్సు కోసం ప్రయత్నించాలని, మన దగ్గర వచ్చే రోగులకు పేద, ధనిక భేదం లేకుండా వారికి చికిత్స అందించాలని అన్నారు. కోయంబత్తూర్ కు చెందిన అరవింద్ అనే ఆప్తమాలజిస్ట్ తన కెరీయర్ లో వేల మందికి చికిత్స అందించి కంటి చూపు కాపాడారని, అదే విధంగా ఇక్కడ ఉన్న వైద్యులు కూడా సేవా భావంతో ఉండాలని అన్నారు. వైద్య కోర్సులో ప్రాక్టికల్ పరిజ్ఞానం కోసం క్షేత్రస్థాయిలో పి.హెచ్.సిలలో పని చేస్తున్నప్పుడు మన దగ్గరికి రోగులు వస్తున్నారని దృక్పథంతో పని చేయాలని అన్నారు. విద్యార్థులు రీసెర్చ్ పై దృష్టి సారించాలని, ఫీల్డ్ విజిట్ లో మనకు స్థానికంగా అధికంగా కనిపించే వ్యాధులు, దానికి గల కారణాలను పరిశీలించి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఆలోచనలు సైతం చేయాలని కలెక్టర్ సూచించారు. అతుల్ ఘవాండే అనే రచయిత రాసిన చెక్ లిస్ట్ మేనిఫెస్టో అనే పుస్తకం విద్యార్థులు చదవాలని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్న ఒత్తిడిని తట్టుకుంటూ మన విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు చెక్ లిస్ట్ ఎలా తయారు చేసుకోవాలి వంటి అంశాలు క్షుణ్ణంగా ఆ పుస్తకంలో పొందుపర్చారని అన్నారు. ప్రజలకు మన పట్ల ఉన్న నమ్మకాన్ని ఎప్పుడూ నిలబెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. వైద్యులు నైతిక విలువలను తప్పనిసరిగా పాటించాలని, రోగులు మనతో చెప్పే అంశాలను అనవసరంగా ఇతరులకు తెలియజేయరాదని అన్నారు. మనం చేస్తున్న వృత్తి పట్ల మనకు సంపూర్ణ పట్టు సాధిస్తే మనకు వృత్తి పట్ల అభిరుచి పెరుగుతుందని అన్నారు. వైద్యులు ఎప్పటి కప్పుడు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని అన్నారు. 5 సంవత్సరాల ఎంబిబిఎస్ కోర్సు సమయంలో చదువు పట్ల శ్రద్ధ పెట్టాలని, తల్లిదండ్రుల ఆశలను పిల్లలు నెరవేర్చాలని, ప్రతి ఒక్కరూ మంచి వైద్యులుగా ఎదిగి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని అన్నారు. రాబోయే సోమవారం వెలుగులు నింపే దీపావళి పండుగను మనం జరుపు కుంటామని, అనారోగ్యం అనే చీకటితో నిండిన మనిషి జీవితంలో దీపావళి పండుగ లాగా వైద్యులు కూడా వెలుగులు నింపుతారని కలెక్టర్ పేర్కొన్నారు. వైద్యులు తమ ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ పెట్టాలని, ఒత్తిడి తగ్గించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులకు కలెక్టర్ వైట్ కోట్లు అందజేశారు. విద్యార్థులచే వైద్య వృత్తి నిబద్ధతతో నిర్వర్తిస్తామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. శంకర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, డా. రాజేశ్వర రావు, వైస్ ప్రిన్సిపాల్ లు డా. సరిత, డా. సృజన, డా. వేణు, డా. కిరణ్ కుమార్, డా. రాంప్రసాద్, వైద్య కళాశాల ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ పట్టణ అభివృద్ధికి సమగ్ర మాస్టర్ ప్లాన్ తయారు చేయాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




సూర్యాపేట ప్రతినిధి, అక్టోబర్ 18 (జనంసాక్షి) : అమృత్ 2.0 పథకానికి ఎంపికైన కోదాడ పట్టణానికి మాస్టర్ ప్లాన్ తయారు చేయడంలో భాగంగా శనివారం మొదటి స్టేక్ హోల్డర్ సమావేశంను కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమృత్ 2.0 పథకానికి ఎంపికైన కోదాడ పట్టణాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసుకునేందుకు మాస్టర్ ప్లాన్ అవసరమని అన్నారు. భవిష్యత్తులో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రోడ్డు, డ్రింకింగ్ వాటర్, ఎలక్ట్రిసిటీ, డ్రైనేజీ, ఇరిగేషన్, విద్య వ్యవస్థ కూడ అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. అర్బన్ డెవలప్మెంట్ ప్లాన్ సరిగా లేకపోతే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. పురపాలిక, ప్రజారోగ్య, రెవిన్యూ, నీటిపారుదల, పంచాయతీరాజ్, మార్కెటింగ్, రోడ్లు భవనాలు, అటవీ శాఖ పోలీస్, ఎలక్ట్రిసిటీ, విద్య,ఆర్టీసీ, ముఖ్య ప్రణాళిక, హౌజింగ్ ప్రతి శాఖ వారి శాఖకు సంబంధించిన ఖచ్చితమైన సమాచారాన్ని ప్రొఫార్మాలో పొందుపరచాలన్నారు. ఈ సమాచారాన్ని వచ్చే శనివారం నాటికి కోదాడ మున్సిపాలిటీ వారికి అందజేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, డిటిసిపి ప్రాజెక్ట్ డైరెక్టర్ అశ్విని, కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి, కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, సిపిఓ కిషన్, జిల్లా అటవీ శాఖ అధికారి సతీష్,ఇండస్ట్రీస్ అధికారి సీతారాం నాయక్, మున్సిపల్ డిఈ సాయిలక్ష్మి, టిపిఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ 42% జీఓను వెంటనే అమలు చేయాలి



పెన్‌పహాడ్, అక్టోబర్ 18 (జనం సాక్షి) : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేసి బీసీల కు న్యాయం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగంధర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీసీ బందును పురస్కరించుకొని పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు , వ్యాపార , దుకాణ సముదాయాలు మూసి వేశారు. బిసి రిజర్వేషన్ ఉద్యమానికి సహకరించాలని మండల వ్యాప్తంగా తిరిగి నినాదాలు చేశారు. అనంతరం హాస్పిటల్ ముందు విలేకరులతో మాట్లాడుతూ ఎన్నిక ల్లో హామీలు ఇచ్చిన ప్రకారం ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ 42% అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ అమలు చేయకపోతే బీసీల ఆగ్రహానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గురికాక తప్పదని హెచ్చరించారు. కోర్టు పరిధిలో ఉన్నదని తెలిసి కూడా అడ్డగోలు హామీలు ఇవ్వడం హాస్యాస్పదం అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మిరియాల వెంకటేశ్వర్లు, తూముల ఇంద్రసేనారావు, బిట్టు నాగేశ్వరరావు, కొండేటి సుధాకర్ , ఎగ్గడి మురళి, మీసాల లచ్చయ్య ,మీసాల లింగయ్య ,దాసరి శ్రీనివాస్, రనపంగు సైదులు యల్లంల జగన్, తోప్ సింగ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్యాధికారులు పనితీరు మెరుగుపరుచుకోవాలి

- పీహెచ్‌సీలలో ప్రసవాల సంఖ్య పెంచాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 18 (జనంసాక్షి) : ప్రభుత్వాసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ పనితీరు మెరుగు పరుచుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి జిల్లా వైద్యశాఖ అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి, ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీహెచ్ సీల వారీగా ప్రసవాలు, ఎన్ఆర్సీ రిపోర్ట్, ఆరోగ్య మహిళ, ఎన్ సీడీ రిపోర్ట్ , డెంగీ కేసులు, శుక్రవారం సభ, టీబీ కేసులు, వ్యాక్సినేషన్, ఓపీ, ఐపీ కేసుల వివరాలను వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంతమందికి స్క్రీనింగ్ నిర్వహించారు. హైపర్ టెన్షన్, దయాబెటిస్ కేసుల వివరాలు, ప్రైవేటు నుంచి ప్రభుత్వాసుపత్రులకు ఎంతమంది వచ్చారో తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో ఇమ్యునైజేషన్ పూర్తి కాకపోవడం, ప్రసవాల సంఖ్య తగ్గడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓపి, ఐపీ సేవలు పెంచితే ప్రసవాలు పెరుగుతాయని పేర్కొన్నారు. గర్భిణీగా నిర్ధారణ అయినప్పటి నుంచి అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తూ సాధారణ ప్రసవం జరిగేలా కౌన్సెలింగ్ చేయాలన్నారు. వారి రిజిస్ట్రేషన్లు, వైద్య పరీక్షలు, సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రతివారం ఆశాలు, ఏఎన్ఎంలు వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించి అన్ని వివరాల డేటా నమోదు చేయించాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. నిక్షయ్ పోర్టల్ లో టీబీ వ్యాధిగ్రస్తుల వివరాలను నమోదు చేయిస్తే ప్రభుత్వ సాయం అందుతుందని పేర్కొన్నారు.

### నోటీస్ బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రతి పీహెచ్సీలో జరిగిన ప్రసవాలు, వైద్యం పొందిన రోగుల సంఖ్యతో నోటీసు బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ఆరేళ్ల లోపు చిన్నారులకు దగ్గు మందు రాయవద్దని వైద్య అధికారులకు సూచించారు. అంతకుముందు మాతామరణాలపై సమీక్షనిర్వహించగా మెడికల్ ఆఫీసర్లు, ఐఎంఏ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డాక్టర్లు తప్పనిసరిగా ఎంసీపీ కార్డుపై, కేసు షీట్ పై సంతకాలు చేసి కేసు వివరాలు రాయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో వెంకటరమణ, పీఓ సనా, పీహెచ్ సీ వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ విజయవంతం



భువనగిరి, అక్టోబర్ 18 (జనం సాక్షి) : బీసీ రిజర్వేషన్లకు తెలంగా ఉన్న వర్గాలపై పోరాటం నిరంతరంగా చేయాల్సిన అవసరం ఉందని వివిధ పార్టీల బీసీ నాయకులు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బిసి సమన్వయకర్త మెరుగు మధు, మాటూరి అశోక్ ల ఆధ్వర్యంలో బిసి జేఏసీ బంద్ సందర్భంగా బిజెపి, కాంగ్రెస్,టిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం బీఎస్పీ దలిత సంఘాలు, మైనార్టీ సంఘాలు, బంద్‌లో పాల్గొని విజయవంతం చేశారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గొట్టిపాముల బాబురావు కార్యక్రమానికి హాజరైన ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బీసీలందరు సహకారంతో రిజర్వేషన్లు సాధించుకోవాల్సిన బాధ్యత మన సమాజం పైన ఉందని తెలిపారు. జిల్లా బిజెపి అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ న్యాయపరమైన చిక్కులు తెగితే బీసీ సమాజానికి రిజర్వేషన్లు అదే అవకాశం ఉందని చెప్పారు. సంక్షేమ శాఖ ఫైనాన్సు కమిషన్ కార్పొరేషన్ చైర్మన్ ఒంద్రు శోభారాణి మాట్లాడుతూ రిజర్వేషన్ సాధించేవరకు తీసుకురా ఐక్యంగా నిలవాలి అన్నారు. టిఆర్ఎస్ నాయకులు పెంట నరసింహ, అతికం లక్ష్మీనారాయణ గౌడ్, మాట్లాడుతూ కేంద్రం రాష్ట్రం లలో అధికార పార్టీ నాయకులకు బిసి రిజర్వేషన్ పై చిత్తశుద్ధి ఉండాలని అన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పనిచేస్తున్న వారందరినీ హెచ్చరించారు. కార్యక్రమంలో అబెద్ చిస్తి ,పోత్నక్ ప్రమోద్ కుమార్, సుర్వి శ్రీనివాస్ గౌడ్, దేవరకొండ నరసింహాచారి, బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాయ దశరథ, కూర వెంకటేష్, రత్నపురం బలరాం, ఏవి కిరణ్, %వంఘ్రుశ్రీఖ% అశోక్,ఎనబోయిన ఆంజనేయులు, బీసీ సంఘాల ప్రతినిధులు కొత్త నరసింహస్వామి, సభను కారు వెంకటేష్, చిక్క ప్రభాకర్, పద్మశాలి సంఘం చిక్క వెంకటేశం, కుమ్మరి సంఘం నాయకులు దరిపల్లి ప్రవీణ్ కుమార్, ఓడ్రంగి సంఘం చిన్నోజు నరేంద్ర చారి, స్వర్ణకార సంఘం ఇటికాలా దేవేంద్ర స్వామి, బీఎస్పీ బట్టు రామచంద్రయ్య, బండారు రవివర్ధన్, బెండ శ్రీకాంత్, ఆటో జాక్ నాయకులు గోపరాజు గణేష్, గొర్ల లక్ష్మణ్, శ్యామల శోభన్ బాబు, కొంచెం విజయ్, ఎమ్మార్పీఎస్ నాయకులు దేవేందర్, దుబ్బ రామకృష్ణ, మహేందర్, బిజెపి ఓబీసీ నాయకులు పట్నం కపిల్, మేడి కోటేష్, రమేష్ కోటి, పుట్ట రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ కుల గణనతో బీసీలకు న్యాయం చేసేందుకు కృషి



మిర్యాలగూడ, అక్టోబర్ 18 (జనం సాక్షి) : సంపూర్ణ కుల గణనతో బీసీలకు న్యాయం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)అన్నారు. శనివారం బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ ఫర్ జస్టిస్ కు మద్దతుగా భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ల పిలుపుమేరకు బిసి బంద్ కు పూర్తి మద్దతు ప్రకటించడం జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయాన్ని అందించాలని రాహుల్ గాంధీ లక్ష్య సాధనలో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలమైన సంకల్పంతో దేశంలోనే మొట్టమొదటిసారి సంపూర్ణ కుల గణన నిర్వహించి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అందించేందుకు ప్రత్యేక బిల్లును తీసుకురావడం జరిగిందన్నారు. కానీ బిజెపి రెండు నాలుకల ధోరణి అవలంబిస్తుందని, గత 10 ఏళ్ళు తెలంగాణలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఈనాడు బీసీ ప్రయోజనాల గురించి మాట్లాడలేదని, ఇప్పుడు కొత్తగా వారిపై కపట ప్రేమను కురిపించడం హాస్యాస్పదమన్నారు. బీసీలకు సముచిత స్థానం కల్పించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుంటే, అనవసర కేసులతో బీసీలకు దక్కాల్సిన గౌరవాన్ని దక్కనియకుండా కొందరు ప్రయత్నిస్తున్నారని అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు దక్కేంతవరకు కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, ఆలగడప గిరిధర్, పోలగాని వెంకటేష్ గౌడ్, రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గోదాల జానకిరామ్ రెడ్డి, పాతూరి శరత్, రవి నాయక్, నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కోటా కోసం సబ్బండవర్గాల సమరభేరి

- మిర్యాలగూడ నియోజకవర్గంలో బంద్ సక్సెస్
- రాజకీయపార్టీలు,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



వేములపల్లి, అక్టోబర్ 18 అక్టోబర్ 18 (జనంసాక్షి) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు బీసీల ఐక్యతే విజయమార్గమని తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలనే డిమాండ్‌తో శనివారం జరిగిన బంద్ కు రాష్ట్ర వ్యాప్తంగా అనూహ్య స్పందన లభించింది. బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన బందు పిలుపుకు అధికార ప్రతిపక్ష పార్టీలు ప్రజాసంఘాలు కుల సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించడం చారిత్రాత్మక పరిణామం. యావత్ సమాజం బీసీలకు న్యాయం జరగాలనే ఆకాంక్షతో కదం కదం కలిపి కదిలింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ డిమాండ్ అక్షర సత్యం అయినప్పటికీ దానికన్నా ముందుగా బీసీలలో ఐక్యత రావాలని అదే ఉద్యమానికి అసలుమూలం కావాలని పలువురు బీసీనేతలు అభిప్రాయపడుతున్నారు. మిర్యాలగూడ మిర్యాలగూడ నియోజవర్గ కేంద్రంతోపాటు వేములపల్లి మాడ్గులపల్లి మండలాలలో శనివారం నిర్వహించిన బందు విజయవంతమైంది. బంద్ సందర్భంగా తెల్లవారుజాము 4 గంటల నుండి మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్ ముందు కూర్చుని బస్సులను బయటకు వెళ్లకుండా బస్టాండ్ ముందు బిసి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు రాస్తారోకో చేపట్టి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు వర్తక వాణిజ్య కేంద్రాలను మూసి వేయించారు. వేములపల్లి మాడ్గులపల్లి మండల కేంద్రాలలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు మూసి వేయించి అద్దంకి నార్కట్ పల్లి రహదారిపై రాస్తా రోకో చేపట్టారు. బంధు కార్యక్రమంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జీ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సూచన మేరకు బిఆర్ఎస్ నాయకులుఅన్నబి మోజు నాగార్జునచారి,జెర్రిపోతుల రాములుగౌడ్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, కట్టా మల్లేష్ గౌడ్, మగ్దూం పాషా,ఇలియాస్, తిరుమలగిరివజ్రం,ఐలవెంకన్న, భీమ్లానాయక్ ,దుర్గాప్రసాద్, బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా నాయకులు వేములపల్లి మాజీ సర్పంచ్ నాగవెల్లి మధు పిఏసిఎస్ చైర్మన్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి తాజా మాజీ సర్పంచ్ చిర్రా మల్లయ్య యాదవ్ మాజీ ఎంపిటిసి గంజి శ్రీనివాస్ తదితరులు బంద్ ఫర్ జస్టిస్, కార్యక్రమంలో పాల్గొన్నారు. మాడ్గులపల్లి వేములపల్లి మండల కేంద్రాలలో తెలంగాణలో బీసీ లకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బిసి సంఘాల చేపట్టిన తెలంగాణ బందు కు బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి భూపతి నరేష్ గౌడ్ ,తాజా మాజీ జెడ్పీటీసీ పులెంల సైదులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మునుగోటి యాదయ్య భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకులు జేరిపోతుల రాములు గౌడ్ బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఉరిబండి శ్రీనివాస్ యాదవ్ బీసీ సంఘం జిల్లా నాయకులు ఎరుకల వెంకన్న బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పుల్లెంల ఏడుకొండలు, బీసీ సంఘం మహిళా అధ్యక్షురాలు చిత్తలూరి నాగ మణి ,సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ సీపీఎం మండల నాయకులు దేవిరెడ్డి అశోక్ రెడ్డి, పుల్లెంల శ్రీకర్,పతాని శ్రీను, మునగాల నారాయణ రెడ్డి,వెంకటాచారి, ఎలిజాలరమేష్, సంపత్, లింగస్వామి తదితరులు మద్దతు ప్రకటించి బంద్ లో పాల్గొ న్నారు. ఈ సందర్భంగాపలువురుమాట్లాడుతూస్వాతంత్ర్యం నాటి నుంచి నేటి వరకు బీసీలకు అడుగ డుగునా అన్యాయమే జరుగుతుందన్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాల్సి ఉండగా కేంద్రప్రభుత్వం రిజర్వేషన్లు కల్పించకుండా కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్రప్రభుత్వం అసెంబ్లీ లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిల్లు పాస్ చేసి 6 నెలలు గడుస్తున్నా గవర్నర్ కాలయాపన చేయడం,హైకోర్టు స్టే విధించి పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని తెలిపిందన్నారు. ఇదిముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వం పన్నిన కుట్ర లో భాగమేనని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని పలువురు డిమాండ్ చేశారు.

## నేరస్తులకు త్వరగా శిక్షలు పడేలా కృషి చేయాలి

- ఎస్పీ కె.నరసింహ




సూర్యాపేట ప్రతినిధి, అక్టోబర్ 18 (జనంసాక్షి) : జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ ల నుండి కోర్టు విధుల పర్యవేక్షణ కోసం పని చేస్తున్న కోర్టు డ్యూటీ పోలీసు సిబ్బందికి శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కోర్టు విధుల నిర్వహణకు సంబంధించి సలహాలు, సూచనలు అందించారు. పనిలో నాణ్యత, పారదర్శకత ఉండాలని అన్నారు. పెండింగ్ ఉండకుండా పని చేయాలన్నారు. కోర్టు వారెంట్, సమన్లు సకాలంలో అందజేయాలని పేర్కొన్నారు. సిబ్బంది కోర్టులలో సమన్వయంగా, సమయపాలనతో పనిచేయాలని చెప్పారు. ఎప్పటికప్పుడు కేసుల స్థితిగతులను రికార్డులలో, అంతర్జాలంలో నమోదు చేసుకోవాలని సూచించారు. బాధితులను, సాక్షులను, నిందితులను సకాలంలో కోర్టులకు ప్రవేశపెట్టి కేసులు పరిష్కారమయ్యేలా పని చేయాలని సూచించారు. కేసుల్లో త్వరితగతిన నేరస్తులకు శిక్షలు అమలు అయితేనే క్షేత్రస్థాయిలో నేరాలను అదుపు చేయవచ్చని అన్నారు. ఒక లక్ష్యంతో పని చేయాలని,కోర్టు అధికారులతో ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి రవి, ఇన్స్పెక్టర్ హరిబాబు, కోర్టు డ్యూటీ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దీపావళి ఇన్సూరెన్స్ రూ.5 లకే..

**న్యూఢిల్లీ:**దీపావళి అంటే ఆనందాల వేడుక. కానీ విషాదానికీ అవకాశం ఉన్న పండుగ. ఏటా దీపావళికి దేశవ్యాప్తంగా ఆసుపత్రులు బాణసంచా కారణమైన ప్రమాదాలతో అధిక భారం ఎదుర్కొంటున్నాయి.ముఖ్యంగా కాలిన గాయాలు, కంటి గాయాలు, మంటలు మొదలైనవి.2024లో ఒక్క ఢిల్లీలోనే అగ్నిమాపక కాల్స్ 53 శాతం పెరిగాయి. బెంగళూరు, లక్నో, చండీగఢ్ లాంటి ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి. చాలా కేసుల్లో పిల్లలు, బాణాసంచా కాల్చడం చూస్తున్నవారికి కూడా ప్రమాదాలు సంభవించాయి.దీన్ని దృష్టిలో ఉంచుకొని, 'కవర్ ష్యూర్' అనే ఇన్సూర్టెక్ సంస్థ కేవలం రూ.5కే ఫైర్‌క్రాకర్ ఇన్సూరెన్ ప్లాన్‌ను ప్రారంభించింది. బాణసంచా సంబంధిత ప్రమాదాల నుంచి రక్షణను అందించడమే లక్ష్యంగా దీన్ని రూపొందించారు.

**ఎందుకు అవసరమంటే..**

భారతదేశంలో ప్రతి సంవత్సరం 1,000కి పైగా దీపావళి ప్రమాదాలు నమోదవుతున్నాయి. ఈ సందర్భాల్లో చికిత్స ఖర్చు రూ.25,000 నుంచి రూ.1 లక్ష వరకు ఉంటోంది. చాలా మందికి సాంప్రదాయ ఆరోగ్య బీమా లేదు. దీంతో చిన్న ప్రమాదాలూ ఆర్థికంగా పెద్ద భారం కావచ్చుఈ ప్లాన్ ప్రామాణిక ఆరోగ్య/టర్మ్ పాలసీలను భర్తీ చేయదగినది కాదు కానీ వాటితో పాటు ముఖ్యంగా పండుగల కాలంలో అదనపు రక్షణగా పనిచేస్తుంది. బీమా తీసుకోండి.. దీపావళిని శుభంగా, సురక్షితంగా జరుపుకోండి.

ప్లాన్ ముఖ్యాంశాలు:అకాల మరణానికి కవరేజీ: రూ.50,000 వరకు
కాలిన గాయాలకు కవరేజీ: రూ.10,000 వరకు
10 రోజుల పరిమిత కాల కవరేజీ (కొనుగోలు చేసిన తర్వాతి రోజు నుంచి)
డిజిటల్ యాక్టివేషన్– ఎటువంటి డాక్యుమెంటేషన్ లేకుండా, వెంటనే యాక్టివ్ కవర్ ష్యూర్ యాప్/వెబ్‌సైట్ ద్వారా తక్షణ కొనుగోలు

# ఆకాశం నుంచి అధఃపాతాళంలోకి..

లక్షల కోట్ల వ్యాపార సామ్రాజ్యం కుప్పకూలింది.. ఏం జరిగిందంటే.. పచ్చనోటు మనిషి జీవితంలో ఎంతో ప్రభావం చూపుతుంది. డబ్బుపై ఆశ కడు పెదరికంలో ఉన్న వ్యక్తిని సైతం రాజును చేయగలదు. ఆ ఆశ కొద్దిగా మితిమీరితే అదే డబ్బు తన ఆర్థిక సామ్రాజ్యాన్ని కుప్పకూలుస్తుంది.ఒకప్పుడు ప్రముఖ పారిశ్రామికవేత్తగా ఉన్న బీఆర్ శెట్టి జీవితంలోనూ సరిగ్గా ఇదే జరిగింది. ఆ ఆశే తన రూ.87,936 కోట్ల(అంచనా) విలువైన వ్యాపారాన్ని కేవలం రూ.74కే అమ్ముకునేలా చేసింది. అసలు అంత విలువైన కంపెనీని ఎందుకు ఇంత తక్కువకు అమ్ముకోవాల్సి వచ్చిందో తెలుసుకుందాం.

**న్యూఢిల్లీ:**బి.ఆర్.శెట్టిగా ప్రసిద్ధి చెందిన బావగుతు రఘురామ్ శెట్టి 1942 ఆగస్టు 1న కర్ణాటకలోని ఉడిపిలో తుళు మాట్లాడే బంట్ కుటుంబంలో జన్మించారు. ఇతని పూర్వీకుల మాతృభాష తుళు, కానీ తాను కర్ణాటకలో పుట్టడంతో కన్నడ మీడియం పాఠశాలలో చదివారు. మణిపాల్‌లో ఫార్మాస్యూటికల్ విద్యను పూర్తి చేశారు. ఉడిపి మునిసిపల్ కౌన్సిల్ వైస్ చైర్మన్‌గా కూడా కొన్ని రోజులు పనిచేశారు. చంద్రకుమారి శెట్టిని వివాహం చేసుకున్న ఆయనకు నలుగురు పిల్లలు ఉన్నారు.

**స్టాక్ ఎక్స్ఛేంజీలో..**

శెట్టి 31 ఏళ్ల వయసులో ఇతర ఖర్చులుపోను జేబులో కేవలం రూ.665తో యూఏఈలోని దుబాయ్‌కు కుటుంబంతో సహా వలస వెళ్లారు. అక్కడే 1975లో యూఏఈ మొదటి ప్రైవేట్ ఆరోగ్య సంరక్షణ కేంద్రం న్యూ మెడికల్ సెంటర్ హెల్త్ (ఎన్ఎంసీ)ను స్థాపించారు. తన భార్య అందులో ఏకైక వైద్యురాలిగా సేవలందించేది. ఒకే క్లినిక్‌తో ప్రారంభమైన ఎన్ఎంసీ తక్కువ కాలంలోనే పెద్ద ఆరోగ్య సంరక్షణ సంస్థగా ఎదిగింది. బహుళ దేశాల్లో ఏటా మిలియన్ల మంది రోగులకు సేవలు అందించేది. ఇది యూఏఈలో అతిపెద్ద ప్రైవేట్ హెల్త్‌కేర్ ప్రొవైడర్‌గా ప్రసిద్ధి చెందింది. గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జీసీసీ) నుంచి లండన్ స్టాక్ ఎక్స్ఛేంజీలో లిస్ట్ అయిన మొదటి ఆరోగ్య సంరక్షణ సంస్థగా ఎన్ఎంసీ అప్పట్లో చరిత్ర సృష్టించింది.

వ్యాపారాల జాబితా..

శెట్టి కేవలం ఆ సంస్థను స్థాపించడంతోనే ఆగిపోకుండా తన వ్యాపారాన్ని విస్తరించాలనుకున్నారు. దాంతో ఇతర వెంచర్లు ఆరోగ్య సంరక్షణకు అతీతంగా విస్తరించాయి. అతను నియోఫార్మా అనే ఫార్మాస్యూటికల్ మాన్యుఫ్యాక్చరింగ్



కంపెనీని, ఫినాబ్లర్ అనే ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థను స్థాపించారు. తన వ్యాపార పోర్ట్ఫోలియోలో రిటైల్, అడ్వర్టైజింగ్, హాస్పిటాలిటీలో పెట్టుబడులు ఉన్నాయి. దుబాయ్‌లో ఐకానిక్ కట్టడంగా ఉన్న బుర్జ్ ఖలీఫాలో ఫ్లాట్లు కొనుగోలు చేశారు. సొంతంగా ప్రైవేట్ విమానం కూడా ఉండేది. 2019 నాటికి శెట్టి భారతదేశంలో అత్యంత ధనవంతుల జాబితాలో 42వ స్థానంలో నిలిచారు. తన మొత్తం ఆస్తుల విలువ రూ.18,000 కోట్లుగా ఉండేది.

అనధికార నగదు లావాదేవీలు

2019లో ఎన్ఎంసీపై ఆర్థిక అవకతవకల ఆరోపణలు వెల్లువెత్తడంతో కీలక మలుపు చోటుచేసుకుంది. యూకేకు చెందిన ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ సంస్థ మడ్డీ వాటర్స్ ఎన్ఎంసీ హెల్త్ అనధికారికంగా తన నగదు ప్రవాహాన్ని పెంచిందని, రుణాన్ని తక్కువ చేసి చూపిందని ఆరోపించింది. ఈ వాదనలు ఎన్ఎంసీ స్టాక్ ధరలు తీవ్రంగా క్షీణించేందుకు కారణమయ్యాయి. పెట్టుబడిదారుల విశ్వాసాన్ని ఈ వ్యవహారం దెబ్బతీసింది. ఆ తర్వాత జరిపిన దర్యాప్తులో కంపెనీ ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్లలో గణనీయమైన అవకతవకలు జరిగినట్లు తేలింది. శెట్టి నిబంధనల దుర్వినియోగం, మోసం ఆరోపణలు ఎదుర్కొన్నారు. దాంతో 2020 ప్రారంభంలో ఎన్ఎం సీను ఎక్స్ఛేంజీ బోర్డు నుంచి తొలగించారు. నేరారోప ణలు రాకముందు ఎన్ఎంసీ కంపెనీ విలువ సుమారు రూ.87,936 కోట్లుగా ఉండేది. ఈ సంస్థను బలవం తంగా అక్కడి నిబంధనల మేరకు అడ్మినిస్ట్రేషన్ పరిధి లోకి తీసుకొచ్చి చివరకు కేవలం రూ.74కే విక్రయించారు.

**ఇతర కంపెనీలపై ప్రభావం**

ఈ పతనం శెట్టికి చెందిన ఇతర వెంచర్లపై తీవ్ర ప్రభావం చూపింది. ఫినాబ్లర్ కంపెనీలో కూడా ఇలాంటి ఆరోపణలు, ఆర్థిక ఇబ్బందులున్నట్లు కొన్ని రిపోర్ట్‌లు వెలువడ్డాయి. ఇది అతని ప్రతిష్టను మరింత దిగజార్చింది. ఈ పరిణామాల దృష్ట్యా యూఏఈ సెంట్రల్ బ్యాంక్ శెట్టి ఖాతాలను స్తంభింపజేసింది. అతనిపై అనేక అధికార పరిధుల్లో చట్టపరమైన చర్యలు ప్రారంభించింది.

పడిపోయిన ఆస్తుల విలువ

బ్యాంకులు, ఇతర సంస్థలు ఇచ్చిన అప్పులు పెరుగుతుండడం, న్యాయపరమైన సవాళ్లతో శెట్టి ఆర్థిక సామ్రాజ్యం కుప్పకూలింది. అతని ఆస్తుల నికర విలువ పడిపోయింది. అతను దివాలా తీసినట్లు తన దగ్గరి వర్గాలు ప్రకటించాయి. అతని విలాసవంతమైన జీవనశైలి, ఆర్థిక దుర్వినియోగం అతని పతనానికి దోహదం చేశాయని నివేదికలు సూచిస్తున్నాయి.

## విపణి

### దీపావళి వేళ ఏరో ఎడిషన్ లాంచ్

**: స్పెషల్ కిట్ కూడా**

**న్యూఢిల్లీ:**టయోటా హైరైడర్.. స్పెషల్ ఎడిషన్‌ను లాంచ్ చేసింది. ఈ కొత్త కారు పేరు 'హైరైడర్ ఏరో ఎడిషన్' (రూ.10.94 లక్షలు). ఇది స్టాండర్డ్ హైరైడర్ కంటే రూ.31,999 ఎక్కువ ధరలో ప్రత్యేకమైన స్టైలింగ్ కిట్‌ను పొందుతుంది.కంపెనీ అందించే ఈ ప్రత్యేకమైన స్టైలింగ్ కిట్‌లో.. బంపర్‌కు మరింత దూకుడుగా ఉండే లుక్‌ని ఇచ్చే ఫ్రంట్ స్పాయిలర్, వెనుక భాగంలో స్పాయిలర్, హైరైడర్‌కు మొత్తం మీద స్పోర్టియర్ లుక్‌ని తెచ్చే సైడ్ స్కర్ట్‌లు వంటివి ఉన్నాయి. ఈ కిట్ కూడా పరిమిత సమయం మాత్రమే అందుబాటులో ఉంటుంది.హైరైడర్ ఏరో ఎడిషన్ తెలుపు, సిల్వర్, నలుపు, ఎరుపు అనే నాలుగు రంగులలో లభిస్తుంది. కాగా టయోటా హైరైడర్ మైల్డ్-హైబ్రిడ్ పెట్రోల్, స్ట్రాంగ్ హైబ్రిడ్ పెట్రోల్, సీఎన్జీ పవర్‌ట్రెయిన్‌తో అందుబాటులో ఉంది. ఇందులోని 1.5 లీటర్ మైల్డ్ హైబ్రిడ్ పెట్రోల్ ఇంజన్, 103 హార్స్ పవర్, 136 న్యూటన్ మీటర్ టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్ లేదా 6-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌తో లభిస్తుంది. స్ట్రాంగ్ హైబ్రిడ్ ఇంజన్ 116 హార్స్ పవర్ ప్రొడ్యూస్ చేస్తుంది.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.30 | ₹ 5.32 |

### బంగారం ధరలు (10 గ్రాములు) హైదరాబాద్

| 22 క్యారెట్లు | 24 క్యారెట్లు |
|---|---|
| ₹ 1,19,950 | ₹ 1,30,860 |

### వెండి ధరలు (కేజీ) హైదరాబాద్

₹ 1,90,000

# బాస్ అంటే ఇలా ఉండాలి

- ఉద్యోగులకు 51 కార్లు గిఫ్ట్

**న్యూఢిల్లీ:**దసరా, దీపావళి పండుగలు వచ్చాయంటే.. కొన్ని కంపెనీలు తమ ఉద్యోగులకు బోనస్‌లు ఇస్తాయి, మరికొన్ని ఊహకందని గిఫ్ట్స్ ఇచ్చి సంతోషపెడుతుంటాయి. ఇలాంటి కోవకు చెందిన కంపెనీలలో ఒకటి..'మిట్స్ నేచురా లిమిటెడ్' ఈ కంపెనీ బాస్ తన ఉద్యోగులు గత రెండేళ్లుగా కార్లను గిఫ్ట్‌గా ఇస్తున్నారు. ఇప్పుడు మూడోసారి కూడా ఇదే విధానం కొనసాగించారు. ఈసారి ఏకంగా 51 మందికి కార్లను గిఫ్ట్ ఇచ్చారు.ప్రముఖ ఔషదాల తయారీ సంస్థ.. మిట్స్ నేచురా లిమిటెడ్ కంపెనీ ఫౌండర్ ఎంకే భాటియా ఈ దీపావళికి.. తమ సంస్థలో పనిచేస్తూ ఉత్తమ పనితీరును కనపరిచిన 51 మంది ఉద్యోగులకు కార్లను గిఫ్ట్ ఇస్తూ.. వాటి తాళాలను తానే స్వయంగా అందజేసి.. ప్రతి ఒక్కరినీ అభినందించారు.ప్రతి సంవత్సరం ఇంత ఖరీదైన కార్లను ఎందుకు బహుమతిగా ఇస్తారని భాటియాను అడిగినప్పుడు.. నా ఉద్యోగులే నా ఫార్మాస్యూటికల్ కంపెనీలకు వెన్నెముక. వారి కృషి, నిజాయితీ, అంకితభావం మా విజయానికి పునాది. వారి ప్రయత్నాలను గుర్తించడం.. వారిని కూడా ఎదిగేలా చేయడం మా విధి అని ఆయన అన్నారు.కార్లను గిఫ్ట్ ఇవ్వడం అనేది ప్రదర్శించుకోవడానికి కాదు. జట్టులో స్ఫూర్తిని నింపడానికి, సంస్థను ఒక కుటుంబంలా ముందుకు తీసుకెళ్లడానికి అని ఆయన అన్నారు. టీమ్ లేదా ఉద్యోగులు సంతోషంగా ఉన్నప్పుడు.. కంపెనీ తప్పకుండా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. అయితే ఈ సారి బ్రాండ్ కార్లను గిఫ్ట్ ఇచ్చారు అనే విషయం అధికారికంగా వెలువడలేదు.



# అమెరికా అణ్వాయుధ సిబ్బందికి లేఆఫ్స్

## జాతీయ భద్రతకు పొంచిఉన్న ముప్పు



యూఎస్ ఫెడరల్ ప్రభుత్వం షట్ డౌన్ కొనసాగుతున్న నేపథ్యంలో అణ్వాయుధాల రూపకల్పన, వాటి నిర్వహణ, వాటిని భద్రపరచడానికి బాధ్యత వహించే కీలక ఏజెన్సీ అయిన నేషనల్ న్యూక్లియర్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్ సిబ్బందికి సామూహిక లేఆఫ్స్ తప్పవని అధికారులు చెబుతున్నారు.ప్రభుత్వ నిర్వహణకు నిధులు లేకపోవడంతో ఏజెన్సీ తన ఉద్యోగుల్లో అధికశాతం మందిని తాత్కాలికంగా తొలగించవలసి వస్తుంది. దీంతో అమెరికా జాతీయ భద్రతపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.హౌస్ ఆర్మ్డ్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్, రిపబ్లికన్ కాంగ్రెస్ సభ్యుడు మైక్ రోజర్స్ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ..'%చీచీూూ% వద్ద ఉన్న నిధులు త్వరలో అయిపోనున్నాయనే సమాచారం ఉంది. దీని కారణంగా ఏజెన్సీలోని ఉద్యోగుల్లో 80 శాతం మందిని తొలగించాల్సి ఉంటుంది' అని హెచ్చరించారు. యూఎస్ ఎనర్జీ సెక్రటరీ క్రిస్ రైట్ ఇటీవల ఓ సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎన్ఎన్ఎస్ఏపై షట్ డౌన్ ప్రభావాల గురించి మాట్లాడుతూ..'త్వరలో ఏజెన్సీలో పని చేస్తున్న సుమారు పదివేల మందికి లేఆఫ్స్ ఇస్తాం. మా జాతీయ భద్రతకు వారు కీలకమైన సిబ్బంది. కానీ పరిస్థితుల ప్రభావం వల్ల ఈ చర్యలు తప్పడం లేదు' అని తెలిపారు.



**జాతీయ భద్రతపై ఆందోళన?:**'ఏజెన్సీలో చాలామంది ఉద్యోగులు దేశానికి సంబంధిం చిన ముఖ్యమైన వ్యూహాత్మక ఆస్తిని నిర్వహిస్తున్నారు. అందులో భద్రత, అత్యవసర సిబ్బంది విధుల్లో ఉంటా రు. మేము ఇప్పటికే ఉన్న ఆయుధాగారాన్ని చెక్కుచె దరకుండా, సురక్షితంగా ఉంచబోతున్నాం. జాతీయ భద్రతపై ఎలాంటి ఆందోళన వద్దు' అని రైట్ స్పష్టం చేశారు.

# హెచ్1బీ ఫీజు పెంపుపై పిటిషన్

**వాషింగ్టన్:** విదేశీ వృత్తి నిపుణులకు అమెరికాలో ఉద్యోగాలు కల్పించేందుకు ఉద్దేశించిన హెచ్1బీ వీసా దరఖాస్తు ఫీజును లక్ష డాలర్ల (దాదాపు రూ.88 లక్షలు)కు పెంచటాన్ని సవాల్ చేస్తూ యూఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ కొలంబియాలోని ఒక జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.అమెరికా పార్లమెంటు (కాంగ్రెస్) చేసిన చట్టంలో ఏకపక్షంగా మార్పులు చేసే అధికారం దేశాధ్యక్షుడికి లేదని గురువారం దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొంది.ట్రంప్ ప్రభుత్వంతోపాటు హోమ్‌లాండ్ సెక్యూరిటీ, మంత్రులు క్రిష్టి ఎల్ నోయెమ్, మార్కో రుబియోలను ప్రతివాదులుగా చేర్చింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం పూర్తిగా అన్యాయం, తప్పుదోవ పట్టించే విధానం అని ఆరోపించింది. ఫీజు పెంపు వల్ల నైపుణ్యగల విదేశీ నిపుణులు అమెరికాలోకి రాలేరని, అప్పుడు దేశంలో పరిశోధనలు, పోటీతత్వం దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తంచేసింది.ట్రంప్ నిర్ణయం అమెరికా ప్రత్యర్థి దేశాలకు మేలు చేసేదిగా ఉందని యూఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నీల్ బ్రాడ్లీ విమర్శించారు. పార్లమెంటు అధికారాలను కాలరాసి, అధ్యక్షుడు ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవటం చెల్లదని స్పష్టంచేశారు. 3,600 ఉన్న హెచ్1బీ వీసా ఫీజును అధ్యక్షుడు ట్రంప్ గత నెల 19న ఒకేసారి లక్ష డాలర్లకు పెంచిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయం భారతీయ వృత్తినిపుణులపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఏటా దాదాపు 85,000 హెచ్1బీ వీసాలు జారీచేస్తుండగా, అందులో దాదాపు 70 శాతం భారతీయులే దక్కించుకుంటున్నారు.

# పాకిస్తాన్ సైన్యం అరాచకం..

## తాలిబన్ నేత సీరియస్ వార్నింగ్

**కాబూల్:** దాయది దేశం పాకిస్తాన్ ఆఫ్ఘనిస్థాన్ మధ్య మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం పొడిగింపు జరిగిన తర్వాత పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు పాల్పడింది. డ్యూరాండ్ లైన్ వెంట వైమానిక దాడులకు తెగబడింది. ఈ దాడుల కారణంగా పదుల సంఖ్యలో ఆఫ్ఘన్ పౌరులు మృతి చెందినట్టు తెలిసింది. వారిలో ముగ్గురు ఆఫ్ఘన్ క్రికెటర్లు కూడా ఉన్నారు.పాక్ సైన్యం ఆఫ్ఘనిస్థాన్‌లోని మూడు రాష్ట్రాల్లో జనావాసాలే లక్ష్యంగా వైమానిక దాడులకు పాల్పడింది. ఇరుదేశాలు 48 గంటల కాల్పుల విరమణను పొడిగించడానికి పరస్పరం అంగీకరించిన కొన్ని గంటల తర్వాత పాక్ సైన్యం ఓవరాక్షన్‌కు దిగింది. డ్యూరాండ్ లైన్ వెంబడి ఉన్న పక్తికా ప్రావిన్స్‌లోని అర్గున్, బెర్మల్ జిల్లాలలో పలు ఇళ్లపై మూడు ప్రాంతాల్లో బాంబు దాడి చేసింది. పాక్ దాడుల కారణంగా ముగ్గురు ఆఫ్ఘన్ క్రికెటర్లతో పాటుగా మరో 10 మంది పౌరులు మృతిచెందినట్టు సమాచారం.మరోవైపు.. పాక్ చర్యలపై తాలిబాన్ సీనియర్ నేత ఒకరు స్పందిస్తూ.. మూడు జిల్లాలపై పాక్ సైన్యం గగనతల దాడులకు తెగబడింది.



# మోటార్ స్పోర్ట్స్‌లో భారత్ అభివృద్ధి ఆగిపోతోంది!

**గౌతమ్ సింఘానియా**

**న్యూఢిల్లీ:**భారతదేశం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతోంది. అయితే మోటార్‌స్పోర్ట్ రంగం మాత్రం సవాళ్ళను ఎదుర్కొంటోంది. దీనిని అభివృద్ధి చేయాలంటే.. తగిన ఎన్విరాన్‌మెంట్ ఏర్పాటు చేయాలని, రేమండ్ గ్రూప్ చైర్మన్ గౌతమ్ సింఘానియా అన్నారు. ప్రపంచ ప్రమాణాలతో పోలిస్తే ఈ విభాగం అంతగా అభివృద్ధి చెందలేదని స్పష్టం చేశారు.ఒక సమావేశంలో గౌతమ్ సింఘానియా మాట్లాడుతూ, మీరు మోటార్‌స్పోర్ట్‌లో ప్రపంచ స్థాయిలో రాణించాలనుకుంటే, దానికి తగిన పర్యావరణం ఏర్పాటు చేసుకోవాలి. ఉదాహరణకు, భారతదేశంలో క్రికెట్ కోసం ఒక పర్యావరణ వ్యవస్థ ఉంది. కొందరు గల్లీలలో క్రికెట్ ఆడతారు. అలా క్రికెట్ మన జీవన శైలిలో భాగమైపోయింది. క్రికెట్ మాదిరిగా.. మోటార్‌స్పోర్ట్ కోసం ప్రాక్టీస్ లేదు. ప్రస్తుతం మనకు భారతదేశం నుంచి ఐదుగురు మాత్రమే మోటార్ స్పోర్ట్ లైసెన్స్ హోల్డర్లు ఉన్నారు. ఈ సంఖ్య యూకేలో 70,000 ఉందని ఆయన అన్నారు. కార్టింగ్ లీగ్‌లు, పబ్లిక్ ట్రాక్‌లు.. పాఠశాల స్థాయి నుంచి అందుబాటులో లేకపోవడం వల్ల ఇందులో అభివృద్ధి ఆగిపోతోంది. నారాయణ్ కార్తికేయన్, జెహాన్ దారువాలా, కుష్ మైనీ.. చిన్న వయస్సు నుండే రేసింగ్‌లో శిక్షణ తీసుకోవడానికి విదేశాలకు వెళ్లాల్సి వచ్చిందని గౌతమ్ సింఘానియా పేర్కొన్నారు.ప్రముఖ పారిశ్రామిక వేత్త అయిన గౌతమ్ సింఘానియా ఒక ఆటోమోటివ్ ఔత్సాహికుడు. ఈయన చాలా సందర్భాల్లో రేసింగ్‌లో పాల్గొన్నారు. దీనికోసం ఆయన ప్రత్యేకంగా కార్లను కొనుగోలు చేశారు. ఈయన వద్ద లంబోర్ఘిని గల్లార్డో సూపర్‌లెగ్గేరా, లంబోర్ఘిని అవెంటడోర్ ఫెరారీ 458 ఇటాలియా, మరియు మెక్‌లారెన్ 720ఎస్ వంటి రేసింగ్ కార్లు ఉన్నాయి. ఆయన ఇటీవలే వరల్డ్ మోటార్ స్పోర్ట్స్ కౌన్సిల్‌కు భారతదేశ అధికారిక ప్రతినిధిగా నియమితులయ్యారు. ఫెడరేషన్ ఆఫ్ మోటార్ స్పోర్ట్స్ క్లబ్స్ ఆఫ్ ఇండియాకు ఈ హోదాలో పనిచేస్తున్నారు.



# ఢిల్లీలో ఎంపీల నివాస సముదాయంలో భారీ అగ్ని ప్రమాదం

**ఢిల్లీ:** ఎంపీల నివాస సముదాయంలో అగ్ని ప్రమాదం జరిగింది. బ్రహ్మపుత్ర అపార్ట్‌మెంట్‌లో మంటలు చెలరేగాయి. చిన్నారులు టపాసులు కాలుస్తుండగా ఫర్నీచర్‌కి మంటలు అంటుకోవడంతో ప్రమాదం సంభవించినట్లు సమాచారం.బీడీ మార్గ్‌లోని ఈ అపార్ట్‌మెంట్.. పార్లమెంట్ హౌస్‌కు కేవలం 200 మీటర్ల దూరంలో ఉంది. అగ్నిమాపక దళాలు సంఘటనా స్థలానికి చేరుకుని ఆరు ఫైరింజన్లతో మంటలను అదుపు చేశారు.బ్రహ్మపుత్ర అపార్ట్‌మెంట్‌లో మూడు అంతస్తులు దగ్ధమయ్యాయి. ప్రాణ నష్టం తప్పింది. పలువురికి గాయాలయ్యాయి. అగ్ని ప్రమాదం ఫోన్ కాల్ తర్వాత 40 నిమిషాలకు అగ్నిమాపక సిబ్బంది చేరుకున్నట్లు తెలిసింది. ఆలస్యంగా రావడంతో భారీ ఎత్తున ఆస్తి నష్టం జరిగిందని స్థానికులు అంటున్నారు. ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ లేదా బాణాసంచా కారణమని స్థానికులు చెబుతున్నారు. పార్కింగ్ ఏరియాలో ఫర్నిచర్ ఉంచడం వల్లే అగ్ని ప్రమాదం జరిగిందని అపార్ట్‌మెంట్ వాసులు అంటున్నారు. సీపీడబ్ల్యూడి నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అపార్ట్‌మెంట్ వాసుల ఆరోపిస్తున్నారు.

# బ్యాంకులు రుణాలపై రైతులకు కొర్రీలు ఎందుకంటే..?

న్యూఢిల్లీ:భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి, గ్రామీణ అభివృద్ధిని పెంచడానికి వ్యవసాయ రుణాలు చాలా ముఖ్యం. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంకులను వ్యవసాయ రుణాలు పెంచాలని తరచుగా ఆదేశిస్తున్నారు.వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు సకాలంలో రుణం అందడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు, రైతుల జీవనోపాధికి కీలకం. అయితే ఈ దిశగా కేంద్రం చేస్తున్న కృషికి అనుగుణంగా బ్యాంకులు వీటి పంపిణీని ఆశించినంతగా పెంచడం లేదు. అందుకు కొన్ని సవాళ్లను ఎదురవుతున్నాయనే వాదనలున్నాయి. వ్యవసాయ రంగంలో అతివృష్టి, అనావృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వాల రుణమాఫీ పథకాల ప్రకటన కారణంగా రుణాలు తిరిగి చెల్లించడంలో విఫలమయ్యే ప్రమాదం ఉంటుంది. దీని ఫలితంగా బ్యాంకులకు మొండి బకాయిలు పెరిగే అవకాశం ఉంది. పెద్ద పరిశ్రమల మొండి బకాయిలతో పోలిస్తే రైతుల మొండి బకాయిలు తక్కువగా ఉన్నప్పటికీ బ్యాంకులకు ఇది ఆందోళనగా మిగిలిపోతుంది. కొందరు రుణగ్రహీతలు వ్యవసాయం పేరుతో బంగారం తాకట్టు రుణాలు తీసుకుని వాటిని రియల్ ఎస్టేట్ లేదా ఇతర వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం (ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో) బ్యాంకు అధికారు లు తనిఖీల్లో గుర్తిస్తున్నారు. దీనివల్ల రుణం పొందిన ప్రయోజనం నెరవేరకపో వడం, రాయితీ వడ్డీ పథకాలు దుర్వినియోగం అవుతున్నాయి. ఈ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ఆర్‌బీఐ కఠిన మార్గదర్శకాలు తీసుకువచ్చింది.చిన్న, సన్నకారు రైతులకు, కౌలు రైతులకు పట్టాదారు పాస







పుస్తకాలు లేకపోవడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి. కౌలు రైతుల విషయంలో సరైన ధ్రువీకరణ వ్యవస్థ లేకపోవడంతో వారికి రుణాలు అందడం లేదు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రుణాల పంపిణీ తర్వాత అవి నిజంగా వ్యవసాయ అవసరాలకు వాడుతున్నారా లేదా అని తనిఖీ చేయాలి. అందుకు బ్యాంకులకు తగినంత మానవ వనరులు, మౌలిక సదుపాయాలు లేకపోవడం ఒక సమస్యగా ఉంది.గత ప్రభుత్వాల హయాంలో రుణమాఫీ పథకాలు ప్రకటించినప్పటికీ వాటి అమలులో జాప్యం జరుగుతుంది. దానివల్ల రైతులు పాత రుణాలను రెన్యూవల్ చేసుకోలేకపో తున్నారు. దీని ఫలితంగా బ్యాంకులు కొత్త రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి.

# తేడా వస్తే బ్రహ్మోస్ తడాఖా చూపిస్తాం

రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. ఆయనతో పాటు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. ఇక్కడ తొలివిడత బ్రహ్మోస్ క్షిపణులను ఉత్పత్తి చేశారు. వాటిని కేంద్ర మంత్రి సైన్యానికి అప్పగించారు. ఈ సందర్భంగా సైన్యం పరాక్రమం, సంసిద్ధతను ప్రశంసించారు. భారత్ వద్ద ఉన్న అధునాతన క్షిపణి సామర్థ్యాల నుంచి శత్రుదేశం తప్పించుకోలేదని వ్యాఖ్యానించారు. ఇక్కడి బ్రహ్మోస్ బృందం ఒక నెలలోనే రెండుదేశాలతో రూ.4వేల కోట్ల ఒప్పందాలు కుదుర్చుకుంది. "రానున్న రోజుల్లో ఇతర దేశాల నుంచి నిపుణులు లఖ్‌నవూకు తరలివస్తారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఈ యూనిట్ టర్నోవర్ రూ.3వేల కోట్లు అవుతుంది. ప్రతి ఏటా రూ.5వేలకోట్ల మేర జీఎస్టీ వసూలు అవుతుంది" అని వెల్లడించారు.

# డిసిసి అధ్యక్ష పదవి కోసం 30 మంది దరఖాస్తు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (జనం సాక్షి) :** సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీని ప్రక్షాళన చేయాలని నిర్ణయించింది ఇందులో భాగంగానే కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఎన్నిక కోసం కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్ బాన్సువాడ,నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం అనంతరం కామారెడ్డి పట్టణ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జిల్లా వివిధ సెల్ అధ్యక్షులతో మరియు దరఖాస్తులు పెట్టుకున్న 30 మందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏఐసిసి అబ్జర్వర్ రాజ్ పాల్ కరోల డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఇలియాస్ పాల్గొన్నారు.ఏఐసిసి అబ్జర్వర్ రాజ్ పాల్ కరోల్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో మండల అధ్యక్షులు ,జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ అధ్యక్షులు కుల సంఘాలు విద్యార్థి సంఘాలు సివిల్ సొసైటీ తో ప్రత్యేకంగా మాట్లాడడం జరిగింది.జిల్లా మొత్తంలో 30 మంది దరఖాస్తులు చేసుకున్నారు ప్రతి ఒక్కరితో ప్రత్యేకంగా మాట్లాడడం జరిగింది అందరి సూచనలు స్వీకరించడం జరిగింది. మేము స్వీకరించిన దరఖాస్తులు మరియు వారి అభిప్రాయాలను ఏఐసిసికి ప్రత్యక్షంగాను మరియు ఆన్లైన్లోనూ అందిస్తున్నాం సంఘటన్ సృజన్ అభియాన్ దేశవ్యాప్త కార్యక్రమం ఇది పార్టీని పటిష్టం చేయడానికి పార్టీ కోసం కష్టపడే వారిని గుర్తించి వారికి పదవులు ఇవ్వడానికి దేశవ్యాప్తంగా యువత,మహిళలు, అనగారిన వర్గాల గొంతుక వినిపించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది కాంగ్రెస్ ప్రజల కోసం పోరాడుతుంది అని చెప్పారు.

పార్టీ సిద్ధాంతం కులం, మతం సంబంధం లేకుండా సమాజం లోని అన్ని వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అందరినీ కలుపుకుని పోతుందని ఆయన చెప్పారు.యువకులు, విద్యావంతులు మరియు సైద్ధాంతిక నిబద్ధత కలిగిన వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.ప్రతి ఒక్కరి అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటాం మా పర్యటన తర్వాత, నెల రోజుల లోపు నియామకాలను ఖరారు చేయడానికి రాష్ట్ర నాయకత్వానికి నివేదికలు సమర్పించబడతాయి.రాజ్యాంగ విలువలు, రాజ్యాంగాన్ని కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో.. సుడా చైర్మన్

**ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న మిగిలిన అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తాం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** దుర్శేడ్ లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల భూమి పూజలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నదని, పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో మోసం మాటల గారడి తప్ప వేరే ఏమీ లేదని విమర్శించారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకొని మిగిలిపోయిన అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తామని నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, మండల్ ప్రెసిడెంట్ కంరెడ్డి రాంరెడ్డి, గాజుల అంజయ్య, మీసాల సాయిలు, బుర్ర హరీష్ గౌడ్, పాలకుర్తి లక్ష్మన్గౌడ్, కాశిపాక మురళి కృష్ణ, గాజుల శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే ఆదేశాలతో కుళాయి బిల్లులపై విచారణ చేపట్టిన జిల్లా అడిషనల్ కలెక్టర్

**బోధన్, అక్టోబర్ 18 ( జనంసాక్షి ) :** ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో శనివారం కుళాయి బిల్లులపై జిల్లా అడిషనల్ కలెక్టర్ అంకిత్ విచారణ చేపట్టారు. ఇటీవల ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బోధన్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి సమీక్ష నిర్వహించగా అందులో కుళాయి బిల్లుల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండ డంతో పాటు కుళాయి వసూళ్లలో అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. దాంతో ఈ విషయమై జిల్లా అడిషనల్ కలెక్టర్ అంకిత్ మున్సిపల్ అధికారులతో రివ్యూ నిర్వహించారు. నీటి కులాయి రసీదులను పరిశీలించడంతో పాటు అసలు రసీదులను తెప్పించి వాటిని మున్సిపాలిటీలో గల రెండవ ప్రతి రసీదుతో పరిశీలించారు. దీనితోపాటు మిగతా రసీదుల ను కూడా పరిశీలిస్తానని దానికి సంబంధించిన నల్ల కులాయి రసీదు బుక్కులను సిద్ధం చేసుకోవాలని మున్సిపాలిటీ అధికారులను ఆదేశించారు. 2017 నుండి ఆన్లైన్ కానటు వంటి కులాయిలను పూర్తిగా ఆన్లైన్ చేసి దీనిలో ఎటువంటి టెక్నికల్ సమస్యలు వచ్చినట్లయితే సిడిఎంఎ దృష్టికి తీసుకువెళ్లి ప్రతి నీటి కనెక్షను ఆస్తి పన్ను తరహాలో టాక్స్ కలెక్షన్ చేయడానికి కార్యాచరణ నిర్వహించాలన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని, ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. ఆయన వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, మున్సిపల్ అధికారులు ఉన్నారు. అనంతరం డంపింగ్ యార్డును పరిశీలించారు.

# అరటి సాగుతో అధిక లాభాలు

- జిల్లా ఉద్యాన శాఖ సబ్సిడీ ప్రోత్సాహం
- రైతులకు అవగాహన సదస్సు
- సూక్ష్మ పోషకాలు, టిష్యూ కల్చర్ మొక్కలతో దిగుబడి పెంచండి



**మేడిపల్లి, అక్టోబర్ 18 (జనంసాక్షి):** మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలో జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో అరటి పంట సాగు పై రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. వరి, పత్తి వంటి సాంప్రదాయ పంటలతో పాటు అధిక ఆదాయం ఇచ్చే అరటి సాగుపై దృష్టి సారించాలని జిల్లా ఉద్యాన అధికారి జి. శ్యామ్ ప్రసాద్ సూచించారు. తక్కువ కాలంలోనే అధిక లాభాలు పొందవచ్చని, శాఖ ద్వారా సబ్సిడీలు అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో జిల్లాలో 1500 ఎకరాల్లో అరటి సాగు జరిగినా ప్రస్తుతం 24 ఎకరాలకు తగ్గిందని శ్రీ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. అయితే మార్కెట్‌లో అరటిపండుకు మంచి డిమాండ్ ఉంది. ఢిల్లీ నుంచి వ్యాపారులు వచ్చి కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. టిష్యూ కల్చర్ అరటి మొక్కలు సరఫరా చేసే కంపెనీల గురించి, నాణ్య దిగుబడికి అవలంబించాల్సిన పద్ధతులను వివరించారు. అరటి నీటి నిల్వ భూముల్లో సాగు చేయవచ్చని, గెలల బరువు పెరగడానికి సూక్ష్మ పోషకాల మిశ్రమం స్ప్రే తప్పనిసరని సలహా ఇచ్చారు. ఎకరానికి రూ.28 వేల సబ్సిడీ అందిస్తున్నారు. మేడిపల్లి మండల వ్యవసాయ అధికారి షాహిద్ మాట్లాడుతూ, అరటి సాగుతో రైతులు అధిక లాభాలు పొందాలని పిలుపునిచ్చారు. ఆసక్తి గల రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జెరాక్స్, పాస్‌పోర్టు సైజు ఫోటోలతో ఎచ్ఈఓ, ఏఈఓ కార్యాలయాలు లేదా జగిత్యాల ఉద్యాన కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని శ్రీ శ్యామ్ ప్రసాద్ సూచించారు.
కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి జి. శ్యామ్ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి షాహిద్, వ్యవసాయ విస్తరణ అధికారి రాధ, ఉద్యాన విస్తరణ అధికారి అనిల్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ఎక్స్‌ప్లోరికా పాఠశాల “త్విష” 2025 దీపావళి వేడుకలు

**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 18 (జనంసాక్షి):**
కరీంనగర్ నగరంలోని రేకుర్తి, రాజశ్రీ కన్వెన్షన్స్ ప్రాంగణంలో ఎక్స్‌ప్లోరికా పాఠశాల ఆధ్వర్యంలో దీపావళి పండుగను పురస్కరించుకుని “త్విష” అంటే ‘అంతర్గత వెలుగు’ అనే పేరుతో అత్యంత వైభవంగా, అర్థవంతంగా వేడుకలను నిర్వహించారు. చీకటి పై వెలుగు, చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పర్వదినం సందర్భంగా, విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా దీపావళి ప్రాముఖ్యతను తెలిపే నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ (ఆహార దుకాణాలు), క్రాఫ్ట్ స్టాల్స్ (చేతివృత్తుల దుకాణాలు) ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే, విద్యార్థులు గీసిన చిత్రాలతో కూడిన కళా ప్రదర్శన (ఆర్ట్ ఎగ్జిబిషన్) కార్యక్రమానికి అదనపు శోభను తెచ్చింది. ఈ సందర్భంగా, పాఠశాల విద్యార్థులలో సామాజిక బాధ్యత, దాతృత్వం వంటి గొప్ప విలువలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఫుడ్, క్రాఫ్ట్ స్టాల్స్ అమ్మకాల ద్వారా సేకరించిన మొత్తాన్ని అంధ పాఠశాల, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు విరాళంగా అందించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.
పర్యావరణం పట్ల శ్రద్ధ , ప్రకృతి పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేస్తూ, వేడుకలకు హాజరైన ప్రతి తల్లిదండ్రులకు పర్యావరణ అనుకూలతను ప్రోత్సహిస్తూ మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ డా. ఈ. ప్రసాద్ రావు మాట్లాడుతూ, ఇలాంటి పండుగ వేడుకల ద్వారా విద్యార్థులు సృజనాత్మకత, దాతృత్వం, మన సంస్కృతి పట్ల గౌరవం పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనుకర్ రావు ,రాకేష్, ప్రాచి, వి యు ఎం ప్రసాద్, వినోద్ రావు, ప్రిన్సిపాల్ శర్మిష్ఠ, పాల్గొని వేడుకల విజయవంతానికి తమ వంతు సహకారం అందించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.



# రిజర్వేషన్లు తీసుకువచ్చి బీసీల చేతుల్లో పెట్టాలి

- లేకుంటే మరో తెలంగాణ ఉద్యమం తప్పదు
- బీసీ రిజర్వేషన్ అమలు కాకుండా కుట్రలు జరుగుతున్నయ్
- రిజర్వేషన్ ఎవరు ఇస్తరో.. ఎవరు తీసుకుంటరో అలోచించాలె
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్
- కులవృత్తులతో నిరసనలు, వంట వార్పు, సహపంక్తి భోజనం, మానవహారం




మంథని, (జనంసాక్షి) : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్దితో 42 శాతం బీసీ రిజర్వేషన్‌లు తీసుకువచ్చి బీసీల చేతుల్లో పెట్టాలని లేకుంటే మరో తెలంగాణ ఉద్యమంలా మారుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలనే డిమాండ్‌తో బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరకు మంథనిలో చేపట్టిన బంద్‌లో ఆయన పాల్గొన్నారు. ముందుగా మహాత్మా జ్యోతిరావుపూలేకు నివాళులు అర్పించి ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రధాన చౌరస్తాలో మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు, అనంతరం వంటావార్పు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన బంద్‌లో పాల్గొన్న వారితో కలిసి సహపంక్తి బోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు మేమెంతో మాకంత అని మహాత్మాజ్యోతీరావు పూలే సంకల్పించారని, పూలేను అర్థం చేసుకున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశానికి గొప్ప రాజ్యాంగం అందించారన్నారు. అయితే పూలే, అంబేద్కర్‌ను అర్థం చేసుకోకపోవడం మూలంగానే అనేక అనర్థాలు జరుగుతున్నాయని, వారిని అర్థం చేసుకున్న నాడే రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ కోసం బీసీ సంఘాల జేఏసీ పిలుపుమేరకు అన్ని రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ నాయకులు రోడ్డు మీదకు వచ్చి బంద్ మద్దతు తెలుపడం సంతోషకరమన్నారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనకపోతే తెలంగాణ ద్రోహులుగా మిగిలిపోతామని ప్రతి ఒక్కరు ఉద్యమంలో ముందుకు వచ్చారని, అదే తరహాలో ఈనాడు బంద్‌కు సహకారిస్తున్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. కానీ అసలు బీసీ రిజర్వేషన్‌లు ఇచ్చే వారు ఎవరు తీసుకునే వారు ఎవరనే అయోమయం నెలకొనెలా అధికార పార్టీలు పాల్గొంటున్నాయన్నారు. బీసీ రిజర్వేషన్‌లు కేంద్రం ఇస్తుందా రాష్ట్రం ఇస్తుందా అని ఆలోచించకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మద్దతుపై బీసీ సమాజం సూక్ష్మంగా ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఒకరిపై ఒకరు నెపం మోపి బీసీలు ఒక్కటి కాలేరనే ఆలోచనతో బీసీవర్గాల్లో చిచ్చు పెట్టి రిజర్వేషన్‌లు ఆపేందుకు కుట్రలు జరుగుతున్నాయనే అనుమానం వ్యక్తం చేశారు. అందరూ బాపనోళ్లు అయితే రొయ్యల మొలతాడు ఏడ పోయినట్లు అన్న చందంగా అన్ని పార్టీల నాయకులు బీసీ బంద్‌లో పాల్గొంటే అసలు రిజర్వేషన్‌లు ఎవరు అమలు చేయాలనే ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ సంఘాల ఏర్పడిన జేఏసీ ఎవరో ఒకరిపై గురి పెట్టకపోతే అయోమయపరిస్థితులకు దారి తీస్తుందని ఆయన వాపోయారు. తెలంగాణ ఉద్యమంలో ఎలాగైతే ప్రభుత్వాల మెడలు వంచి తెలంగాణ సాధించుకున్నామో అదే రీతిలో బీసీ రిజర్వేషన్‌లు సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాహుల్ గాంధీ రోడ్లపై కాకుండా పార్లమెంట్‌లో గళమెత్తాలని, అలాగే ప్రధాని మోడీ బీసీల గురించి ఆలోచన చేయాలన్నారు. వీళ్లిద్దరు కలిసి మాట్లాడుకుంటే బీసీ రిజర్వేషన్‌లు సునాయమవుతాయనే అభిప్రాయం వ్యక్తం చేశారు. బీసీ సంఘాల పిలుపుమేరకు నియోజకవర్గంలో బంద్‌కు సహకరించిన వ్యాపార సంస్థలు, అన్ని రాజకీయ పార్టీ ల నాయకులు, ప్రజలు, మేధావులకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# బడ్జెట్‌పై అధికారులతో ఎంపిడివో సమావేశం



**ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 18, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయితీ కార్యాలయంలో శనివారం గ్రామ ప్రత్యేక అధికారి ఎంపిడివో సత్తయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. 2026 - 2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జాతీయ ఉపాధి హామి పథకం కార్మిక బడ్జెట్‌ను తయారు చేయడం కోసం, కొత్త పనులను అమలులోకి తేవడం కోసం ఈ గ్రామసభలో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికను గతంలో పంపించిన తర్వాత కేంద్ర ప్రభుత్వం అదనంగా బడ్జెట్‌ను మంజూరు చేసిందన్నారు. ఆ సంవత్సరానికి సంబంధించిన జీపిడిపి యాక్షన్ ప్లాన్‌ను సవరించి తిరిగి పంపించడం జరిగిందన్నారు. సమవేశానికి హాజరైన వారందరూ ఏకగ్రీవంగా ఈ బడ్జెట్‌ను ఆమోదించి పై అధికారులకు పంపించాలని కోరారు. ఈ గ్రామసభలో ఏపివో కొమరయ్య, ఉపాధి హామి ఇంజనీయర్ రాజు, సాంకేతిక సహాయకుడు ప్రభాకర్, పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఉపాధి హామి ఫీల్డ్ అసిస్టెంట్ కోనేటి నరేష్, కార్మికులు, గ్రామసభ సభ్యులు హాజరయ్యారు.

# అధిక ఓబీ ఉత్పత్తి సాధించిన ఆపరేటర్లకు ప్రశంసా పత్రాలు అందజేసిన పీఓ



**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 18 (జనంసాక్షి) :** 2025-2026 ఆర్థిక సంవత్సరానికి ఆర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3 గనిలో ఈ నెల మొదటి పక్షంలో 1 నుండి 16వ తేది వరకు 9.25 లక్షల క్యూబిక్ మీటర్ల ఉత్పత్తి లక్ష్యానికిగాను 8.88 లక్షల క్యూ.బిక్ మీటర్ల ఓబి (96శాతం) ఉత్పత్తి సాధించిన సందర్భంగా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఆపరేటర్లకు ప్రాజెక్టు అధికారి ఉదయ్ హరిజన్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థలోనే అతి పెద్ద ప్రాజెక్టు ఓసీపీ- 3యని, సింగరేణి వ్యాప్తంగా ఓసీపీ-3పై ఉత్పత్తి ఉత్పాదకతపై మంచి అభిప్రాయం ఉందని, దాన్ని కాపాడుతున్నందుకు చాలా సంతోషం వ్యక్తం చేశారు. అదే విధంగా ఈ ఆర్థిక సంవత్సరం కూడా మన గనికి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో మీరు అందరూ కలిసి కట్టుగా కృషి చేసి గనిని సింగరేణిలోనే ముందు వరసలో నిలపాలని కోరారు. ఉత్పత్తిలో ఈ ఘనత సాదించేందుకు దోహదపడిన మేనేజర్, ఉద్యోగులను, సూపర్‌వైజర్లను, అధికారులను, దీనికి సహకరించిన యూనియన్లను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఈ ఆర్థిక సంవత్సరం గనికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని, తద్వారా మన ఆర్జి-2 ఏరియా, కంపెనీకి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన షావల్ ఆపరేటర్లు జడల కమలాకర్, కామ వెంకటేశ్వర్లు, చిక్కుడు శ్రీనివాస్, డంపర్ ఆపరేటర్లు ముకరం ఖాన్, దగ్గు చంద్రయ్య కు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ భరత్ కుమార్, అధికారులు కొండి శంకరయ్య, భాస్కర్ రెడ్డి, దుర్గం శంకర్, పాల నరేష్, శంకర్, సంక్షేమ అధికారి సాయి కృష్ణ, అజీజ్ తదీతరులు పాల్గొన్నారు.

# ప్లేడేలు, పీహెచ్‌డీలు బహిష్కరిస్తామని పీఓకు వినతి

**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 18 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్టు అధికారులు ఫేర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్ (పీఆర్‌పీ) చెల్లించే వరకు ప్లేడేలు, పీహెచ్‌డీలు బందు చేస్తామని ప్రాజెక్టు అధికారి ఉదయ్ హరిజన్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 2022-23, 2023-24 సంవత్సరాల నుండి పీఆర్‌పీ ఇంతవరకు చెల్లించలేదన్నారు. ఇది వరకే ఎన్నోమార్లు అధికారులకు వినతి పత్రాలను సమర్పించడం జరిగిందని తెలిపారు. కానీ ఇప్పటి వరకు పీఆర్‌పీ చెల్లించడంలో యాజమాన్యం సరియైన దృష్టి సారించకపోవడం వల్ల తాము అనేక విధాలుగా నష్టపోతున్నామన్నారు. పీఆర్‌పీ వెంటనే చెల్లించాలని వారు యాజమాన్యాన్ని కోరారు. లేనియెడల తాము పీహెచ్‌డీ, ప్లేడేలను బందు చేస్తానమని తెలిపారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో కంది శంకరయ్య, ఎస్. భాస్కర్‌రెడ్డి, డి. శంకర్, టీ. శంకర్, ఎ. కృష్ణమూర్తి, పీఎస్‌జె. జయంత్‌బాబు, జి. శ్రావణ్, ఆర్. రమేష్, భరత్ కుమార్, కె. అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టే ఆమోదించాలి

- కేంద్ర ప్రభుత్వం ఆమోదంచి 42శాతం అమలు చేయాలి
- కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సీపీఐ నాయకులు



**గోదావరిఖని, జనంసాక్షి :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బి.సిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో అన్ని పార్టీల మద్దతుతో ఆమోదించి గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వంకు పంపి నెలలు గడిచినా ఇంత వరకు కేంద్ర ప్రభుత్వం బి.సి.బిల్లును ఆమోదించకుండ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బి.సి.లకు అన్యాయం చేస్తుందని సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు ఆరోపించారు. శనివారం బి.సి రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ లో బి.సి జేఏసీ ఇచ్చిన బంద్ పిలుపు మేరకు సిపిఐ నగర సమితి శ్రేణులు గోదావరిఖని భాస్కర్‌రావు భవన్ నుంచి లక్ష్మినగర్ వరకు వివిధ దుకాణాలను బందు పెట్టించి ఖని చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న బి.సిలపై వ్యతిరేక వైఖరిని నిరసిస్తూ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు.అనంతరం కనకరాజు సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్ లతో కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో బి.సి ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగాల్లో బి.సి లకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అన్ని పార్టీల మద్దతుతో బిసి బిల్లును ఆమోదించి గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వంకు పంపి నెలలు గడుస్తున్నా కేంద్ర ప్రభుత్వం బిసి బిల్లు ను తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చి ఆమోదించకుండ బి.సి. వ్యతిరేక వైఖరిని అవలంబిస్తూ జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బి.సిలకు అన్యాయం చేస్తుందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న బిజెపికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు బి.సి.బిల్లును అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయకుండా రాజకీయం చేస్తూ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తూ బి.సి.లను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.బి.సి రిజర్వేషన్‌ల బిల్లు కేంద్ర ప్రభుత్వం ఆమోదించే దాకా బి.సి.లతో కలిసి సిపిఐ పోరుచేస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు మాటేటి శంకర్, తొడుపునూరి రమేశ్‌కుమార్, ప్రీతం, ఆసాల రమ, తిరుమల, ఆసాల నవీన్, జగన్, గంగారపు చెంద్రయ్య, సిరిసి ల్ల మల్లేష్, ఎర్రల రాజయ్య, ఎం.డి.రాజ్‌మహ్మద్, గుంపుల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులతో నగరం కొత్తరూపు సంతరించుకోనున్నది

- రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్



**గోదావరిఖని, జనంసాక్షి :**
అభివృద్ధి పనులతో నగరం కొత్త రూపు సంతరించుకుంటున్నదని రామగుండం శాసన సభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ అన్నారు.శనివారం నగరంలో వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంఖు స్థాపన చేశారు.జనగామలో నిర్వహించిన కార్యక్రమంలో ట్రాన్స్‌ఫర్ డ్యూటి నిధులు రూ.197.5 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను శిలాఫలకం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బొగ్గు గనుల కోసం సారవంతమైన భూములను త్యాగం చేసిన జనగామ ప్రాంతాన్ని సింగరేణి సంస్థ నిర్లక్ష్యం చేయడంతో అభివృద్ధిలో వెనుక పడి పోయిందని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జనగామ గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని అన్నారు.చారిత్రక ప్రాధాన్యం కలిగిన జనగామ త్రిలింగ రాజరాజేశ్వరస్వామి ఆలయం శిధిలావస్థకు చేరుకున్న నేపధ్యంలో గతంలో ఉన్న విధంగా పునర్నిర్మించి తీరతానని అన్నారు. ఆ తరువాత ఇందిరా నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ట్రాన్స్ ఫర్ డ్యూటి నిధులు రూ 193.75 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శిలా ఫలకం ఆవిష్కరించారు.
ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మురికివాడగా పేరున్న ఇందిరా నగర్ లో తాము చేపట్టిన అభివృద్ధి పనులతో సకల వసతులు సమకూరి అభివృద్ధి చెందిందని అన్నారు.ప్రణాళికా బద్దంగా అభివృద్ధి కొనసాగుతున్నదని అన్నారు.అనంతరం మాతంగికాలనీలో నిర్వహించిన కార్యకతరమంలో భవానీనగర్,విజయ్‌నగర్ తదితర ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫర్ డ్యూటి నిధులు రూ.181.75 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శిలాఫలకం ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా మాట్లాడుతూ దీపం కింద చీకటిగా ఉన్న మాతంగికాలనీ, ఖాజిపల్లి ప్రాంతాలకు కొత్త వెలుగులు తీసుకువచ్చామని అన్నారు.తరచుగా ప్రమాదాలు జరిగే ఈ ప్రాంతంలో రోడ్డు వెడల్పు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేసి అరికట్టగలిగామని అన్నారు. రెండేళ్ల కాలంలో ఈ డివిజన్బడ్జెట్ పై అధికారులతో ఎంపిడివో సమావేశం లో నాలుగు కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు.డివిజన్ ప్రజల అభ్యర్థన మేరకు మరో రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయడానికి సిద్దంగా ఉన్నామని అన్నారు.మరో వారం రోజుల్లో ఈ డివిజన్‌లో పాదయాత్ర చేస్తూ సమస్యల పరిష్కారానికి చర్య తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.
అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్‌ఎసి) జె.అరుణశ్రీ మాట్లాడుతూ చేపట్టిన అభివృద్ధి పనులను ఎంఎల్ఏ ఆదేశాల మేరకు వేగంగా, నాణ్యతతో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు కూడా నగర పాలక సంస్థకు సహకరించి ఇంటిని శుభ్రంగా ఉంచుకున్న రీతి లోనే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఇ గురువీర, ఇఇలు

# బీసీ రిజర్వేషన్ల కోసం అందరూ ఏకమవ్వాలి

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్,అక్టోబర్18 (జనం సాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో బీసీ సంఘాల ఐకాస పిలుపునిచ్చిన తెలంగాణ బంద్‌కు రాజేంద్రనగర్‌లో విస్తృత స్పందన లభించింది. శనివారం ఆరాంఘర్ చౌరస్తా వద్ద జరిగిన ఈ బంద్‌లో వివిధ రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు, సామాజిక సంస్థలు, వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ల డిమాండ్‌కు మద్దతుగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్వయంగా బంద్‌లో పాల్గొని, అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బీసీల రిజర్వేషన్ల అంశం కేవలం ఒక వర్గం సమస్య కాదని, ఇది సామాజిక న్యాయం కోసం జరుగుతున్న పోరాటమని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీసీలు జనాభాలో పెద్ద భాగం ఉన్నప్పటికీ, వారికి తగిన ప్రాతినిధ్యం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ హక్కుల కోసం, రిజర్వేషన్ల అమలుకు అన్ని రాజకీయ పక్షాలు, సంఘాలు, ప్రజలు ఒకే వేదికపైకి రావాలని పిలుపునిచ్చారు. "బీసీల హక్కులు సాధించడంలో ఎవరూ వెనుకడుగు వేయరాదు. ఇది పార్టీ రాజకీయాలకు అతీతమైన సామాజిక ఉద్యమం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని పార్టీల నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, గుడిమల్కాపూర్ ఏఎంసి చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, నేతలు రామకృష్ణారెడ్డి, శ్రవణ్, వెంకటేష్, ధనుంజయ, శ్రీరాములు, అమరేందర్, సోమ శ్రీనివాస్, శంకర్, భాస్కర్ గౌడ్, వై. శ్రీధర్, మల్లేష్ యాదవ్, విజయ్, సందీప్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**రాజేంద్రనగర్,అక్టోబర్18(జనం సాక్షి) :** గండిపేట మండలం మంచిరేవుల గ్రామంలోని కీర్తి విల్లాస్ వెనుక చెరువులో ఈరోజు మధ్యాహ్నం గుర్తు తెలియని మగవ్యక్తి మృతదేహం తేలియాడుతూ కనిపించింది. సమాచారం అందుకున్న నార్సింగి పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జగదీశ్వర్, హోమ్ గార్డ్ రమేష్‌తో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్రేహౌండ్స్ విభాగానికి చెందిన శంకర్ ఇచ్చిన సమాచారంతో శబాజ్ సహాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు. మృతదేహం పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో ఉండగా, వయస్సు సుమారు 30-35 సంవత్సరాలుగా అంచనా. మృతుడి వ్యక్తిత్వం ఇంకా తెలియరాలేదు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి గురించి సమాచారం తెలిసిన వారు నార్సింగి పోలీస్ స్టేషన్ నంబర్లు 9491039034, 9490617189, 9440018848లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

# అంగన్వాడీ భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలి

**ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 18,(జనం సాక్షి) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా, వర్షకొండ గ్రామంలో అంగన్వాడి స్కూల్ భవన నిర్మాణం కొరకు ఏర్పాటు చేసిన భూ స్థలంలో నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. శనివారం రోజున జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా మరియు వర్షకొండ గ్రామంలో (ఈజీఎస్) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన అంగన్వాడీ పనులను నాణ్యతగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు . డబ్బా, వర్షకొండ గ్రామంలో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు.

గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించని వారు ఉంటే వెంటనే ప్రారంభించాలని తెలిపారు. ఇండ్ల పనులు ప్రారంభం చేయనటువంటి లబ్ధిదారులకు రెండు, మూడు నోటీసులు అందించి అర్హులైన వారికి కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో శ్రీనివాస్ ,హౌసింగ్ పిడి ప్రసాద్,ఇబ్రహీంపట్నం ఎంపీడీవో మహ్మద్ సలీం, తహసిల్దార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో సైబర్ మోసం కేసు నమోదు

**రాజేంద్రనగర్, (జనం సాక్షి) :** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ మోసం కేసు నమోదైంది. శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన ప్రకారం గూడూరు గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ కసారం అశోక్‌కు ఒక గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి "ధని ఫైనాన్స్" పేరుతో రూ.10 లక్షల లోన్ ఇస్తానని చెప్పి మోసం చేశాడు. నమ్మి ఫిర్యాదుదారు ఫోన్‌పే ద్వారా మొత్తం రూ.55,716/- చెల్లించగా, ఆ తర్వాత ఆ వ్యక్తి స్పందించలేదు. మోసపోయినట్లు గ్రహించిన అశోక్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**సోషల్ మీడియా లింకులు నమ్మవద్దు**

సోషల్ మీడియా లేదా ఇతర లింకుల ద్వారా వచ్చే లోన్ యాప్‌లు, సందేశాలను నమ్మరాదు. బ్యాంకు సంబంధిత విషయాల్లో నేరుగా బ్యాంకును సంప్రదించాలి. ఎవరికీ ఓటిపిలు లేదా వ్యక్తిగత వివరాలు ఇవ్వవద్దని శంషాబాద్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపారు.



# ఖర్గేను పరామర్శించిన మంత్రి సీతక్క

**బెంగళూరు, అక్టోబర్ 18 : ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క శనివారం బెంగళూరులో పరామర్శించారు. ఖర్గే యోగా క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా పూర్తిగా కోలుకోవాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.**

# సంతానం కోసం వెళ్తే సచ్చే రోగం!



## ఫేక్ రిపోర్ట్‌లతో లక్షల వసూళ్లకు యత్నం


- టీనా ఆసుపత్రి నిర్వాకంతో భర్తకు దూరమైన భార్య
- పోలీస్ స్టేషన్‌లో బాధితుల ఫిర్యాదు

**మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి) :**
సంతానం కోసం సంతాన సాఫల్య కేంద్రానికి వస్తే సచ్చే రోగం ఉంది అంటు అన్యోన్య దంపతులను విడదీసిన ఘటన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలం బుద్దారం గ్రామానికి చేందిన రాజుకు వివాహమై ఏళ్లు గడుస్తున్నా పిల్లలు కావపోవడంతో జిల్లా కేంద్రంలోని టీనా సంతాన సాఫల్య కేంద్రానికి వేళ్ళాడు. అక్కడ తన భార్యకు టెస్టులు, చికిత్స పేరుతో 60 నుంచి 70 వేల వరకు వసూలు చేశాడు. అనంతరం భార్యకు టెస్ట్ లు చేయాలని వివిధ టెస్టులు చేసి హెచ్బీఎసీజీ (హెపటైటిస్ బి సర్ఫేస్ యాంటి జన్) పాజిటివ్ అని తేల్చారు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన రాజు హైదరాబాద్ లోని వివిధ ఆసుపత్రులలో టెస్టులు చేయించాడు. ఆ ల్యాబ్ లలో నెగిటివ్ రావడంతో బంధువులు, ప్రజా సంఘాల వారితో వచ్చి టీనా ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు.




**ఆసుపత్రి నిర్వాకంతో భర్తకు దూరం**

టీనా ఆసుపత్రి నిర్వాకం కారణంగా బుద్దారంకు చేందిన రాజు తన భార్యకు దూరం అయ్యాడు. హెపటైటిస్ -బి పేరుతో లేని రోగాన్ని తనకు అంటగట్టి తన భార్యకు భర్తను దూరంగా ఉంచాలంటు డాక్టర్ కౌన్సిలింగ్ చేశారని రాజు వాపోతున్నాడు. 10 నిమిషాలలో తేలిసే రిపోర్టును 10 రోజుల వరకు నిరీక్షించేలా చేసి తన భార్య ముందు రిపోర్ట్ పేట్టారని రాజు ఆరోపిస్తున్నాడు. 3 నుంచి 5 లక్షలు ఖర్చు చేస్తే.. ఆరు నెలల్లో రోగం నయం అవుతుందని డబ్బులు గుంజేందుకు ప్రయత్నించారని వారు అన్నారు.



**టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు**

లేని రోగాన్ని అంటగట్టి డబ్బులు గుంజేందుకు యత్నించిన టీనా ఆసుపత్రి వైద్యురాలిపై మహబూబ్ నగర్ టూటౌన్ పోలీస్ స్టేషన్ లో భాధితుడు రాజు ఫిర్యాదు చేశాడు. ఈ అక్రమ వ్యవహారంలో మహబూబ్ నగర్ వైద్యఆరోగ్యశాఖ అధికారులు మెతక వైఖరిని అవలంబిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఘటన జరిగి నెల రోజులు కావస్తున్నా కనీసం వారు విచారణకు ఆదేశించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది.



# దొంగతనాలను రివాజుగా మార్చుకున్న ఘరానా నేరస్తుడు అరెస్ట్

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** వ్యసనాలు, జల్సాలకు అలవాటు పడి జులాయిగా తిరుగుతూ సులువుగా డబ్బులు సంపాదించాలన్న దృక్పథంతో దొంగగా మారిన ఓ వ్యక్తి ఉదంతం శనివారం చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. చందానగర్ డిఐ భాస్కర్ వెల్లడించిన వివరాల ప్రకారం... జల్సాలు, వ్యసనాలకు బానిసగా మారిన ముద్దంగి భీమేష్ (25) నారాయణపేట జిల్లా మరికల్ మండలం జిన్నారం గ్రామవాసి. ఇతను జల్సాలకు అవసరమైన సొమ్ముకొరకు 2019 నుండి ఇంటి తాళాలు పగులగొట్టి ఆయా ఇండ్లలో వరుస దొంగతనాలకు పాల్పడడంతోపాటు బైకు దొంగతనాలుసైతం చేస్తూ ఘరానా నేరస్తుడిగా మారిపోయాడు. ఈ క్రమంలో శనివారం అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముద్దంగి భీమేష్ ను చందానగర్ పోలీసు అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించగా చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ఇంట్లో దొంగతనం చేయడంతోపాటు రెండు బైకు దొంగతనాలకు సైతం పాల్పడినట్లు అంగీకరించాడు. దీంతోపాటు మేడ్చల్ జిల్లా దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇంటి దొంగతనం, మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకే రోజు రెండు ఇళ్లలో చోరీకి పాల్పడినట్లు, చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ఇంట్లో చోరీ, హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక బైకు దొంగతనానికి పాల్పడినట్లు భీమేష్ అంగీకరించడం జరిగిందన్నారు. కాగా నిందితుడు వద్ద నుండి రెండు మోటారు సైకిళ్ళు, 8 గ్రాముల బంగారం, 2 వందల గ్రాముల వెండి ని స్వాధీనం చేసుకుని రిమాండ్కు తరలించడం జరిగిందని, త్వరలోనే కేసును మరింత లోతుగా దర్యాప్తు చేసి నిజాలను నిగ్గు తేలుస్తామని చందానగర్ డిఐ మీడియాకు వివరించారు.

# బీసీ బంద్ విజయవంతం

**రంగారెడ్డి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు మహేష్ కురుమ**



**మొయినాబాద్ అక్టోబర్ 18 జనం సాక్షి :**
తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని బీసీ జేఏసీ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా బీసీ సంఘాలు ప్రజాసంఘాలు ఎమ్మార్పీఎస్ ఎస్ఎఫ్ఐ వివిధ సంఘాలు బందుకు సంపూర్ణంగా మద్దతు తెలిపినందుకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలకు తగిన హక్కులు అందే వరకు పోరాటం కొనసాగుతుందని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో చట్టసభల్లో రిజర్వేషన్ సాధించేవరకు పోరాటం చేస్తామని ఆయన అన్నారు. శనివారం రాష్ట్ర బంద్ సందర్భంగా మొయినాబాద్ మున్సిపల్, మండల కేంద్రంతో పాటు గ్రామాలలో వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు.

# దసరా-దీపావళి వేడుకలను విజయవంతం చేయాలి

- స్టేడియంలో వివిధ కళాకృతుల ఏర్పాటు
- ఎగ్జిబిషన్ స్టాల్స్..మిరుమిట్లు కొలుపే సెట్టింగ్స్
- అత్యంత అంగరంగవైభవంగా వేడుకలు
- ఆర్‌జీ-1 జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్




**గోదావరిఖని, జనంసాక్షి :**
జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఆదివారం దసరా-దీపావళి ఉత్సవాల వేడుకల ఏర్పాట్లపై సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా జీఎం లలిత్‌కుమార్, వివిధ విభాగాల అధికారులు జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ దసరా-దీపావళి ఉత్సవాల వేడుకలను విజయవంతం చేయలని, స్టేడియంలో వివిధ కళాకృతులను ఏర్పాటు చేయాలని, సభలోఅందరికి అనుకూలంగా బ్యారికేడ్స్ ఏర్పాటుచేసి సభ వేదికలో ఆకట్టుకునే ప్రత్యేక అలంకరణలు ఏర్పాట్లు చేయాలనీ, ఈసారి జరిగే వేడుకలు అత్యంత వైభవంగ అంగరంగా వైభంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అధిక సంఖ్యలో ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొననున్న నేపధ్యంలో ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్టాల్స్,ఎగ్జిభిషన్ స్టాల్స్, గ్యాలరీ తదితర,ఆకట్టుకునే స్టేడియంలో సినీ ప్రపంచాన్ని తలపించే విధంగా భారీ సెట్టింగ్స్, సినీ, మిమిక్రీ స్టార్ శివారెడ్డి, సినీ నటుడు అలీ, గాయని గీతామాధురి, జబర్దస్త్ బుల్లెట్ భాస్కర్ టీం, గోవింద డాన్స్ గ్రూప్ వారి పాటలు, డాన్సులు వివిధ ప్రధాన వినోద కార్యక్రమాలు అందరినీ అలరించే విధంగా అద్భుతమైన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ప్రధానమైన కార్యక్రమంలో భారీ రావణదహనం కార్యక్రమం, ఆకాశాన్ని అంటుకునే విధంగా తారాజువ్వల పటాకుల ప్రదర్శన. మిరుమిట్లు గొలిపే విద్యుత్తు కాంతుల వెలుగులు,తెలంగాణ రుచుల సమ్మేళనాలు, పలు రకాల ఫుడ్ స్టాల్స్, ఆకర్షణీయమైన ఎగ్జిబిషన్లు స్టాల్స్ చిన్నవారి నుండి మొదలుకొని పెద్దవారి వరకు అలరించే విధంగా పలు వినోద విన్యాసాలు, స్పెషల్ క్యాంఫ్ ఫైర్ తదితర నెలకొల్పడం జరుగుసున్నది. ఈ కార్యక్రమంలో యస్ఓటు జియం చంద్రశేఖర్,ఏరియా ఇంజనీర్ రామమోహనరావు, డిజియం సివిల్ వరప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, పర్సనల్ అధికారులు వేణు,హనుమంతరావు, శ్రావణ్‌కుమార్, సెక్యురిటి అధికారి వీరారెడ్డి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేస్తున్నది కాంగ్రెస్, బిజెపి పార్టీలు

- తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం తాజా మాజీ ఉపాధ్యక్షురాలు ముదిగొండ మంజుల రవి యాదవ్
- 42 శాతం బీసీలకు కుల గణన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుంది



**మొయినాబాద్ అక్టోబర్ 18 జనంసాక్షి :**
ప్రజలలో సభలలో నాయకులు మాట్లాడుతున్నది చెప్పేది ఒకటి చేసేది ఒకటి అన్న విధంగా దొందు దొందే అన్నట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం వివరిస్తుందని తెలంగాణ రాష్ట్ర తాజా మాజీ సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షురాలు ముదిగొండ మంజుల రవి యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాహుల్ గాంధీ ఏదో చెప్పారని కులగనన పేరుతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చేస్తామని దానిని అమలు చేయకుండా హైకోర్టు సుప్రీంకోర్టు పేర్లతో డ్రామాలు చేస్తూ బీసీలను మోసం చేయడానికి మోసపూరిత మాటలు చెప్పడం సరైనది కాదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం హిమాయత్ నగర్ లో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. .నేడు 42 శాతం అమలు కోసం బీసీ కుటుంబాలు రోడ్డుపై ఎక్కడానికి చేస్తున్న కుట్ర కాంగ్రెస్ ప్రభుత్వమేనని దుయ్యబట్టారు. ఇందుకు కారణం కులగనన అంటూ ఎవరికి న్యాయం చేయకుండా ప్రజలను మోసం చేస్తూ రెండు సంవత్సరాల పాటు ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపయా చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ కాదా అని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు అన్ని పార్టీలు చూస్తున్నాయని ప్రభుత్వము కన్ను మూసుకొని పని చేస్తున్నామని అనుకోవడం కలగా బ్రహ్మ మరిచిపోవాలని పేర్కొన్నారు. ఇప్పటికైనా అన్ని ఎన్నికలు నిర్వహించి ప్రజలకు గ్రామాల అభివృద్ధి కోసం తోడ్పడేలా కృషి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికలు జరగకపోవడంతోనే గ్రామాలు కుంటుపడిపోయాయని అధికారులు అప్పుల పాలయ్యారని పాలన చేయాలంటేనే వెనుకడుగు వేస్తూ ప్రజలకు కనబడకుండా తిరుగుతున్న అధికారులను చూస్తున్న ప్రజలు అయ్యో పాపం అనే ధోరణితో వారిని పలకరిస్తూ అభ్యయంగా మీరేం చేస్తారులే అన్న విధంగా ప్రజలు అధికారులకు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా అర్థం చేసుకొని ఎన్నికలు జరిగే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఎన్నికలు జరిగేందుకు కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు. 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తూ బీసీలను రోడ్డుపై ఎక్కించడం ఇది ఎంతవరకు సమంజసం అని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంలో బీసీ ప్రజా ప్రతినిధులు నాయకులు 42 శాతానికి సంఘీభావం తెలుపవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బీసీ రిజర్వేషన్ ఏర్పాటు కాంగ్రెస్ పార్టీ చేసింది. మంచి పని అని ఆమె అభినందించారు. కానీ బీసీలను రోడ్లపై తీసుకురావడం ఎంతో బాధాకరంగా ఉందని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్ బీసీలకు జాతీయస్థాయిలో దేశంలోనే అన్ని రాష్ట్రాలలో ఇదేవిధంగా అమలు చేసే విధంగా చూస్తే బీసీలు ఆశిస్తూ గర్జిస్తారని ఆమె ఆశించారు.



# ఏసీబీ వలలో అవినీతి విద్యుత్ ఏఈ

**రాజేంద్రనగర్,అక్టోబర్18(జనంసాక్షి) :** బాధ్యతగా విధులు నిర్వర్తించాల్సిన ఓ ప్రభుత్వ ఉద్యోగి చేతివాటం ప్రదర్శించడంతో అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసిపి సిటీ రేంజ్ డిసిపి ఎ. శ్రీనివాస్ రెడ్డి తెలిపిన ప్రకారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడ హిమాయత్ సాగర్ విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈగా అమర్ సింగ్ విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో "ఎఆర్సికె ప్రాజెక్ట్స్" అపార్ట్‌మెంట్‌లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను నిర్మించడానికి ఓ కాంట్రాక్టర్ నుంచి రూ. 30 వేలు లంచం డిమాండ్ చేసి, స్వీకరించినప్పుడు అక్కడే మాటు వేసిన ఏసీబీ అధికారులు అతని కార్యాలయంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. అనంతరం నిర్వహించిన రసాయన పరీక్షల్లో ఏఈ రెండు చేతుల వేలు పాజిటివ్గా వచ్చిందని ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగిన నేపథ్యంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని ఏసీబీ అధికారి శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# మహిళలు ఆర్థిక విషయాల మీద అవగాహనా పెంచుకోవాలి




**మెట్ పల్లి, అక్టోబర్ 18(జనం సాక్షి) :**
ఆర్థిక చైతన్యం తోనే మహిళలు సామాజికంగా అభివృద్ధి చెందుతారని సీనియర్ సివిల్ జడ్జి డి నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో మెట్ పల్లి మెప్మా భవనంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు ఆర్థిక విషయాల మీద అవగాహనా పెంచుకోవాలని ఇన్సూరెన్స్ ఇతర ప్రభుత్వ పథకాల్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తీసుకున్న రుణాల్ని నిజమైన వ్యాపారానికి వినియోగించుకున్నప్పుడే పేదరికం నుండి బయట పడతామని అన్నారు. అంతకుముందు న్యాయమూర్తులు వన మహోత్సవం లో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం న్యాయమూర్తులకు మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఎజిపి అబ్దుల్ హాఫీజ్, కమీషనర్ తోగిటి మోహన్, సీఐ వి. అనిల్ కుమార్, ఎస్సై కిరణ్ కుమార్, టియంసి సోమిడి శివ, మేనేజర్ వెంకటలక్ష్మి, ఆర్వో మీర్జా అహ్మదుల్లా బేగ్, సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, బార్ అసోసియేషన్ సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ఆర్పీలు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
19 అక్టోబర్ 2025

# పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరిస్తున్నాం

- మంత్రి సీతక్క హామీ



హైదరాబాద్, అక్టోబర్ 18 (జనంసాక్షి) : ప్రజాభవన్‌లో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్కను తెలంగాణ పంచాయత్ సెక్రటరీస్ ఫెడరేషన్ ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు సమావేశమయ్యారు. దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కరిస్తూ, సానుకూలంగా స్పందిస్తున్న మంత్రి సీతక్కను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ, తమకు రూ.104 కోట్ల బిల్లులు విడుదల చేయించడం, డిప్యూటేషన్‌లకు అనుమతి ఇవ్వడం వంటి నిర్ణయాలు తీసుకున్నందుకు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ. శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర కోశాధికారి ఎం. శశిధర్, రాష్ట్ర నాయకులు ఎం. హరికృష్ణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి. శివకుమార్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సాపాటి పాండు తదితరులు మంత్రి సీతక్కను కలిసి పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ కాలం గణన, ప్రొబేషన్ డిక్లరేషన్, ఔట్సోర్సింగ్ విధానం రద్దు చేసి ఓపీఎస్‌లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరణ, స్పోర్ట్స్ కోటా కింద ఎంపికైన 98 మంది అభ్యర్థులను విధుల్లోకి తీసుకోవడం, టిఆర్ఎస్ హయంలో 16 రోజుల సమ్మె కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించడం, మెడికల్ బిల్లుల క్లియరెన్స్, స్పౌస్, మ్యూచువల్ ట్రాన్స్ఫర్లకు అనుమతి, ఎక్స్ సర్వీస్ మెన్ పే ఫిక్సేషన్ వంటి అంశాలను వివరించారు. పంచాయతీ కార్యదర్శుల వినతి పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క.. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజనకు సంబంధిత అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాఖ స్థాయిలో పరిష్కరించదగిన సమస్యలపై వెంటనే ఫైలు సిద్ధం చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శుల సమస్యలన్నింటికీ న్యాయమైన పరిష్కారం చూపించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, త్వరలోనే పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అన్ని అంశాలపై నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్కకు పంచాయతీ కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి సీతక్కతో గ్రామపంచాయతీ కారోబార్ల ఉద్యోగుల సంఘం భేటీ

తెలంగాణ పంచాయితీ రాజ్ శాఖలో పనిచేస్తున్న గ్రామపంచాయతి ఉద్యోగులు (కారోబార్ల) సంఘం ప్రజా భవన్ లో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క తో శనివారం బేటి అయ్యారు. గత 35 సంవత్సరాలుగా గ్రామపంచాయతి లో కారోబార్లుగా పనిచేస్తున్న తమకు 51 జీవోను మినహాయించి,బిల్ కలెక్టర్ లుగా ప్రమోషన్ ఇచ్చి పే స్కేల్ వర్తింపచేయాలని మంత్రికి వినతి పత్రం సమర్పించారు.వెంటనే స్పందించిన మంత్రి సీతక్క 51జీవో, బిల్ కలెక్టర్ ప్రమోషన్ కు సంబంధించిన ఫైల్ ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పే స్కేల్ పై చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ యొక్కా కార్యక్రమములో



గ్రామపంచాయతీ కారోబార్స్ రాష్ట్ర నాయకులు మామిడాల నర్సింహులు, శ్రీనివాస చారి, రవి యాదవ్, నాగరాజు, శ్రీధర్ యాదవ్, వెంకటేష్, సురేందర్, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# జోర్డాన్‌లో చిక్కుకున్న 12 మంది తెలంగాణవాసులు

- వెనక్కి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం అండ
- కంపెనీని ప్రత్యక్షంగా సందర్శించిన ఇండియన్ ఎంబసీ అధికారులు
- జోర్డాన్ కార్మిక అధికారులతో సమన్వయం చేస్తున్న ఎంబసీ



హైదరాబాద్ (జనంసాక్షి) : జోర్డాన్‌లో కష్టాలు పడుతున్నామని తెలంగాణకు చెందిన 12 మంది కార్మికులు ఇటీవల వీడియో విడుదల చేశారు. దీనిపై బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి టి. హరీష్ రావు, రాజ్యసభ సభ్యుడు కే.ఆర్. సురేష్ రెడ్డి స్పందించారు. కార్మికుల కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాలతో, తెలంగాణ ప్రభుత్వ జిఏడి ఎన్నారై విభాగం తక్షణ చర్యలు ప్రారంభించింది. జోర్డాన్‌లోని భారత రాయబార కార్యాలయానికి, ఢిల్లీలోని విదేశాంగ మంత్రిత్వ శాఖకు లేఖలు పంపి విషయం తెలియజేశారు. కేసును 'మదద్' పోర్టల్‌లో నమోదు చేశారు. జిఏడి ఎన్నారై విభాగం ఐఏఎస్ అధికారులు సయ్యద్ అలీ ముర్తజా రిజ్వి, సి.హెచ్. శివ లింగయ్యలు వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారు.

తెలంగాణ వాసులు ప్రపంచంలో ఏ దేశంలో ఉన్నా వారి సంక్షేమం, భద్రత గురించి ముఖ్యమంతి ఏ. రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్, విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి, అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్ అన్నారు. జోర్దాన్ లో చిక్కుకున్న కార్మికుల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని అన్నారు. వలస జీవుల సమస్యను రాజకీయ కోణంలో కాకుండా మానవీయ కోణంలో చూడాలని బీఆర్ఎస్ నాయకులకు డా. వినోద్ హితవు పలికారు.

ఇండియన్ ఎంబసీ అధికారులు 'మిల్లీనియం అగ్రికల్చర్ ఇన్వెస్ట్‌మెంట్స్' అనే కంపెనీని ప్రత్యక్షంగా సందర్శించి, కార్మికుల పరిస్థితిని సమీక్షించారు. మొత్తం 170 మంది భారతీయ కార్మికులలో చాలా మంది సంతృప్తిగా ఉన్నా, తెలంగాణకు చెందిన 12 మంది మాత్రమే పని చేయడానికి నిరాకరించి, భారత్‌కు వాపస్ పంపించాలని కోరుతున్నారని ఎంబసీ తెలిపింది. ఈ విషయంలో జోర్డాన్ కార్మిక మంత్రిత్వ శాఖ స్పందన కోసం ఎదురుచూస్తున్నామన్నారు.

ఇండియన్ ఎంబసీ అధికారుల నివేదిక ప్రకారం.. కంపెనీ ప్రత్యేకంగా భారతీయ వంటకారుడిని నియమించడంతో ఆహార సమస్యలు తగ్గాయి. జీతాలు ఫింగర్‌ప్రింట్ ధృవీకరణ ఆధారంగా చెల్లించబడుతున్నాయి. నివాసం, వైద్యం, ఇతర సౌకర్యాలు ఒప్పంద ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని పరిశీలనలో తేలింది. పని చేయకుంటే జీతాలు చెల్లించలేమని, ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే కార్మికులు ఆర్థిక పరిహారం చెల్లించాల్సి ఉంటుందని కంపెనీ స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ 12 మంది కార్మికులు పనికి హాజరుకాకుండా రూముల్లో ఉన్నారని, ఇది ఒప్పంద ఉల్లంఘనగా పరిగణించబడే అవకాశం ఉందని ఎంబసీ అధికారులు తెలిపారు. ఈ పరిస్థితిలో ఇండియన్ కమ్యూనిటీ వెల్ఫేర్ ఫండ్ (ఐసిడబ్ల్యూఎఫ్) కింద వీరు ప్రయోజనాలు పొందడం కష్టమని వారు పేర్కొన్నారు.

# బంద్‌తో క్యాబ్, ఆటోలకు డిమాండ్

- డబుల్ రేట్లు వసూలు చేయడంపై జనం ఆగ్రహం
- కరీంనగర్‌లోని హోటల్ శ్వేతపై దాడి



హైదరాబాద్, అక్టోబర్ 18 (జనంసాక్షి) : తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ కొనసాగుతున్న వేళ ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు.. ఎక్కడికక్కడ ఆర్టీసీ బస్సుల్లో వాహనాలు నిలిచిపోయాయి. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లోని ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద ప్రైవేటు క్యాబ్ దందా జోరుగా సాగుతోంది. బస్సులు నడవకపోవడంతో ఎలాగూ క్యాబుల్లో ప్రయాణించాలి కాబట్టి చార్జీలు భారీగా పెంచారు. ప్రయాణికుల నుంచి అధికశాతం ఛార్జీలు వసూలు చేయడంతో లబోదిబోమంటున్నారు. ఉప్పల్ నుంచి హనుమకొండకు క్యాబ్ డ్రైవర్లు డబుల్ ఛార్జీలు వసూలుచేస్తున్నారు. సాధారణ రోజుల్లో రూ.300 తీసుకుంటుండగా.. నేడు బంద్ ప్రభావం కారణంగా రూ.700 వసూలు చేస్తున్నారు. నగరంలోని సిటీ బస్సులన్నీ డిపోలకే పరిమితం అవడంతో సొంత ఊర్లకు వెళ్లేవారు నానా తంటాలు పడుతున్నారు. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నారు. మెట్రో రైళ్ల సర్వీసులు యధావిధిగా కొనసాగుతుండటంతో మెట్రో కిక్కిరిసిపోయింది. ప్రధాన మెట్రో స్టేషన్ల వద్ద, ముఖ్యంగా ఉప్పల్, ఎల్బీ నగర్, అమీర్ పేట్ వంటి కేంద్రాల్లో భారీగా ప్రయాణికులు చేరుకుంటున్నారు. ల్గ÷దరాబాద్‌లో ఎంజీబీఎస్ ముందు బీసీ సంఘాల నేతల ఆందోళన చేపట్టారు. జూబ్లీ బస్ స్టేషన్ లో బీసీ సంఘాలు బైఠాయించాయి. జేబీఎస్ దగ్గర బంద్‌లో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. రాజేంద్రనగర్, దిల్‌సుఖ్‌నగర్, బండ్లగూడ, హయత్‌నగర్, బర్కత్‌పురా, ఇబ్రహీంపట్నం సహా ఆర్టీసీ డిపోల్లో బస్సులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు బంద్ చేపట్టాయి. హైదరాబాద్ లోని దిల్ సుఖ్ నగర్ బస్ డిపో వద్ద బీసీ బంద్ ఉధృతంగా సాగుతోంది. ఉదయం నుంచే రోడ్డెక్కి బీసీ సంఘాల నేతలు, వివిధ పార్టీల నాయకులు వ్యాపార సంస్థలను బంద్ చేయిస్తున్నారు. ప్రైవేటు బస్సులను అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. దీంతో పోలీసులకు, బీసీ సంఘాల నేతలకు మధ్య వాగ్వాదం చెలరేగింది. బీసీ బంద్ జరుగుతున్న వేళ కరీంనగర్‌లోని హోటల్ శ్వేత తెరచి ఉంచారు. దీంతో సీపీఐ నాయకులు హోటల్ లోకి వెళ్లి ఫర్నిచర్, సామాగ్రి ధ్వంసం చేశారు. హోటల్ మూసివేసి బంద్ లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అయినా హోటల్ నిర్వాహకులు పట్టించుకోకపోవడంతో ధ్వంసం చేశారు.

## బస్సుల బంద్‌తో ప్రయాణికుల ఇబ్బంది

- పండగ ముందు బంద్ నిర్వహణపై ఆగ్రహం
- బస్సుల నిలిపివేతతో బస్టాండ్లలో పడిగాపులు



హైదరాబాద్, అక్టోబర్18 (జనంసాక్షి) : దీపావళికి ముందు బంద్ నిర్వహించడంపై ప్రయాణికులు భగ్గుమన్నారు. పండగ ముందు బస్సులు బంద్ ఏంటని నిలదీసారు. బంద్ చేస్తున్న నాయకులతో పలుచోట్ల వాగ్వాదానికి దిగారు. బస్సులు బంద చేస్తే గ్రామాలకు ఎలా వెళ్లాలని అన్నారు. బీసీ బంద్ నేపథ్యంలో జూబ్లీ బస్టాండ్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. భాజపా ఎంపీ ఈటల రాజేందర్ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జూబ్లీ బస్ స్టేషన్‌లో బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. మరోవైపు దీపావళి పండుగతో పాటు వారాంతపు సెలవులు ఉండడంతో వివిధ జిల్లాలకు వెళ్లాల్సిన ప్రయాణికులతో జేబీఎస్‌లో రద్దీ పెరిగింది. ముందస్తు సమాచారం లేకపోవడంతో బస్ స్టేషన్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీలైనంత త్వరగా బస్సులను ప్రారంభించాలని కోరారు. కుటుంబ సభ్యులు, చిన్నారులు, వయోవృద్ధులతో గంటల తరబడి బస్ స్టేషన్‌లో వేచి ఉన్నట్లు ప్రయాణికులు చెప్పారు. మరోవైపు ప్రధాన బస్టాండ్ ఎంజీబీఎస్‌లోనూ ప్రయాణికులు బస్సులు లేక పడిగాపులు కాసారు. కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, విజయవాడ, ఖమ్మం, సిద్దిపేట, సూర్యాపేట, నల్గొండ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సిన వారు బస్సులు దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఇదే అదనుగా క్యాబ్ డ్రైవర్లు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారు. దీంతో ఆర్టీసీ బస్సుల కోసం ప్రయాణికులు బస్టాండ్లలో గంటల కొద్దీ నిరీక్షిస్తున్నారు.

## రోడ్లు బాగు చేద్దామనుకుంటే రండి

- మజుందార్ షా పోస్ట్‌కు డికె సమాధానం



బెంగళూరు, అక్టోబర్18 (జనంసాక్షి) : రాజధాని బెంగళూరు రోడ్ల పరిస్థితిపై ఇటీవల తీవ్ర చర్చ జరుగుతుంది. ఈ విషయంపై బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా విమర్శలు చేయడం చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఈ విషయంపై డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వ్యంగ్యంగా బదులిచ్చారు. మజుందార్ షా రోడ్లను అభివృద్ధి చేయాలను కుంటే చేయొచ్చంటూ డీకే పేర్కొన్నారు. ఆమె వచ్చి అడిగితే.. ఆ గుంతలు పూడ్చేందుకు నిధులు కేటాయిస్తామన్నారు. ఈ సందర్భంగా బెంగళూరు నగర అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించిందన్నారు. గత కొంతకాలంగా బెంగళూరు రోడ్ల పరిస్థితిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బయోకాన్ పార్క్‌కు వచ్చిన ఓ విదేశీ విజిటర్.. నగరంలోని రోడ్లు, చెత్తపై చేసిన వ్యాఖ్యలతో తాను ఇబ్బందిపడ్డానని ఆమె ఓ పోస్టులో వెల్లడించారు. ఇది కాస్త వైరల్ అయ్యింది. దీనిపై కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే స్పందించారు. బెంగళూరులో అభివృద్ధి శరవేగంగా జరుగుతోందన్నారు. మౌలిక సదుపాయాలకు అవసరమైనవన్నీ చేస్తున్నా మన్నారు. ఈ విషయంపై బ్లాక్‌బక్' అనే కంపెనీ సీఈఓ రాజేశ్ యాబాజీ కూడా గతంలో ఓ పోస్టు పెట్టారు.

## బీజేపీకి మతాన్ని అంటగట్టడం సరికాదు

**బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్**

తిరుపతి, అక్టోబర్ 18 (జనంసాక్షి) : బీజేపీ పార్టీకి ఒక మతాన్ని అంటకట్టడం పరికాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ అన్నారు. తిరుపతి పట్టణంలో ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడారు. సర్వధర్మ సమభావన, హైందవ ధర్మం నిత్యనూతనమనేది బీజేపీ నినాదమని స్పష్టం చేశారు. వివక్ష గురవుతున్న సమాజంలో వారి గుర్తింపు, గౌరవాన్ని పెంచుతామని చెప్పారు. క్షురకులు అంటే సమాజంలో చిన్నచూపు ఉందని.. నాయిబ్రాహ్మణులు బలహీనులు కాదు, బలవంతులని తెలియచెప్పడమే బీజేపీ ఉద్దేశ్యమని తెలిపారు.

## బంద్‌లో పాల్గొనని బీఆర్ఎస్, బీజేపీ ముఖ్య నేతలు

హైదరాబాద్, అక్టోబర్ 18 (జనంసాక్షి) : బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కల్పించాలనే డిమాండ్‌తో తెలంగాణ అంతటా బంద్ కొనసాగింది. అయితే తాము వ్యతిరేకం కాద ని చెబుతూ వస్తున్న పార్టీల చీఫ్ లు మాత్రం ఆందోళనల్లో పత్తా లేకుండా పోయారు. ఆర్ కృష్ణయ్య స్వయంగా అన్ని పార్టీల చీఫ్‌లను కలిసి బంద్‌కు మద్దతు కోరారు. అందరూ పూర్తి మద్దతు ప్రకటించారు. అయితే బంద్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు పాల్గొనలేదు. ఆర్టీసీ క్రాస్ రోడ్డులో నిర్వహించిన నిరసనలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు, బీజేఎల్పీ నాయకుడు మహేశ్వర్ రెడ్డి కూడా ధర్నాల వైపు రాలేదు. దీంతో వీళ్లు ఎందుకు రాలేదనే చర్చ మొదలైంది. అదే సమయంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆందోళనలో పాల్గొన్నారు. బైక్ ర్యాలీ నిర్వహిం చారు. ట్యాంకు బండ్‌పై బైఠాయించారు. హరీశ్ రావు, కేటీఆర్ వెలమ సామాజిక వర్గం, అదే విధంగా బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు బ్రాహ్మణ సామాజిక వర్గం.. బీజే ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి కూడా ఓసీ కావడంతోనే ఈ ఆందో ళనల్లో పాల్గొనలేదా..? అన్నది హాట్ టాపిక్‌గా మారింది.

# బంద్ సందర్భంగా ఉద్రిక్తత

## నల్లగొండలో కార్ల షోరూమ్‌పై దాడి

నల్లగొండ, అక్టోబర్ 18 (జనంసాక్షి) : బీసీ 42శాతం రిజర్వేషన్లకోసం బీసీ సంఘాల జేఏసీ తలపెట్టిన తెలంగాణ రాష్ట్రవ్యాప్త బంద్ ప్రశాంతంగా సాగింది.శనివారం అన్ని జిల్లాల్లో స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఆర్టీసీ బస్సులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ క్రమంలో నల్గొండ జిల్లాలో బీసీ జేఏసీ బంద్ ఉద్రిక్తతకు దారి తీసింది. పట్టణంలోని చర్లపల్లి పవన్ మోటార్స్ కార్ల షోరూంపై బీజేపీ కార్యకర్తలు దాడి చేశారు. బంద్ చేయకుండా షోరూం ఓపెన్ చేసారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన కార్యకర్తలు షోరూం అద్దాలు ధ్వంసం చేశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న నల్గొండ డీఎస్పీ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్? సిటీలో కూడా వ్యాపారులు స్వచ్ఛందంగా షాపులు మూసివేసి బంద్? లో పాల్గొన్నారు. జూబ్లీ బస్ స్టేషన్ దగ్గర బీసీ సంఘాల నాయకులు బంద్ లో పాల్గొన్నారు. 42 శాతం కోసం బీసీల సంఘాల బంద్ పిలుపు మేరకు జూబ్లీ బస్ స్టేషన్ వద్ద బీసీ సంఘాల నేతలు బంద్ లో పాల్గొన్నారు. శేరిలింగంపల్లి లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బంద్?పాటించారు. బంద్ కారణంగా ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం అయ్యారు. ఎంజీబీఎస్, కంటోన్మెంట్, ఫికెట్ లలో బస్సులు డిపోలలోనే ఉండిపోయాయి. మరోవైపు దిల్ సుఖ్ నగర్ డిపోలో ఆర్టీసీ కార్మికులు స్వచ్ఛందగా బీసీ బంద్? పాటించారు. దీంతో పండక్కి వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బంద్ ప్రభావంతో ఉప్పల్ మెట్రో రైలు ప్రయాణాన్ని ఎంచుకున్నారు.






Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370